RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 03 మే 2026 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:282



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టినసీవీ ఆనంద్ ఈరోజు మంత్రి భట్టిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి భట్టి వారికి శుభాకాంక్షలు తెలియజేసి, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణపై చర్చించడం జరిగింది.



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి తెలంగాణ నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ లోక్‌భవన్‌లో గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.

# వంద రోజుల్లో ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 6 వేల కోట్లు

**జూన్ 1 లోగా ఆరోగ్య భద్రత కార్డులను అందిస్తాం**

**నివేదిక ఆధారంగా పీఆర్సీపై ప్రభుత్వం నిర్ణయం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**అన్ని రకాల నిరసన కార్యక్రమాలను ఉపసంహరించుకున్నట్టు ఉద్యోగుల సంఘాల నేతలు ప్రకటించారు.**







హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిపే రివిజన్ కమిషన్ (PRC) నివేదికను తక్షణమే అందించాలని అధికారుల కమిటీని ఆదేశించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. నివేదిక ఆధారంగా పీఆర్సీపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. వచ్చే వంద రోజుల్లో ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 6 వేల కోట్లు చెల్లించనున్నట్టు తెలిపారు. నిధుల ఖర్చు ప్రాధాన్యతలను నిర్ణయించాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై ఉందని అన్నారు.

తెలంగాణ ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ (JAC), తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నాయకులు ముఖ్యమంత్రి తో సమావేశమయ్యారు. ఇందులో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు ఎంపీలు వేం నరేందర్ రెడ్డి , చామల కిరణ్ కుమార్ రెడ్డి తో పాటు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాలుగు కీలకమైన అంశాలపై ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాలకు స్పష్టతనిచ్చారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. వంద రోజుల్లో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల బెనిఫిట్స్ కోసం 6 వేల కోట్లు చెల్లించడంతో పాటు పీఆర్సీపై నివేదిక అందగానే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలు ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశమై సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని, ఇది స్నేహపూర్వకమైన ప్రభుత్వమని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదని ముఖ్యమంత్రి చెప్పారు.

ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రస్తావించిన డిమాండ్లపై ముఖ్యమంత్రి స్పందిస్తూ, జూన్ 1 లోగా ఆరోగ్య భద్రత కార్డులను అందిస్తా మని చెప్పారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రకటించినా ఉద్యోగులు భుజాన వేసుకుని పనిచేస్తున్నారని వారికి అభినందనలు తెలిపారు.

"ఉద్యోగుల సహకారంతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయగలుగుతున్నాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల కోసమే మొదటి నిర్ణయం తీసుకున్నాం. ఉద్యోగులకు ప్రతీ నెలా మొదటి తారీఖున వేతనాలు అందేలా చర్యలు తీసుకున్నాం" అని తెలిపారు.

"ఉద్యోగ సంఘాలు స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించుకునేలా అవకాశం కల్పించాం. ఉద్యోగుల బదిలీల విషయంలో గందరగోళం తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం నిర్వహించాం. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీలు ఎలాంటి వివాదం లేకుండా పూర్తిచేశాం. ఉద్యోగుల ఆరోగ్య భద్రత కార్డుల ప్రతిపాదనపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ రెండేళ్లలో ప్రజా ప్రభుత్వంలో 67,760 ఉద్యోగ నియామకాలు చేపట్టాం" అని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

ఈ సమావేశంలో ఉద్యోగ సంఘాల నాయకులు మారం జగదీష్ , వి. లచ్చి రెడ్డి , ఏలూరి శ్రీనివాస రావు , జి. శ్రీనివాస్ రెడ్డి , పి. దామోదర్ రెడ్డి , జి. సదానందం గౌడ్ , వి. రవీందర్ రెడ్డి , వి. రాజశేఖర్ గారు, కె. రామకృష్ణ , ఎస్. రాములు తో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. సంఘాల డిమాండ్లపై స్పష్టతనిచ్చిన ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు. సీఎం నేతృత్వంలో చాలావరకు ఉద్యోగుల సమస్యలను ప్రజా ప్రభుత్వం పరిష్కరించిందని గుర్తుచేసుకున్నారు.

ఈ నెల 5 న తలపెట్టిన నిరసన కార్యక్రమంతో పాటు అన్ని రకాల నిరసన కార్యక్రమాలను ఉపసంహరించుకున్నట్టు ఉద్యోగుల సంఘాల నేతలు ప్రకటించారు.

## ప్రభుత్వానికి కళ్లు, చెవులు విప్ లే

**-ప్రభుత్వ విప్ లతో సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిప్రభుత్వానికి కళ్లు, చెవులు విప్ లే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం వీజ=ు=ణ లో శాసనసభ, శాసనమండలి విప్ లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను విప్ లు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వేసవి నేపథ్యంలో నియోజవర్గాల్లో తాగునీరు, సాగునీటి అవసరాలకు తీసుకోవల్సిన చర్యలు, ధాన్యం సేకరణలో పురోగతి వివరాలను ముఖ్యమంత్రికి తెలిపారు. ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంతో పాటు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. విప్ లు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు స్థానిక జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సీఎం సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని, సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిస్తుందన్న నమ్మకం ప్రజలకు కల్పించాలని సీఎం తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడానికి ప్రసార మాధ్యమాలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సీఎం సూచించారు. ప్రభుత్వ విప్ లతో సమన్వయం చేసుకునేందుకు, ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వారంలో ఒక రోజు విప్ లకు అందుబాటులో ఉంటానని సీఎం తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ ఎంపీ వేం నరేందర్ రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, విజయరమణరావు, రామచంద్రు నాయక్, వేముల వీరేశం, అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్ పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు సీఎం చంద్రబాబు పరామర్శ





హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిహైదరాబాద్, మే 2 :- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించారు. ఇటీవల పవన్ కళ్యాణ్‌కు సర్జరీ జరగడంతో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. తగిన విశ్రాంతి తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ, అన్ని రకాల సౌకర్యాలతో కొత్త ఉస్మానియా హాస్పిటల్

**మంత్రి దామోదర్ రాజనర్సింహ**



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి గోషామహల్‌లో ఉస్మానియా కొత్త హాస్పిటల్ భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, 2027లో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ, అన్ని రకాల సౌకర్యాలతో కొత్త ఉస్మానియా హాస్పిటల్ ఉండబోతున్నదని మంత్రి పేర్కొన్నారు. పేషెంట్లతో పాటు, ఉస్మానియాలో పనిచేసే సిబ్బంది, డాక్టర్లకు సౌకర్యవంతంగా ఉండేలా హాస్పిటల్ డిజైన్ చేయిస్తున్నామన్నారు. ఈ మేరకు ఉస్మానియా మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో శనివారం సాయంత్రం జరిగిన ఉస్మానియా ఎంబీబీఎస్ విద్యార్థుల 175వ స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాతో కలిసి విద్యార్థులకు మంత్రి పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వీసీ, డాక్టర్ రమేశ్‌రెడ్డి, డీఎంఈ నరేంద్ర కుమార్, ఉస్మానియా ప్రిన్సిపల్ రాజారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పట్టాలు అందుకుంటున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల బాధను పంచుకుని, వారికి ఉపశమనం కలిగించే పవిత్రమైన వృత్తిలోకి అడుగు పెడుతున్నారని విద్యార్థులకు గుర్తు చేశారు. పేషెంట్లతో మానవత్వంతో వ్యవహరించాలని, ధనార్జనే ధ్యేయంగా ఉండకూడదన్నారు. డాక్టర్లకు ప్రభుత్వం తరఫున అన్ని రకాల సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. దశాబ్దాల ఉస్మానియా కొత్త హాస్పిటల్ కలను తమ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని మంత్రి గుర్తు చేశారు. వచ్చే ఏడాది చివరికల్లా గోషామహల్‌లో కొత్త ఉస్మానియాను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉస్మానియా హాస్పిటల్ రోజూ వేలాది మంది రోగులకు సేవలందిస్తోందని, ఇటీవల 18 నెలల చిన్నారికి విజయవంతంగా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ నిర్వహించడం ఉస్మానియా వైద్యుల నైపుణ్యానికి నిదర్శనమన్నారు. కొత్త భవనం అందుబాటులోకి రాగానే అత్యాధునిక వైద్య సదుపాయాలు, సూపర్ స్పెషాలిటీ సేవలు, అత్యవసర చికిత్సలు మరింత విస్తృతంగా అందించగలమని మంత్రి పేర్కొన్నారు. వైద్య విద్యను బలోపేతం చేసే దిశగా విద్యార్థుల కోసం గాంధీ, ఉస్మానియా మెడికల్ కాలేజీల్లో అత్యాధునిక వసతులతో హాస్టల్ భవనాల నిర్మాణం కూడా చేపట్టామని మంత్రి గుర్తు చేశారు. ప్రజలకు అందుబాటులో, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, నూతన ఉస్మానియా ఆస్పత్రి రాష్ట్ర వైద్య రంగంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు.

ప్రజాబలం

03 మే 2026 ఆదివారం

# ఉపశమనమా లేక దీర్ఘకాల అభివృద్ధా?

దేశంలో ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ఉచితాలు అనే పదం రాజకీయాల్లో ప్రధాన ఆయుధంగా మారింది. ప్రతి పార్టీ కూడా ప్రజలను ఆకర్షించడానికి కొత్త కొత్త పథకాల పేరుతో ఉచితాలు ప్రకటిస్తోంది. ఉచిత విద్యుత్, ఉచిత డబ్బు పంపిణీ, ఉచిత గ్యాస్, ఉచిత ప్రయాణం వంటి అనేక పథకాలు ప్రజలకు తక్షణ ఉపశమనాన్ని ఇస్తున్నట్టే కనిపిస్తున్నాయి. కానీ ఈ ఉచితాల వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఏమిటి? నిజంగా ఇవి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయా? లేక ఓట్లు సాధించడానికి ఒక రాజకీయ వ్యూహమా? అనే ప్రశ్నలు తప్పనిసరిగా ఉత్పన్నమవుతున్నాయి. ఉచితాలు ఇవ్వడం అంటే తప్పు అని ఒకే పదంతో చెప్పలేం. ఎందుకంటే కొన్ని సందర్భాలలో ప్రభుత్వ జోక్యం అవసరం అవుతుంది. ఉపశమనా లేక దీర్ఘకాల అభివృద్ధా? ఈ రెండు మధ్య ఉన్న సున్నితమైన తేడాను గుర్తించకపోతే, ప్రజాస్వామ్యం స్వయం గా దారితప్పే ప్రమాదం ఉంది. ప్రస్తుతం మనం చూస్తున్న పరిస్థితి కూడా అదే. పేదరికం, ఆకలి, ఆరోగ్య సమస్యలు, విద్య లోపం వంటి అంశాలలో ప్రభుత్వం సహాయం చేయడం సమాజానికి అవసరం. ఉదాహరణకు, పేద విద్యార్థులకు ఉచిత విద్య, పేదలకు ఉచిత వైద్యం వంటి పథకాలు సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే పునాది లాంటివి.ఇవి ఒక దేశ అభివృద్ధికి అవసరమైన మౌలిక హక్కులు. కానీ అదే సమయంలో ప్రతి అంశాన్ని ఉచితంగా మార్చడం, ప్రతి అవసరాన్ని ప్రభుత్వంపై ఆధారపడి తీర్చుకోవడం ఒక ప్రమాదకర దిశగా తీసుకెళ్తుంది. ఉచితాల రాజకీయాలు తాత్కాలికంగా ప్రజలకు ఆనందాన్ని ఇస్తాయి. ఎన్నికల సమయంలో ఇది మరింత ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఎందుకంటే ఒక వ్యక్తి తన రోజువారీ సమస్యలతో బాధపడుతున్నప్పుడు, అతనికి తక్షణ ఉపశమనాన్ని ఇచ్చే ఏ పథకమైనా ఆకర్షణీయంగా కనిపిస్తుంది. కానీ దీర్ఘకాలంలో ఈ పథకాల ప్రభావం ఎలా ఉంటుందో చాలా మంది ఆలోచించరు. ఒక సమాజం నిరంతరం ఉచితాలపై ఆధారపడితే, క్రమంగా కష్టపడి సంపాదించే భావన తగ్గిపోతుంది. స్వయం సమర్థత క్షీణిస్తుంది. వ్యక్తి తన సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ప్రయత్నించకుండా, ప్రభుత్వంపై ఆధారపడే పరిస్థితి ఏర్పడుతుంది.యువత అనేది ఒక దేశానికి బలం. వారి కృషి, ఆలోచనలు, సృజనాత్మకత దేశాన్ని ముందుకు నడిపిస్తాయి. కానీ అదే యువత ఉచితాలవల్ల అలసత్వానికి లోనైతే, దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. చదువుకున్న యువకులు కూడా తమకు తగిన అవకాశాలు దొరకక చిన్న చిన్న ఉద్యోగాలలోనే నిలిచిపోతున్నారు. ఇది కేవలం వారి వైఫల్యం కాదు. ఇది ఒక వ్యవస్థలోని లోపం. విద్యావ్యవస్థ సరైన నైపుణ్యాలను అందించకపోవడం, పరిశ్రమల అభివృద్ధి లేకపోవడం, ప్రభుత్వ విధానాల్లో స్పష్టత లేకపోవడం, ఈ కారకాలన్నీ కలిసి ఈ పరిస్థితిని సృష్టిస్తున్నాయి. ఇక్కడ మరో ముఖ్యమైన అంశం ఆర్థిక పరిపాలన. ఒక ప్రభుత్వం ఉచితాలు ప్రకటించడానికి ముందు, ఆర్థిక వనరులు ఎలా సమకూర్చుకుంటుందో ఆలోచించాలి. ఆదాయం లేకుండా ఖర్చులు పెంచితే, అప్పులు తప్పవు. అప్పులు పెరిగితే, భవిష్యత్ తరాలపై భారమవుతుంది. ఈ రోజు తీసుకునే నిర్ణయాలు రేపటి తరాలకు ప్రభావం చూపుతాయి. కానీ ఎన్నికల రాజకీయాల్లో ఈ దీర్ఘకాల ఆలోచన చాలా సందర్భాల్లో కనిపించదు. తక్షణ ప్రయోజనాల కోసం భవిష్యత్తును తాకట్టు పెట్టే పరిస్థితి ఏర్పడుతోంది. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని గమనిస్తే చాలా చోట్ల అప్పులు పెరుగుతున్నాయి. ఒక ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, గత ప్రభుత్వంపై నిందలు వేయడం ఒక సాధారణ ధోరణిగా మారింది. వాళ్లు అప్పులు చేసి వెళ్లారు అనే వాదన వినిపిస్తుంది. కానీ అదే సమయంలో కొత్తగా కూడా అప్పులు తీసుకుంటూ ఉచిత పథకాలను కొనసాగించడం ఒక విరుద్ధమైన పరిస్థితి. ప్రజలు కూడా ఈ విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉంది. ఒక ప్రభుత్వాన్ని కేవలం హామీల ఆధారంగా కాకుండా, ఆ హామీలను అమలు చేసే సామర్థ్యాన్ని బట్టి అంచనా వేయాలి. ప్రజాస్వామ్యంలో ఓటు ఒక శక్తి. ఆ శక్తిని ఎలా ఉపయోగించాలో ప్రజలపై ఆధారపడి ఉంటుంది. ఒక ఓటు ద్వారా మనం ఒక ప్రభుత్వాన్ని ఎంచుకుంటాం. ఆ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు మన జీవితాలను ప్రభావితం చేస్తాయి. కాబట్టి ఓటు వేసేటప్పుడు తక్షణ ప్రయోజనాలను కాకుండా, దీర్ఘకాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకోవాలి. ఉచితాలు ఇచ్చే పార్టీని కాకుండా, అవకాశాలు సృష్టించే పార్టీని ఎంచుకోవాలి.ఇక్కడ విద్య, ఆరోగ్యం గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఇవి ఉచితంగా అందించాల్సిన అత్యవసర రంగాలు. ఎందుకంటే ఒక వ్యక్తి చదువుకున్నప్పుడు, అతను తన జీవితాన్ని మార్చుకునే సామర్థ్యాన్ని పొందుతాడు. ఒక వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నప్పుడు, అతను సమాజానికి ఉపయోగపడగలడు. కాబట్టి ఈ రెండు రంగాలలో పెట్టుబడి పెట్టడం ఖర్చు కాదు, అది ఒక పెట్టుబడి. ఇది దేశ భవిష్యత్తును నిర్మించే పునాది. అదే సమయంలో మిగతా రంగాలలో ఉచితాల కంటే అవకాశాలు ఇవ్వడం ముఖ్యమైనది. ఉద్యోగాలు సృష్టించడం, పరిశ్రమలను ప్రోత్సహించడం, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం, వ్యవసాయానికి మద్దతు ఇవ్వడం వంటి అంశాలు సమాజాన్ని స్థిరంగా ముందుకు తీసుకెళ్తాయి. ఒక రైతుకు ఉచిత డబ్బు ఇవ్వడం కంటే, అతనికి సరైన ధర, నీరు, మార్కెట్ ఇవ్వడం ఎక్కువ ప్రయోజనకరం. ఒక యువకుడికి ఉచిత సబ్సిడీ ఇవ్వడం కంటే, అతనికి ఉద్యోగం లేదా వ్యాపారం చేసే అవకాశాన్ని కల్పించడం ఉత్తమం. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే, హామీలు ఇవ్వడం చాలా సులభం. కానీ వాటిని అమలు చేయడం చాలా కష్టం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు కాకపోవడం ప్రజల్లో నిరాశను కలిగిస్తుంది. ఇది ప్రజాస్వామ్యంపై నమ్మకాన్ని కూడా దెబ్బతీస్తుంది. ఒక నాయకుడు చెప్పిన మాట నిలబెట్టుకోకపోతే, ప్రజలు రాజకీయ వ్యవస్థపై విశ్వాసం కోల్పోతారు. ఇక ప్రజల పాత్ర గురించి మాట్లాడితే, మార్పు ఎక్కడి నుండి వస్తుంది అనే ప్రశ్నకు సమాధానం స్పష్టంగా ఉంది, ప్రజల నుంచే. ఒక సమాజం చైతన్యవంతంగా మారితే, రాజకీయాలు కూడా మారతాయి. ప్రజలు తమ హక్కులను మాత్రమే కాకుండా, తమ బాధ్యతలను కూడా గుర్తించాలి. ఉచితాల కోసం కాకుండా, అభివృద్ధి కోసం ఓటు వేయాలి. అప్పుడు మాత్రమే నిజమైన మార్పు సాధ్యమవుతుంది. సామాజిక సంస్థలు, విద్యావేత్తలు, మేధావులు కూడా ఈ మార్పులో కీలక పాత్ర పోషించాలి. ప్రజల్లో అవగాహన పెంచాలి. ఉచితాలవల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించాలి. దీర్ఘకాల అభివృద్ధి ప్రాముఖ్యతను తెలియజేయాలి. మీడియా కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. సంచలనం కంటే సత్యాన్ని చూపాలి. మొత్తంగా చూస్తే, ఉచితాల రాజకీయాలు పూర్తిగా శాపమని చెప్పలేం. కానీ అవి నియంత్రణ లేకుండా కొనసాగితే, సమాజానికి నష్టం కలిగించే అవకాశం ఉంది. అవసరమైన చోట ఉచితాలు ఉండాలి, కానీ అవి ఒక వ్యూహంగా మారకూడదు. ప్రజల సంక్షేమం అనే పేరుతో ఓట్లు కొనే ప్రయత్నం ఆగాలి. ఈ రోజు మనం ఒక కీలక దశలో ఉన్నాం. ఒక దిశలో కొనసాగితే, మనం ఆధారపడి జీవించే సమాజంగా మారిపోతాం. మరో దిశలో ముందు కు సాగితే, మనం స్వయం సమర్థతతో అభివృద్ధి చెందే సమాజంగా మారగలం. ఈ ఎంపిక మన చేతుల్లోనే ఉంది. ప్రశ్న మళ్లీ అదే.. మార్పు ఎవరు తెస్తారు? జవాబు కూడా అదే, మనమే. ప్రజలు మేలుకుంటే, రాజకీయాలు మారతాయి. నాయకులు కూడా మారాల్సి వస్తుంది. హామీలు ఇవ్వడమే కాదు, వాటిని నిలబెట్టుకోవాల్సి వస్తుంది. ఆ రోజు తప్పకుండా వస్తుంది. కానీ అది స్వయంగా రాదు. మన ఆలోచనల్లో మార్పు వచ్చినప్పుడే, మన ఓటులో మార్పు వచ్చినప్పుడే, మన సమాజంలో మార్పు వస్తుంది. అందుకే ఇప్పుడు అవసరం, చైతన్యం, బాధ్యత, దీర్ఘకాల దృష్టి. ఉచితాల మాయ నుండి బయటపడి, అభివృద్ధి మార్గంలో నడవాల్సిన సమయం ఇదే.

# రాత్రి 11 గంటలకు గర్భిణీ స్త్రీ కి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్ వాజీద్

## అరుదుగా దొరికే బి నెగటివ్ 32 వ సారి రక్తదానం

## యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు



**నాగర్ కర్నూల్ ప్రజాబలం ప్రతినిధి:** డెలివరీ కోసం వెళ్లిన గర్భిణీకి రక్తదానం చేసి ప్రాణాలకు ఊపిరి పోశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. వివరాలోకి వెళితే నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన మానస డెలివరీ కోసం శ్రీ వీణా హాస్పటల్ లో వెళ్లగా డేలీవరి చేయాలంటే వెంటనే అరుదుగా దొరికే బి. నెగటివ్ బ్లడ్ కావాలని డాక్టర్స్ నిర్ధాంచడంతో బ్లడ్ బ్యాంకు లో ఎక్కడ లేకపోవడంతో డెలివరీ ఆపద సమయాన యువకులు గోపాల్ పేట మండలం యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ వాజీద్ కి సమాచారం ఇవ్వడంతో వెంటనే మానవత్వంతో స్పందించి రక్తదానం చేసి తల్లి బిడ్డల ప్రాణాల్ని కాపాడటం జరిగింది.

మానవత్వంతో స్పందించి ఆరుదగుగా దొరికే బి నెగటివ్ 32 వ సారి రక్తదానం చేసిన వాజీద్ కు యువశక్తి ఫౌండేషన్ ఫౌండర్ కాగితాల మధు అలాగే కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఫౌండర్ కాగితాల మధు మాట్లాడుతూ ఆరోగ్యావంతమైన యువతీ,యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని తెలిపారు.కార్యక్రమం లో యువశక్తి ఫౌండేషన్ గోపాలపేట మండలం అధ్యక్షులు వాజీద్,నాగర్ కర్నూల్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ మహేందర్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కాలానుగుణంగా వ్యాధులపై పరివేక్షించాలి...

## జిల్లాలోని ల్యాబ్ టెక్నీషియన్ల సమీక్ష సమావేశం....



**నాగర్ కర్నూల్ ప్రజాబలం ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్ల సమీక్ష సమావేశాన్ని శనివారం నాడు పాత కలెక్టరేట్ ఆరోగ్య భవనంలో జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో సమీక్షా నిర్వహించారు.ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ కాలానుగుణంగా వ్యాధులపై పర్యవేక్షించాలని ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతిరోజు వస్తున్న ఔట్ పేషెంట్ జ్వరపిడిత రోగులలకు రక్త పూతల సేకరణ చేయాలని ఆదేశించారు. వైద్యులు సూచించిన ల్యాబ్ పరీక్షలకు రక్తం సేకరించి అవసరమైన పరీక్షలకు తెలంగాణ డయాగ్నస్టిక్ ల్యాబ్ కు పంపాలని సూచించారు.రోగుల పట్ల సత్ ప్రవర్తన కలిగి ఉండాలని,వారికి అవసరమైన ల్యాబ్ పరీక్షలు చేసి రిపోర్ట్ అందజేయాలని సూచించారు.ప్రతి ఒక్కరి వివరాలు రికార్డులు నమోదు చేసి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మలేరియా ల్యాబ్ జిల్లా ఇన్చార్జ్ పి.కళ్యాణ్ కృష్ణారావు,ఆరోగ్య విస్తీర్ణ అధికారి టి.పర్వతాలు, జిల్లాలో ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించటమే

## "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం,జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ ఖానాపూర్ పట్టణంలోని జేకే ఫంక్షన్ హాల్ వేదికగా "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, తెలంగాణ గీతాలాపనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించటమే "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామీణ పట్టణ ప్రాంతాలలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, విద్య, వైద్యం, అరైవ్ అలైవ్ వారోత్సవాల కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించమని అన్నారు. వచ్చేవారం రైతు వారోత్సవాలు, తదితర కార్యక్రమాలు ప్రణాళిక అనుగుణంగా నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందని, త్వరలోనే ఇందిరమ్మ జీవిత బీమా, ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్, తదితర మరిన్ని నూతన పథకాల అమలుకు శ్రీకారం చుట్టబోతుందని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో, డివిజన్ స్థాయిలలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. దరఖాస్తుల పరిష్కారానికి నిర్దిష్ట గడువు ఉంటుందని చెప్పారు. ఇటీవల వెల్లడైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే ఉత్తమ స్థానంలో నిలిచిందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ప్రభుత్వం ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అనే 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమాన్ని అమలుపరుస్తుందని వివరించారు. ప్రభుత్వము అమలు పరుస్తున్న పథకాల వల్ల ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎంతో లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గానికి 6 వేల 155 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. 53 వేల కుటుంబాలకు 200 యూనిట్ల సబ్సిడీ విద్యుత్ అందుతుందని వివరించారు. కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర ఎన్నో పథకాల ద్వారా పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు మొదలుకొని యూనివర్సిటీల వరకు విద్యాభివృద్ధికి చొరవ చూపుతోందని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అధికారుల తోడ్పాటు అవసరం అన్నారు. ఇటీవలి వివిధ ప్రమాదాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ విద్యాసంస్థలకు చెందిన పలువురు విద్యార్థులను ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారులు అభినందించారు. శాలువాలతో సన్మానించారు. మహిళా సంఘాలకు మంజూరైన పలు చెక్కులను పంపిణీ చేశారు. దివ్యాంగులకు మంజూరైన 95 వేల రూపాయల విలువగల స్కూటీలు, ల్యాప్ టాప్ లు పూర్తి సబ్సిడీతో అందించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పడిగెల భూషణ్, లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మా లక్ష్యం సర్వోదయ తెలంగాణ ,సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు

## పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్యత అంశాలు

కల్వకుంట్ల కవిత

హైదరాబాద్తెలంగాణ రాష్ట్రంలో కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం. వచ్చాం. అన్ని అడ్డంకులను దాటుకొని తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ ఫ్లాట్ ఫామ్ ను ఏర్పాటు చేసుకున్నాం. 20 ఏళ్ల పాటు సాగిన తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థగా అలాగే కొనసాగుతుందని తెలంగాణ రక్షణ సేన అధినేత కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. కవిత మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపైన తెలంగాణ రక్షణ సేన మాట్లాడుతుంది. పోరాటం చేస్తుంది. తెలంగాణ సాధించుకున్న తర్వాత మనం సర్వోదయ తెలంగాణ కావాలనుకున్నాం. ఇప్పుడు మేము సర్వోదయ తెలంగాణ లక్ష్యంగా ముందుకు వస్తున్నాం. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నిండటమే సర్వోదయ తెలంగాణ లక్ష్యం. సర్వోదయ తెలంగాణ సాధించటం కోసం మేము పాంచజన్యం అనే ఐదు అంశాలను తీసుకున్నామని అన్నారు. ఆధర్మం పై యుద్ధం చేసేందుకు శ్రీకృష్ణుడు మోగించిన యుద్ధబేరియే పాంచజన్యం. మేము కూడా అదే స్ఫూర్తితో పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్యత అంశాలను తీసుకున్నాం. ఇప్పుడు ప్రతిపక్షంగా...రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇవే అంశాలను తీర్చటంలో మా ఫోకస్ ఉంటుంది. మన రాష్ట్రంలో చాలా కుటుంబాల్లో విద్య, వైద్యం కోసమే 60 శాతం ఆదాయం ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీంతో సేవింగ్స్, ఎమర్జెన్సీ వస్తే ప్రజల దగ్గర డబ్బు ఉంటే పరిస్థితి లేదు. ప్రస్తుతం ప్రభుత్వం ఉచిత విద్య అందిస్తున్నప్పటికీ 75 శాతం ప్రజలు ప్రైవేట్ లోనే చదువుతున్నారు. ప్రైవేట్ లో చదివే వారికి కూడా వారు ఎంత వరకు చదువుతారో అంత వరకు కూడా ఉచిత విద్యను అందిస్తాం. అందరికీ ఉచిత విద్య సాధ్యమే. అందుకు అన్ని లెక్కలు వేసిన తర్వాతే మేము ప్రకటించాం. 20 ఏళ్లుగా మీరు నన్ను చూస్తున్నారు. ఇచ్చిన మాట, పట్టిన తోవను విడవకుండా ఉన్న వ్యక్తిని. ఇక వైద్యం విషయంలో కూడా ప్రజల డబ్బంతా దానికే ఖర్చు అవుతుందని అన్నారు.ఆరోగ్యశ్రీలో ఇప్పుడు 10 లక్షల వరకు ఇస్తున్నారు. కానీ మొదట్లో 2 లక్షల రూపాయలే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కానీ ఇప్పుడు 10 లక్షలు ఇవ్వటం కూడా సాధ్యమవుతుంది. ఆరోగ్య శ్రీ దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్నారు. విద్యార్థులకు ఫ్రీ మీల్స్ ఉంటే కూడా సాధ్యమా అన్నారు. కానీ అది కూడా సాధ్యమైంది. మన రాష్ట్రంలో క్యాన్సర్ వస్తే డబ్బులు లేక వైద్యం అందక చాలా మంది చనిపోతున్నారు. మూడు లక్షల రూపాయలు కూడా లేక క్యాన్సర్ పేషెంట్లకు వైద్యం చేయించకుండా చాలా కుటుంబాలు సరిపెట్టుకుంటున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల లైఫ్ స్పాన్ పెరుగుతుంటే మనం మాత్రం ఎందుకు ఇలా ఉండాలి? ఎన్ని లక్షలు ఖర్చైనా సరే తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం తెలంగాణ బిడ్డల వైద్యం కోసం వెనుకడుగు వేయదు. ఇక రైతు లేనిదే మనకు జీవితం లేదు. అలాంటి రైతుకు గౌరవం దక్కాలి. తెలంగాణలో రైతన్నకు ఆత్మగౌరవం కోసం తెలంగాణ రక్షణ సేన అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికీ కల్లాల దగ్గరే వడ్లు ఉన్నాయి. కొనుగోలు కేంద్రాలు తెరవమని రైతులు ధర్నా చేయాల్సిన పరిస్థితి. అసలు రైస్ ను ఎగుమతి చేసే పరిస్థితి ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. అందుకోసం ఒక కమిటీ ఏర్పాటు చేసి రైతుల పండించే బియ్యాన్ని ఎక్స్ పోర్ట్ చేయవచ్చు. జనంబాటలో మేము ఒక రైతును కలిశాం. నాలుగు రోజులుగా మక్కాలు కొనటం లేదంటూ కొనుగోలు కేంద్రం వద్దనే ఉన్నానని చెప్పారు. ఆ మరుసటి రోజే ఆ రైతు అదే మక్క కుప్పపై కుప్పకూలి చనిపోయాడు. అంటే మన దేశంలో రైతు ప్రాణానికి విలువ లేకుండా పోయింది. ఆ సంఘటన ఇప్పటికీ కూడా నన్ను కలవరపాటుకు గురిచేస్తోందని అన్నారు.రైతన్నలకు మేలు చేసే విషయంలో మేము చాలా సీరియస్ గా పనిచేస్తున్నాం. ఇక మేము ఎంచుకున్న మరో అంశం ఉపాధి. మన రాష్ట్రంలో ఉపాధి అంటే ఒక జోక్ అయిపోయింది. యూత్ ఏం కోరుకుంటున్నారో ప్రభుత్వానికి అర్థం కావటం లేదు. ఇతర దేశాల్లో ప్రభుత్వాలు అక్కడి యూత్ ఆలోచనలు ప్రోత్సహిస్తుండటంతో తక్కువ వయసులోనే వారంతా మిలియనీర్లు అవుతున్నారు. 18-25 ఏళ్ల లోపు ఉన్న జెన్ జీ ని నేను నమ్ముతున్నా. వారి ఆలోచనకు అండగా నిలవాలని మేము అనుకుంటున్నాం. జెన్ జీ తో పాటు 25-45 ఏళ్ల లోపు పాటు మంచి ఆలోచన తో వస్తే వారికి ప్రభుత్వమే 2 లక్షల నుంచి 20 కోట్ల వరకు రుణం ఇస్తుంది. యువత జాబ్ చేయటం కాదు. జాబ్ ఇచ్చేలా సిద్ధం కావాలి.

# ఆది లీల ఫౌండేషన్ ఆద్వర్యం వీరబొమ్మ రమేష్ కు ఘన సన్మానం



హైద్రాబాద్ మే 02 ;ఆది లీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆది లీలా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆదినారాయణ , శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ ఆదిలీల ఫౌండేషన్ తెలంగాణ అధ్యక్షులు వీరబొమ్మ రమేష్ ను ఘనంగా సత్కరించారు గౌరవ అతిథులుగా కేబి శ్రీధర్ ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, అభిజిత్ రెడ్డి సామాజిక వేత్త హాజరైనారు ఈ సందర్భంగా డాక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ రమేష్ గారు ఎంతోమంది కార్మికులకు ఎల్ఐసి పాలసీలను చేయించి అదే విధంగా వారి కుటుంబాలకు ఎన్నో విధాల సహాయ సహకారాలు అందించిన వారి సేవలను కొనియాడారు .ఈ సందర్భంగా వీర బొమ్మ రమేష్ ప్రజలకు మే డే శుభాకాంక్షలు తెలుపుతూ అన్ని రంగాల్లో ఉన్న కార్మికులకు మంచి జరగాలని వారి కుటుంబాలు ఉన్నత విద్య వైద్యం పొందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని పథకాలు ప్రవేశపెట్టాలని మేడే సందర్భంగా తణుకు జరిగిన సన్మానాన్ని కార్మికులకే అంకితం చేస్తూ కార్మికుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను కార్మికులకు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



సంగారెడ్డి మే 2 :అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి పీఎస్ఆర్ గార్డెన్ లో నియోజకవర్గస్థాయి సమావేశం శనివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో మహిళలకు ఉచితంగా మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, 500 రూపాయలకే గ్యాస్ కలెక్షన్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని పేర్కొన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకే ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అనంతరం మహిళా సంఘాల సభ్యులకు 195.18 కోట్ల విలువైన బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఆర్డివో జ్యోతి, ఆర్డిఓ రాజేందర్, సంగారెడ్డి , సదాశివపేట మున్సిపల్ చైర్మన్లు కూన వనిత, అంజమ్మ, మున్సిపల్ కౌన్సిలర్ లు ,సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రనాయక్, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్ రెడ్డి, శివాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావుకు ఘననివాలి



హైద్రాబాద్ మే 2 :ఇటీవల మరణించిన మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావ్ 11 వ రోజు సందర్భంగా జూబ్లీహిల్స్ లోని కన్వెంషన్ హాల్ లో జరిగిన కార్యక్రమం లోఆయన చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాదెండ్ల భాస్కర్ రావు రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమం లో ఆదిలీల ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ డాక్టర్ ఆదినారాయణ నాదెండ్ల తనయుడు నాదెండ్ల మనోహర్,ఆది లీల ఫౌండేషన్ ఏపీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాస్,మా తృదేవోభవ సంస్థ అధ్యక్షులు కేబి శ్రీధర్ తదితరులు

# కార్మికులకు కూటమి ప్రభుత్వంలో పూర్తి భద్రత, భరోసా వచ్చింది : కార్మిక శాఖ మంత్రి సుభాష్

కూటమి ప్రభుత్వంలో కార్మికులకు పూర్తి భద్రత, భరోసా వచ్చిందని కార్మిక శాఖ మంత్రి మంత్రి సుభాష్ అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ అనేక కంపెనీలను రాష్ట్రాన్ని వదిలి వెళ్లేలా చేశారని దాంతో భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలోకి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, 20 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లభిస్తోందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో కార్మికులు పస్తులు ఉంటే, తమ మంచి ప్రభుత్వంలో ఏపీతో పాటు ఇతర రాష్ట్రాల కార్మికులు కూడా పనుల కోసం రాష్ట్రానికి వస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఇది శుభ పరిణామని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ సెంటర్లుగా ఐదు నగరాలను ఎంపిక చేశామని.. వీటిని పదిహేను నగరాలకు విస్తరించాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు తెలిపారు.

# రాష్ట్రంలో దుర్భరంగా మారినప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి

## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు



మెదక్ మే 2 ;మే 10న ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు విచ్చేస్తున్నారని మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన రాష్ట్రానికి రావడం ఇదే తొలిసారని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు టిలిపారు మెదక్ జిల్లా రామాయణ పేటలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఈ పర్యటన సందర్భంగా సుమారు రూ. 7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు.

జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ సిటీ, వరంగల్‌లో టెక్స్టైల్ పార్క్, పీఎం మిత్ర హ్యాండ్లూమ్ పార్క్ వంటి కీలక ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. అదేవిధంగా హాఫీజ్‌పేట్, జోగులాంబ ప్రాంతాల్లో రైల్వే స్టేషన్లు, జాతీయ రహదారుల అభివృద్ధి వంటి కార్యక్రమాలు కూడాచేపడుతున్నారు. భవిష్యత్తులో వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, ఎయిర్‌పోర్ట్ వంటి మరిన్ని ప్రాజెక్టులు కూడా రాబోయే దశలో అమలులోకి తీసుకువస్తారు.

ఇక రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దుర్భరంగా మారింది. నెల మొదటి తేదీకి జీతాలు అందకపోవడం, టీచర్లకు వేతనాలు ఆలస్యమవడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయి. 2015 తర్వాత పీఆర్‌సీ బకాయిలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన ప్రయోజనాలు కూడా ఆలస్యంగా అందుతున్నాయి. హైకోర్టు జోక్యం చేసుకున్న తర్వాతే, నాలుగు వారాల్లోగా ఇవ్వాల్సిందేనని కోర్టు మొట్టికాయలు వేస్తే గాని కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం రాలేదు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తుంది.


ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో కూడా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి. ఉద్యోగులను కార్పొరేషన్ సిబ్బందిగా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలి. గత ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చలేదు. ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే మార్గంలో నడవకూడదు. ప్రకటనలు చేయడం కాకుండా, వెంటనే అమలు చేయడం అవసరం. కార్మిక సంఘాల పోరాటంతో ప్రభుత్వం కొంత వెనక్కి తగ్గి ప్రకటన చేసినప్పటికీ, పూర్తి స్థాయిలో అమలు జరగాల్సిన అవసరం ఉందన్నారు.

అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు విషయంలో ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. ప్రజలు ఇప్పటికీ ఆ హామీల అమలుకై ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా రైతుల పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉంది. నేను స్వయంగా పలు వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించాను. అక్కడ వరి ధాన్యం కుప్పలుగా పేరుకుపోయి ఉండటం, వర్షాల వల్ల పంట నష్టపోవడం వంటి దృశ్యాలు కనిపించాయి. సరైన సమయంలో లారీలు, ట్రక్కులు అందుబాటులో లేకపోవడం వల్ల ధాన్యం లిఫ్టింగ్ ఆలస్యమవుతోంది.

కొన్ని చోట్ల రైస్ మిల్లర్లు, మధ్యవర్తులు మరియు కొందరు అధికారులు కలిసి రైతులను నష్టపరుస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (మీస్రా) కంటే తక్కువ ధరకు రైతులు తమ పంటను అమ్ముకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది పూర్తిగా అన్యాయం. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు.

వరి రైతులే కాకుండా, మొక్కజొన్న రైతులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి పంటలను కూడా ప్రభుత్వం మీస్రా ప్రకారం కొనుగోలు చేయాలి. రైతులకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత. కాబట్టి రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# ఇరాన్ చర్చల ప్రతిపాదనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర అసంతృప్తి



న్యూ డిల్లి మే 2 : పశ్చిమాసియాలో ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతున్నప్పటికీ, ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గడం లేదు. అమెరికాతో మళ్లీ యుద్ధం మొదలయ్యే అవకాశం ఉందని ఇరాన్?కు చెందిన ఓ సీనియర్ సైనికాధికారి శనివారం తెలిపారు. ఇరాన్ తాజాగా పంపిన చర్చల ప్రతిపాదనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన కొన్ని గంటలకే ఇరాన్ సైనికాధికారి నుంచి ఈ ప్రకటన వెలువడడం గమనార్హం. వాస్తవానికి ఇరాన్ గురువారం సాయంత్రం తన ముసాయిదా ప్రతిపాదనలను మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్?కు అందజేసింది. అయితే అందులోని అంశాలను ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించలేదు.

ఈ నేపథ్యంలోనే, అమెరికాతో ఇరాన్ చేస్తున్న యుద్ధం మళ్లీ తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని ఖాటం అల్?-అన్బియా సెంట్రల్ హెడ్?క్వార్టర్స్ డిప్యూటీ ఇన్?స్పెక్టర్? సర్దార్ అసదీ పేర్కొన్నారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ, అది అత్యంత బలహీనంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అమెరికా ఎలాంటి ఒప్పందాలకు, నిబంధనలకు కట్టుబడి ఉండదని అసదీ విమర్శించారు.

'అమెరికా అధికారుల చర్యలు, ప్రకటనలు కేవలం మీడియా ప్రచారం కోసమే. చమురు ధరలు పడిపోకుండా చూసుకోవడం సహా, తమకు తాము సృష్టించుకున్న గందరగోళం నుంచి బయటపడడమే వారి ప్రధాన లక్ష్యం. అమెరికన్ల నుంచి ఎదురయ్యే ఎలాంటి దాడులనైనా, మూర్ఖపు చర్యలనైనా ఎదుర్కొనేందుకు మా సాయుధ దళాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయి' అని సర్దార్ అసదీ స్పష్టం చేశారు.

అమెరికా సైనిక స్థావరాలకు భారీ నష్టం!

మరోవైపు, గల్ఫ్? ప్రాంతంలోని వివిధ దేశాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలకు ఇరాన్? ఊహించని స్థాయిలో నష్టం కలిగించిందని సీఎన్?ఎన్? పరిశోధనాత్మక నివేదిక వెల్లడించింది. కువైట్?లోని క్యాంప్ బ్యూరింగ్?లో ఒకప్పుడు అమెరికాకు చెందిన సైనిక కేంద్రం ఉండేది. ఇది గల్ఫ్?లోనే అతిపెద్ద అమెరికా సైనిక స్థావరం కావడం గమనార్హం. అయితే అది నేడు ఇరాన్? దెబ్బకు పూర్తిగా ఖాళీ అయిపోయింది. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్ల దాడిలో ఈ స్థావరం తీవ్రంగా దెబ్బతిన్నట్లు సీఎన్?ఎన్ పేర్కొంది. అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్ రక్షణ సామర్థ్యాలపై దాడులు చేస్తున్నప్పటికీ, ఇరాన్? దాదాపు ఎనిమిది దేశాల్లోని కనీసం 16 అమెరికా సైనిక స్థావరాలను, సైనిక వ్యవస్థలను ధ్వంసం చేసింది. సీఎన్?ఎన్? నివేదిక ప్రకారం, ఈ గల్ఫ్? ప్రాంతంలోని మెజారిటీ అమెరికా సైనిక స్థావరాలు దెబ్బతిన్నాయి. వాటిలో కొన్ని పూర్తిగా ఉపయోగించలేని స్థితికి చేరుకున్నాయి.

ఇరాన్? ఆదాయానికి గండి

కాగా, ఒమన్ గల్ఫ్?, పరిసర సముద్ర మార్గాల్లో అమెరికా విధిస్తున్న ఆంక్షల వల్ల ఇరాన్? దాదాపు 4.8 బిలియన్ డాలర్ల మేర చమురు ఆదాయాన్ని కోల్పోయినట్లు యాక్సియోస్? వార్తా సంస్థ పేర్కొంది. పెంటగాన్ అంచనాల ప్రకారం, అమెరికా అమలు చేస్తున్న ఆపరేషన్ల వల్ల టెహ్రాన్?పై ఆర్థిక ఒత్తిడి గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా చమురు వాణిజ్యంపై అమెరికా ఆంక్షలు విధించడంతో ఇరాన్?కు దక్కాల్సిన సుమారు 5 బిలియన్ డాలర్ల ఆదాయం నిలిచిపోయిందని రక్షణ శాఖ అంచనా వేస్తోంది. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హర్మూజ్? జలసంధి వద్ద ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ నివేదిక వెలువడడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# దేశంలో మోగిన సెల్ ఫోన్ సైరన్

న్యూఢిల్లీ శనివారం నాడు దేశవ్యాప్తంగా సెల్ ఫోన్ సైరన్ మోగింది. ఎమర్జెన్సీ అప్రమత్తత కోసం కేంద్రం సైరన్ టెస్టింగ్ చేసింది. సెల్ఫోన్ సంస్థల నుంచి అన్ని ఫోన్లకు ఒకేసారి సైరన్ శబ్దం వినిపించింది. విపత్తులు, భూకంపాలు, యుద్ధాల సమయాల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు కొత్త వ్యవస్థను కేంద్రం సిద్ధం చేసింది. సెల్ఫోన్ కంపెనీలతో కలిసి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో అలర్ట్ సర్వీస్ పరీక్షించింది. విపత్తుల సమయంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు, క్షేమంగా ఉండేందుకు అలర్ట్ సర్వీస్ ఉపయోగపడనుంది. టెస్టింగ్ లో భాగంగా 11: 46 నిమిషాలకు అలర్ట్ సైరన్ సెల్ సర్వీస్ ప్రొవైడర్స్ మోగించారు.

# విద్యారంగం.. లోకేష్ మార్క్...



విజయవాడ, మే 2, ప్రతి రాజకీయ పార్టీకి ప్రజలకు మంచి చేయాలని ఉంటుంది. కానీ విధానపరంగా వెళ్లే క్రమంలో రాజకీయాలు అలుముకుంటాయి. ఒకవైపు ప్రభుత్వ పాలన నడిపిస్తూనే రాజకీయాలు చేస్తేనే పార్టీలు మన గలవు. ప్రభుత్వపరంగా ఏ చిన్న మార్పు కోసం ప్రయత్నం చేసినా.. దాని వెనుక రాజకీయాలు అనేవి వెంటాడుతూనే ఉంటాయి. అయితే రాజకీయాలను పక్కనపెట్టి విద్యావ్యవస్థను సమూల మార్పులు తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ భావించారు. ఇందుకు గట్టిగానే అడుగులు వేశారు. వాటికి సంబంధించిన సత్ఫలితాలు వచ్చాయి. పాఠశాల విద్యాశాఖలో సమూల మార్పులు తీసుకొచ్చారు. ఇప్పటివరకు పత్రిక ప్రకటనలకు కేవలం కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు మాత్రమే పరిమితం అయ్యాయి. తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల ఫలితాలను పత్రికల యాడ్ల రూపంలో ప్రచురించారు అంటే.. ప్రభుత్వ విద్య విషయంలో నారా లోకేష్ ఆలోచన ఎలా ఉందో ఇట్టే అర్థం అవుతుంది.మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ పోటీ ప్రపంచంలో తట్టుకోవాలి అంటే.. కచ్చితంగా మెరుగైన విద్యా బోధన ఉండాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠ్యాంశాలు కూడా మారాలి. ఇదే ఆకాంక్షను పాఠశాల విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన లోకేష్ బయటపెట్టారు. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్యా వరకు పాఠ్యాంశాల పునర్నిర్మాణం చేపట్టారు. క్వాంటం టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లాజిస్టిక్స్ వంటి గేమ్ చేంజర్ రంగాల్లో కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా లోకేష్ సరికొత్త మార్పునకు శ్రీకారం చుట్టారు. ఒక విజయంతో పనిచేసి ఎన్సీఈఆర్టీ, ఐఐటి మద్రాస్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల సహకారంతో సరికొత్త కోర్సులను కూడా రూపొందించారుఒక్క ప్రాథమిక, ఉన్నత విద్య విషయంలో మాత్రమే కాదు.. యూనివర్సిటీల విషయంలో సైతం లోకేష్ ప్రత్యేక ఆలోచనలతో ముందుకు సాగారు. యూనివర్సిటీలు అనేవి కేవలం పరీక్షలు నిర్వహించే కేంద్రాలుగా ఉండకూడదు అనేది ఆయన భావన. సరికొత్త ఆవిష్కరణలకు నిలయంగా మారాలని భావిస్తున్నారు. ప్రతి యూనివర్సిటీని ఒక పారిశ్రామిక సంస్థతో అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థుల్లో అనుభవం లభిస్తుంది అని భావించారు. అందుకే ప్రపంచంలోనే టాప్ 200 యూనివర్సిటీలతో భాగస్వామ్యం కుదుర్చుకోవాలని లక్ష్యం ఆయనలో కనిపించింది. ఎంతలా అంటే నర్సింగ్, పాలిటెక్నిక్ డిప్లమో వంటివి పూర్తి చేసిన విద్యార్థులకు ఏకంగా జర్మన్, రష్యా వంటి భాషలను నేర్పించి విదేశాల్లో ఉద్యోగాలు లభించే స్థాయికి వారిని తీర్చిదిద్దుతున్నారు అంటే లోకేష్ ఆలోచన ఇట్టే అర్థం అవుతుంది. పాఠశాల విద్యాశాఖ స్వరూపాన్ని మార్చారు. విద్యా బోధనను మార్చారు. పాఠ్యాంశాలను మార్చారు. అంతటితో ఆగలేదు ఆయన ప్రయత్నం. మధ్యాహ్నం భోజనం లో సమూల మార్పులు తీసుకొచ్చారు. పోషకాలతో కూడిన మెనూ, కిచెన్ గార్డెన్లు, డిజిటల్ బోధన ద్వారా పాఠశాల విద్యను మరింత బలోపేతం చేశారు. లీప్ యాప్ ద్వారా తల్లిదండ్రులకు జవాబుదారీగా ఉండడం.. మరుగుదొడ్ల పరిశుభ్రత వంటి చిన్న అంశాలనుంచి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి పెద్ద అంశాల వరకు.. అన్ని నారా లోకేష్ ఆలోచనలే. వైసీపీ హయాంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. వాటిని గాడిలో పెట్టే పనిలో లోకేష్ కొంతవరకు సక్సెస్ అయ్యారు. అయితే ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల ఫలితాలను సైతం పత్రికలకు యాడ్ల రూపంలో ఇచ్చారు అంటే.. ప్రభుత్వ విద్యను ఏ స్థాయిలో నిలబెట్టారు అనేది ఇట్టే అర్థమవుతోంది.

**సర్కారీ స్కూల్స్ వైపు చూపు**

ఏపీలో ప్రభుత్వ పాఠశాలలు వృద్ధి సాధించాయి. పదో తరగతి ఫలితాల్లో మెరుగైన స్థానాలను పొందాయి. కార్పొరేట్ తో పాటు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన ఫలితాలను సాధించడం విశేషం. సాధారణంగా ఫలితాలు వచ్చిన మరుసటి మీడియా ఫోకస్ అంతా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల ప్రకటనలపై ఉండేది. కానీ ఈసారి మాత్రం ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల కంటే.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో కూడిన ఫోటోలు పత్రికల్లో కనిపించాయి. భారీ ప్రకటనల రూపంలో ఆకట్టుకున్నాయి. వివిధ ప్రభుత్వ స్కూళ్లలో 550 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలను ప్రభుత్వం గర్వంగా ప్రకటించింది. ఇది కేవలం ఒక ప్రకటన అనుకుంటే పొరపడినట్టే. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే లక్షలాదిమంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు భరోసా.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పాఠశాల విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్నారు నారా లోకేష్. ఆయన చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు ఇప్పుడు క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలు ఇస్తున్నాయి. కేవలం ప్రైవేట్ స్కూళ్లకు మాత్రమే పరిమితమైన క్వాలిటీ విద్యను.. ప్రభుత్వ పాఠశాలల్లోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఆయన అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. డిజిటల్ తరగతులు, నాణ్యమైన విద్యా బోధన, నిరంతర పర్యవేక్షణ వంటి చర్యలతో ప్రభుత్వ స్కూళ్లపై ప్రజల్లో నమ్మకం పెంచగలిగారు నారా లోకేష్. ఎగువ మధ్యతరగతి కుటుంబాలు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా మంచి వాతావరణాన్ని సృష్టించగలిగారు. అందుకు అనుగుణంగా పాఠశాలలను తీర్చిదిద్దగలిగారు.వేటు స్కూళ్లతో ప్రభుత్వ స్కూళ్లు పోటీప్రభుత్వ పాఠశాలలంటే కేవలం పేద విద్యార్థులు చదువుకునే చోటు మాత్రమే కాదని, అక్కడ కూడా అత్యుత్తమ విద్యాబోధన అందుతుందని ఈ ప్రకటనలు నిరూపిస్తున్నాయి. భారీ మార్కులు, ర్యాంకులు కేవలం ఏసీ గదుల్లో చదివితేనే రావు.. నిబద్ధత గల ఉపాధ్యాయులు, మెరుగైన వసతులు ఉంటే ప్రభుత్వ బడిలోనూ స్టేట్ టాపర్స్ తయారవుతారని విద్యాశాఖ ఈ ప్రచారంతో స్పష్టం చేస్తోంది. ముఖ్యంగా, సామాన్య ప్రజల్లో ప్రభుత్వ విద్యావ్యవస్థపై ఉన్న చిన్నచూపును తొలగించి, నమ్మకాన్ని పెంపొందించడానికి ఇవి దోహదపడుతున్నాయి. గతంలో ప్రైవేటు స్కూళ్లలో మార్కులు రావడానికి కారణం వారి విద్యా విధానమే అన్న భ్రమలో తల్లిదండ్రులు ఉండేవారు. కానీ, నేడు ప్రభుత్వ స్కూళ్లలో డిజిటల్ తరగతులు, మెరుగైన మౌలిక సదుపాయాలు మరియు నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల కృషి ఫలితంగా మార్కులు వస్తున్నాయని ప్రభుత్వం గట్టిగా చెబుతోంది. తమ పిల్లల ఫోటోలను ఇలా అధికారిక ప్రకటనల్లో చూసుకోవడం ఆ తల్లిదండ్రులకు జీవితకాలపు గర్వకారణంగా మారుతోంది. ఇది ఇతర విద్యార్థుల్లో కూడా పోటీ తత్వాన్ని, తాము కూడా సాధించగలమన్న ఆత్మవిశ్వాసాన్ని పెంచుతోంది.

**ప్రభుత్వ ప్రయత్నానికి ప్రశంసలు**

ఈ ప్రయత్నం కేవలం ప్రచారానికి మాత్రమే పరిమితం కాకుండా, ఒక సామాజిక మార్పుకు నాంది పలుకుతోంది. ప్రైవేటు సంస్థల దోపిడీకి అడ్డుకట్ట వేయాలంటే ప్రభుత్వ బడులే శరణ్యమని భావించేలా చేస్తోంది. విద్యాశాఖ తీసుకున్న ఈ నిర్ణయంపై మేధావులు, విద్యావేత్తల నుంచి ప్రశంసలు అందుతున్నాయి. కేవలం అధికారుల మీదనే ఫోకస్ పెట్టకుండా, క్షేత్రస్థాయిలో విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడం ద్వారా అటు ఉపాధ్యాయులను, ఇటు విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సహించినట్లు అయింది.వాస్తవానికి గత ఏడాదికంటే పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. గత ఏడాది కంటే 4.15% ఉత్తీర్ణత నమోదు పెరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 5,26,954 మంది ఉత్తీర్ణత సాధించారు. 83.69 శాతం మంది ప్రథమ శ్రేణిలోనే ఉత్తీర్ణులయ్యారు. బాలుర కంటే బాలికలే టాప్ గా నిలిచారు. 2161 పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత నమోదయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరగడం అందర్నీ ఆకట్టుకుంది. పాఠశాల విద్యాశాఖలో తీసుకున్న చర్యలతోనే ఇది సాధ్యమైంది.

# కనిపించని వైసీపీ నేతలు

తిరుపతి, మే 2, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోంది. నెక్స్ట్ మేమే అంటూ నేతలు ప్రకటనలు చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి నుంచి కిందిస్థాయి కార్యకర్త వరకు ఇదే మాట చెబుతున్నారు. కానీ ప్రభుత్వ వైఫల్యాలపై మాత్రం ప్రశ్నించే నేతలు కరువవుతున్నారు. ఒకరిద్దరు నేతలు మాత్రమే స్పందిస్తున్నారు. విశాఖలో ఏదైనా పరిణామం జరిగితే గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతున్నారు. మిడిల్ ఆంధ్రాలో ఏదైనా జరిగితే అంబటి రాంబాబు, పేర్ని నాని లాంటి నేతలు వ్యాఖ్యానాలు చేస్తున్నారు. రాయలసీమలో ఏమైనా జరిగితే నెల్లూరు జిల్లాకు చెందిన కాకాని గోవర్ధన్ రెడ్డి మీడియా ముందుకు వస్తున్నారు. మధ్యలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రెస్ మీట్ పెట్టి కొన్ని అంశాలపై స్పందిస్తున్నారు. వారికి మించి ఎవరు ముందుకు రావడం లేదు. నిజంగా ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లోటు. గత కొద్దిరోజులుగా రాష్ట్రంలో డీజిల్ అంశంపై పోరాటం చేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ ప్రధాన నేతలు ఎవరు దీనికి హాజరు కాలేదు. పేరు మోసిన నాయకులు కనిపించలేదు. వారంతా వీకెండ్ కామెంట్స్ అన్నట్టు వారంలో ఒకసారి మీడియా ముందుకు వచ్చి మళ్లీ సైలెంట్ అవుతున్నారు.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్నారు. కుటుంబంతో సహా ఆయన మే 15 వరకు విదేశీ పర్యటనలోనే ఉంటారు. ఇంతలో రాష్ట్రంలో డీజిల్ కొరత ఏర్పడింది. దీనిపై ఆందోళనలు చేపట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అయితే ఒకటి రెండు చోట్ల మాత్రమే సీరియస్ గా దీనిపై ఆందోళన జరిగింది. చాలాచోట్ల తూతూ మంత్రంగా ముగించారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు ఆ పార్టీకి డ్యామేజ్ చేశాయి. దీనిపై ముందుగానే మేల్కొన్నారు చంద్రబాబుతో పాటు లోకేష్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనవసరంగా సృష్టించిన వివాదం అంటూ తిరిగి కౌంటర్ ఇవ్వడం ప్రారంభించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల ఆరోపణల కంటే.. చంద్రబాబు కౌంటర్ ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. ఇదంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సృష్టి అని అర్థం వచ్చేలా పరిస్థితి మారింది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుంది అనేది ఆ పార్టీ నాయకత్వం నమ్మకం. కానీ ఆ పార్టీలో ఎవరు మాట్లాడుతున్నారు. ప్రభుత్వ చర్యలపై ఎవరు స్పందిస్తున్నారు. ఎక్కడికి అక్కడే నాయకులు తమ సొంత నియోజకవర్గాల్లో చిన్నపాటి కార్యక్రమాలు నిర్వహించి మమ అనిపించేస్తున్నారు. పెద్ద నాయకులు వీకెండ్ పేరిట బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో తలదాచుకుంటున్నారు. అంతకుమించి ఏమీ కనిపించడం లేదు కూడా. కానీ నెక్స్ట్ వచ్చేది మేమే అంటూ మాత్రం ప్రకటనలు చేస్తున్నారు. అధికారం ఉన్నప్పుడు అన్ని అనుభవించి.. ఇప్పుడు మాత్రం మొఖం చాటేస్తున్నారు.. ఏదో పార్టీలో ఉన్నాం అంటే ఉన్నాం అన్నట్టు మారిపోయారు వాళ్లు. ప్రభుత్వంపై విమర్శలు చేసే క్రమంలో చాలామంది నేతలు నవ్వుల పాలు అవుతున్నారు. తిరిగి కూటమి ప్రభుత్వానికి అస్త్రాలు అందిస్తున్నారు.

# దక్షిణాది పై జనసేన కన్ను...

విజయవాడ,మే 2, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక శక్తిగా ఎదిగి, అధికారంలో భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ, ఇప్పుడు తెలుగ స్టేట్స్‌ను దాటి జాతీయ రాజకీయాల వైపు అడుగులు వేస్తోంది. పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీ విస్తరణకు ఒక్కో అడుగు ముందుకు పడుతోంది. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు, పార్టీ సెక్రటరీ రామ్ తాళ్లూరికి పార్టీ విస్తరణ బాధ్యతలు అప్పగించారు పవన్. ఇప్పటికే కేరళ, కర్ణాటకలో సమావేశాలు పెట్టారు. త్వరలో తమిళనాడులోనూ సమావేశం ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తున్నారట. అయితే ఆయా రాష్ట్రాల్లో జనసేన విస్తరణకు డిమాండ్ వస్తుందని అక్కడి ప్రజలు నాయకులు జనసేనను కోరుకుంటున్నారని చెబుతున్నారు. పక్క రాష్ట్రాల్లో పార్టీ విస్తరణ సన్నాహాలపై పార్టీ నేతల్లో సీరియస్ చర్చ జరుగుతుందట. రాజకీయంగా పార్టీకి మంచి భవిష్యత్ ఉన్న ఏపీలో సీరియస్ ఫోకస్ చేయకుండా పక్క రాష్ట్రాల్లో జనసేన సమావేశాలు ఎందుకనే చర్చ జరుగుతోందట.జనసేన పార్టీ ప్రస్తుతం ఏపీ ఎన్డీయే కూటమిలో భాగస్వామ్యంగా ఉంది. పార్టీ పెట్టి 12 ఏళ్లయినా..ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా పూర్తిస్థాయిలో నిర్మాణం జరగలేదు. గత ఎన్నికల్లో 21 అసెంబ్లీ సీట్లలో మాత్రమే పోటీ చేసి..ఆ 21 సీట్లలో గెలిచింది జనసేన. ఇంకా అసెంబ్లీ నియోజకవర్గాలు పెరిగితే..ఇక్కడే పార్టీ బలోపేతం కోసం ఎన్నో వ్యూహాలు రచించాల్సి ఉంది. పైగా ఇప్పుడు కూటమిలో ఉన్నా..ఎప్పుడో ఓసారి జనసేన సొంతంగా పోటీ చేసే పరిస్థితి రావొచ్చని..అప్పుడు అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేసేలా ప్రణాళికలు ఉండాలని కోరుకుంటున్నారు జనసేన కార్యకర్తలు.ఏపీలో ఉత్తరాంధ్ర టు రాయలసీమ వరకు అన్ని ప్రాంతాల్లో పార్టీ బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నారు. అయితే ఇప్పుడు సభ్యత్వ నమోదు కొనసాగుతున్నా..రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు పూర్తి కాలేదు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కమిటీలు అనుబంధ విభాగాలు అంటూ హడావిడి జరుగుతున్నా ఆచరణలో పెట్టడం లేదనేది ఆ పార్టీ నేతల్లో అంతర్గతంగా చర్చ జరుగుతోంది. అధికారంలో ఉన్నప్పుడే ఏపీలో పార్టీని పటిష్టం చేస్తే బాగుంటుందని సీనియర్లు సూచిస్తున్నారట. కానీ పార్టీ అధిష్టానం మాత్రం ఏపీని కాదని..కేరళ, కర్ణాటక, తమిళనాడులో విస్తరించేలా సమావేశాలు పెట్టడం ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. అధిష్టానం పెద్దలు మాత్రం ఈ విస్తరణ వెనుక వ్యూహం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారట. ఏపీలో అయినా..ఏ స్టేట్‌లో అయినా కింగ్ మేకర్‌గా ఉండాలన్నదే ప్లాన్‌గా చర్చించుకుంటున్నారు జనసేన లీడర్లు.పవన్ కల్యాణ్ తన బాల్యం, విద్యాభ్యాసం, సినిమాల్లోకి రాకముందు ఎక్కువ కాలం చెన్నైలోనే గడిపారు. దీంతో ఆయనకు అక్కడి సామాజిక, రాజకీయ పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందని చెబుతున్నారు. తమిళ సినీ పరిశ్రమతో పాటు రాజకీయ ప్రముఖులతో పవన్‌కు ఉన్న వ్యక్తిగత సంబంధాలను పార్టీ బలోపేతానికి వాడుకోవాలని జనసేన భావిస్తోందట.. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పవన్‌కు అభిమాన గణం ఉంది. ఈ క్రేజ్‌ను ఓటు బ్యాంకుగా మలిచే వ్యూహంతో పార్టీ ముందుకు వెళ్తోందట.జనసేన విస్తరణ మాస్టర్ ప్లాన్ కేవలం ఒకట్రెండు రాష్ట్రాలకే పరిమితం కాదని అంటున్నాయి పార్టీ వర్గాలు. ఇప్పటికే కేరళలో యూనిట్ పనులు ప్రారంభం కాగా, త్వరలో తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల్లో కూడా పార్టీ యాక్టివిటీ స్టార్ట్ చేయనున్నారట. సౌత్‌లో పట్టు సాధించిన తర్వాత, ఉత్తరాది రాష్ట్రాలపై కూడా దృష్టి పెట్టబోతున్నారట. జనసేనను జాతీయ పార్టీగా మార్చడమే పవన్ కల్యాణ్ లక్ష్యంగా చెప్పుకుంటున్నారు. ఏపీలో కూటమిలో భాగస్వామిగా ఉంటూనే..మరోవైపు జాతీయ స్థాయిలో పార్టీని విస్తరించాలనేది వ్యూహం అంటున్నారు

# రిజర్వుడు నియోజకవర్గాల్లో వైసీపీ చెల్లా చెదురు

ఏలూరు,మే 2, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రాజకీయాల్లో వైసీపీ పరిస్థితి ఎలా ఉన్నా..మూడు రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో మాత్రం రివర్స్ మోడ్‌లో ఉందట. కార్యకర్తకు అండగా ఉండాల్సిన ఇంచార్జ్‌లు..నియోజకవర్గంవైపు చూడకపోవడంతో క్యాడర్ రగిలిపోతోందట. గెలిచినప్పుడు నీడలా ఉన్న నేతలు, ఓడిపోయాక కనీసం కనిపించకపోవడంపై కార్యకర్తలే గుర్రుగా ఉన్నారట. చింతలపూడి నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న కంభం విజయరాజు ఎక్కడంటే..ఏలూరులో..నివాసం ఉంటున్నారట. అప్పుడప్పుడు నియోజకవర్గ ప్రజలకు, వైసీపీ కార్యకర్తలకు గెస్ట్ అప్పియరెన్స్ ఇస్తున్నారట. చింతలపూడిలో కార్యకర్తపై ఏదైనా కేసు అయినా, సమస్య వచ్చినా.. ఆయన కోసం ఏలూరు దాకా పరుగెత్తాల్సి వస్తోందట. కార్యకర్తలు అనేక సందర్భాల్లో మొరపెట్టుకున్నా అధిష్టానం పెద్దలు కూడా చక్కదిద్దలేదంటున్నారు.ఇక మాజీ మంత్రి తానేటి వనిత తీరు మరీ విచిత్రం అంటున్నారు. ఆమె గోపాలపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్. మేడమ్ గారు ఉండేది మాత్రం తాడేపల్లిగూడెంలో అంటున్నారు క్యాడర్. అధికారంలో ఉన్నప్పుడు కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేసిన వనిత..ఆ తర్వాత గోపాలపురం నియోజకవర్గంపైనే ఎక్కువ దృష్టి పెట్టారు. గత ఎన్నికల్లో అక్కడి నుంచే పోటీ చేసి ఓడిపోయారు. ఎన్నికల టైమ్‌లో గోపాలపురం నియోజకవర్గంలో కలియ తిరిగిన వనితమ్మ, ఇప్పుడు మాత్రం డిస్టెన్స్ మెయింటైన్ చేస్తున్నారట. ఏదైనా సమస్య వస్తే మేడమ్ కోసం తాడేపల్లిగూడెం వెళ్లినా..అక్కడ అందుబాటులో ఉంటారో లేదోనన్న గ్యారంటీ లేదని నియోజవర్గ కార్యకర్తలే బహిరంగ విమర్శలు చేస్తున్న పరిస్థితి. దీంతో గోపాలపురంలో ఇప్పటికే కొందరు వైసీపీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నేతలు..కూటమి పార్టీల్లోకి వెళ్లిపోగా మరి కొంతమంది అదే దారిలో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై పార్టీ అధిష్టానం దృష్టికి కొంతమంది నియోజకవర్గ నేతలు తీసుకెళ్లిన ఆశించిన రెస్పాన్స్ రాలేదంటున్నారు.మరోవైపు కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ తలారి వెంకట్రావు తీరు కథ కూడా అంతే అంటున్నారు. ఈయన కొవ్వూరు నాయకుడు. కానీ, నివాసం మాత్రం గోపాలపురం నియోజకవర్గంలో ఉంటున్నారట. పని పడితే కార్యకర్తలు కొవ్వూరు వెళ్లాల్సి వస్తోందట. కిలోమీటర్ల ప్రయాణం..చేసి వెళ్లిన చివరకు నిరాశే మిగులుతుందట. 2019లో గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేసిన వెంకటరావుపై నియోజకవర్గంలో వ్యతిరేకత ఉందని పార్టీ అధిష్టానం ఆయన్ను కొవ్వూరుకు పంపి అక్కడ ఎమ్మెల్యేగా ఉన్న వనితను గోపాలపురం నియోజవర్గానికి తీసుకొచ్చి పోటీ చేయించారు. ఇద్దరు నేతలు ఓడిపోగా..తర్వాత కార్యకర్తలకు అందుబాటులో ఉండటం లేదనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే జిల్లాలో తాడేపల్లిగూడెం వైసీపీ ఇంచార్జ్‌ని మారుస్తారట. అప్పుడే ఈ మూడు నియోజకవర్గాల్లో అందుబాటులో ఉండే నేతలకే ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందంటున్నారు నేతలు.

# ఏసీబీ కోర్టులో కల్తీ నెయ్యి విచారణ షురూ...

నెల్లూరు,మే 2, కల్తీ నెయ్యి ఎపిసోడ్. స్పెషల్ సిట్ రిపోర్ట్ ఎప్పుడో వచ్చింది. అప్పుడే జరగాల్సినంత దానికంటే ఎక్కువే రచ్చ జరిగింది. వైసీపీ వర్సెస్ కూటమి..సోషల్ మీడియా ఫైట్..డైలాగ్ వార్ నెక్స్ట్ లెవల్ హీట్‌ను క్రియేట్ చేసింది. అంతటితో ఇష్యూకు ఫుల్ స్టాప్ పడ్డట్లే అనుకుంటుండగా.. ఏకసభ్య కమిషన్ అంటూ ఏపీ సర్కార్ ట్విస్ట్ ఇచ్చింది. విచారణను పూర్తి చేసిన కమిషన్ ఒకటి రెండ్రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు రెడీ అవుతుంది. ఇంతలోనే నెల్లూరు ఏసీబీ కోర్టు పిక్చర్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. కల్తీ నెయ్యి ఇష్యూలో ఏసీబీ కోర్టు ఏం తేల్చనుంది?ఏడాదిగా కల్తీ నెయ్యి ఇష్యూ కంటిన్యూ అవుతూనే ఉంది. అప్పుడప్పుడు చల్లబడ్డట్లు..అంతా అయిపోయినట్లు కనిపిస్తూ..మళ్లీ కొత్త ట్విస్ట్‌తో తెరమీదకు వస్తోంది తిరుమల లడ్డూ ఎపిసోడ్. ఇప్పుడు మరోసారి నెల్లూరు ఏసీబీ కోర్టు విచారణ..ఏకసభ్య కమిషన్ రిపోర్ట్ అంటూ చర్చకు దారితీసింది. సుప్రీంకోర్టు వేసిన స్పెషల్ సిట్ దర్యాప్తు పూర్తి చేసి..రిపోర్ట్‌ను కూడా ఇచ్చేసింది. ఆ రిపోర్ట్‌పైనే ఐదారు నెలల కింద పొలిటికల్ ఫైట్ హీట్ వేవ్‌ను తలపించింది. ఏకంగా దాడులకు వరకు వెళ్లింది. సరిగ్గా అదే టైమ్‌లో అసలు వాస్తవాలేంటో తేల్చేందుకు కూటమి సర్కార్ ఏకసభ్య కమిషన్‌ను వేసింది. ఇప్పుడా కమిషన్ కూడా రిపోర్ట్ రెడీ చేసి..సర్కార్‌కు అందజేసేందుకు రెడీ అవుతోంది.ఇదిలా ఉండగా..లేటెస్ట్‌గా నెల్లూరు ఏసీబీ కోర్టు తీసుకున్న నిర్ణయం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. సిట్ వేసిన రెండు చార్జిషీట్లను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం..కేసు విచారణకు రెడీ అయింది. స్పెషల్ సిట్ ఫస్ట్ చార్జిషీట్‌లో 15 మంది, రెండో దాంట్లో 21 మందిని ..మొత్తం 36 మందిని సిట్ నిందితులుగా చేర్చింది. ఈ 36 మందిని నెల్లూరు ఏసీబీ కోర్టు విచారణకు పిలువనుంది.తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి వాడే నెయ్యి కోసం..కొందరు కావాలనే కక్కుర్తి పడి కల్తీ నెయ్యికు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారనే అలిగేషన్స్ ఉన్నాయి. అందిన కాడిక దోచుకునేందుకు..నెయ్యి క్వాలిటీ లేకపోయినా..క్వాలిటీ ఉన్నట్లు సర్టిఫికేట్ ఇచ్చి కల్తీ నెయ్యి సరఫరాకు గేట్లు తెరిచారన్న ఆరోపణలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే స్పెషల్ సిట్ పలు అంశాలను తాము దాఖలు చేసిన ఛార్జిషీట్లలో మెన్షన్ చేసింది. వాటి ఆధారంగా నెల్లూరు ఏసీబీ కోర్టు 36మంది నిందితులను విచారించేందుకు రెడీ అయింది.నెయ్యి కాంట్రాక్టు పొందిన కాంట్రాక్టర్లు, కొన్ని ప్రైవేటు డెయిరీలు, కొంతమంది టీటీడీ ఉద్యోగులు..కాసులకు ఆశపడి.. కుట్రపూరితంగా కల్తీ నెయ్యి సప్లై చేశారనేది సిట్ మెయిన్ అలిగేషన్. ఈ క్రమంలోనే మొత్తం 36 మందిని నిందితులుగా చేరుస్తూ రెండు ఛార్జిషీట్లు వేసింది. గతేడాది సెప్టెంబర్‌లోనే నెల్లూరు ఏసీబీ కోర్టులో సిట్ రెండో ఛార్జిషీట్ వేసినా..అత్యంత సున్నితమైన కేసు కావడంతో ఛార్జిషీట్లను ఇన్ డిటేయిల్డ్‌గా స్టడీ చేయడం కోసం కోర్టు దాదాపు 9 నెలల సమయం తీసుకుంది. ఎట్టకేలకు సిట్ అలిగేషన్స్‌ను పరిగణనలోకి తీసుకున్న కోర్టు..త్వరలోనే నిందితులను విచారణకు పిలువనుంది.మరోవైపు తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదంలో ఏపీ ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ విచారణను పూర్తి చేసింది. ఈ వ్యవహారంలో కీలక ఆధారాలు సేకరించిన కమిషన్, ఈ నెల 30న ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. ఫిబ్రవరి 20న ఏర్పాటైన ఈ ఏకసభ్య కమిషన్ తిరుమలలో పలుసార్లు పర్యటించింది. నెయ్యి కొనుగోలు విధానం, టెండర్ల ప్రక్రియ, నెయ్యి నాణ్యతను పరిశీలించింది. నెయ్యి సరఫరాలో జరిగిన లోపాలు, కల్తీకి కారణాలపై సమగ్రంగా దర్యాప్తు చేపట్టింది. ఈ విచారణలో భాగంగా ఎక్స్‌పర్ట్స్ కమిటీ సభ్యుడు విజయ్ భాస్కర్ వాంగ్మూలాన్ని కమిషన్ నమోదు చేసిందినెయ్యి సేకరణలో నిబంధనలు, ఉల్లంఘనలు అన్నింటిపై డిటేయిల్స్ సేకరించింది. దర్యాప్తులో తేలిన అంశాలను నివేదిక రూపంలో ఈ నెల 30న స్టేట్ గవర్నమెంట్ అందజేయనుంది. ఈ రిపోర్ట్ ఆధారంగా ప్రభుత్వం బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనన్నది ఉత్కంఠ రేపుతోంది. ఇదే టైమ్‌లో నెల్లూరు ఏసీబీ కోర్టు సిట్ నిందితులుగా చెప్పబడిన వారిని విచారించనుండటంతో కల్తీ నెయ్యి ఎపిసోడ్ మళ్లీ సరికొత్త అప్డేట్స్‌తో వార్తల్లో నిలిచే అవకాశం ఉంది.

# సొంత పార్టీ కార్యకర్తపై మండిపడ్డ ఎమ్మెల్యే

శింగనమల తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చిన టీడీపీ ఎమ్మెల్యే బండారు శ్రావణి కార్యకర్తను అరెస్ట్ చేయించారు. ఎమ్మెల్యే ను ప్రశ్నించినందుకు సదరు కార్యకర్తను పోలీసులు ఈడ్చి పారేసారు. సొంత పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా పోలీసుల చేత ఎమ్మెల్యే అరెస్ట్ చేయించారు. అనంతపురం జిల్లా, శింగనమల నియోజకవర్గంలోని కనంపల్లి గ్రామంలో తమ సమస్యలను విన్నవించుకునేందుకు వచ్చిన ఒక కుటుంబంపై ఎమ్మెల్యే బండారు శ్రావణి మండిపడ్డారు.

# ప్రజాభిప్రాయ సేకరణ స్టార్ట్...

గుంటూరు ,మే 2, 2029 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు ఇప్పటి నుంచే ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నుంచి ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభించారు.

ముఖ్యమంత్రిగా వివిధ సమావేశాలు, సభలకు హాజరవుతుంటారు చంద్రబాబు. ఈ సందర్భంగానే ఆ ప్రాంత నియోజకవర్గ ఎమ్మెల్యే పనితీరుపై ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకుంటానని చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం రోజున కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం పమిడిముక్కలలో చంద్రబాబు పర్యటించారు.వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు ప్రారంభించారు. అందులో భాగంగా ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యేలు, మంత్రుల పనితీరుపై ఎప్పటికప్పుడు అంతర్గత సర్వేల ద్వారా నివేదికలు తెప్పించుకుంటున్నారు చంద్రబాబు. పనితీరు సరిగా లేని ఎమ్మెల్యేలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ.. ప్రజల్లోకి మరింతగా వెళ్లాలని, ప్రజా క్షేత్రంలో ఉండాలంటూ సూచనలు, సలహాలు చేస్తున్నారు. ఎమ్మెల్యేలతో ముఖాముఖి సమావేశాలను కూడా నిర్వహించారు. అయితే ఎమ్మెల్యేల పనితీరుపై ఇక నుంచి నేరుగా ప్రజల నుంచే అభిప్రాయాలు తెలుసుకోవాలని భావిస్తున్నారు.వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాల కోసం సీఎం చంద్రబాబు నిత్యం ఏదో ఒక ప్రాంతంలో పర్యటిస్తూ ఉంటారు.

ఈ సందర్భంగా సమావేశాలు నిర్వహిస్తూ ఉంటారు. ఈ సమావేశాల సందర్భంగా ఆ ప్రాంత ఎమ్మెల్యేల పనితీరును ప్రజల నుంచి తెలుసుకోనున్నారు. ప్రజల నుంచి వచ్చే స్పందన ఆధారంగా ఎమ్మెల్యేలు పనితీరు మార్చుకోవాల్సి ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేస్తున్నారు.

పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనేందుకు గానూ చంద్రబాబు కృష్ణా జిల్లా పమిడిముక్కలలో పర్యటించారు. ఈ సందర్భంగానే ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ప్రతి సమావేశంలో ఆ ప్రాంత ఎమ్మెల్యే పనితీరు గురించి ప్రజలను అడుగుతానన్న చంద్రబాబు.. పనితీరు బాగోలేకపోతే ఇంకో ఛాన్స్ ఉండదని స్పష్టం చేశారు."ఎమ్మెల్యే పనితీరు గురించి ఈ రోజు నుంచి సమావేశాల్లోనే ప్రజలను అడుగుతా. మీరు చేతులెత్తకపోతే ఎమ్మెల్యే తన పనితీరు మార్చుకోవాలి. ఎమ్మెల్యేలు పనితీరును సరిదిద్దుకోకపోతే ప్రజల తరుపున ఉంటాను కానీ.. ఎమ్మెల్యేల తరుపున ఉండను. వారికి మళ్లీ ఛాన్స్ ఉండదు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామన్న చంద్రబాబు.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పింఛన్ల పంపిణీని బరువుగా కాకుండా బాధ్యతలా చూస్తున్నామన్న చంద్రబాబు.. ఇందుకోసం ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. గోదావరి పుష్కరాల లోపు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇదే సమయంలో విద్యుత్ ఛార్జీల పెంపుపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల వరకూ విద్యుత్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చారు. కర్నూలు, గుంటూరు, అచ్యుతాపురం, అమరావతి, తిరుపతి, శ్రీసిటీలో ఈఎస్ఐ ఆస్పత్రులు నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు

## 25 మంది శిశువులను విక్రయించిన అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు
## మురుగన్ గ్యాంగ్ కేసులో వెలుగులోకి కీలక అంశాలు




అహ్మదాబాద్ గత నెల 6వ తేదీన గుజరాత్ రాష్ట్రంలో కిడ్నాప్ అయిన దేవ్ అనే బాలుడు ఆచూకీ కోసం గాలిస్తూ, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన బోదాసు నాగరాజు అలియాస్ మురుగన్ అనే వ్యక్తి సాగిస్తున్న శిశు విక్రయాల దందాను పోలీసులు గుర్తించారు. నాగరాజుతో పాటు ఇప్పటికే 27 మందిని అరెస్టు చేసి విచారించగా, హైదరాబాద్లోని పలు ఐవీఎఫ్ కేంద్రాలు, ప్రైవేట్ ఆసుపత్రుల సహకారంతో దందా చేస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు. వేట్ ఆసుపత్రుల అండతో పిల్లలు కలిగే అవకాశాలు లేని తల్లిదండ్రులను టార్గెట్ చేసుకుని, ఇప్పటి వరకు ఒక్కో శిశువును రూ.5 లక్షల నుండి రూ.6 లక్షల వరకు విక్రయిస్తూ దాదాపు 25 మంది శిశువులను విక్రయించినట్లు గుర్తించారు గుజరాత్ పోలీసులు. ప్రస్తుతం నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

## రికార్డు స్థాయికి తెలంగాణ ఆదాయం
## ఏప్రిల్‌లో 35% వృద్ధి దూసుకుపోయిన జీఎస్టీ వసూళ్లు!




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. 2026 ఏప్రిల్ నెలలో రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ అత్యధిక వసూళ్లను నమోదు చేస్తూ చరిత్ర సృష్టించింది. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే జీఎస్టీ (ఉూ) వసూళ్లలో 35 శాతం భారీ వృద్ధి నమోదైనట్లు వాణిజ్య పన్నుల కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.జీఎస్టీ చరిత్రలోనే అత్యధికంరాష్ట్రానికి ఏప్రిల్ 2026లో ఏకంగా రూ. 4,621 కోట్ల జీఎస్టీ ఆదాయం వచ్చింది. గత ఏడాది ఇదే నెలలో ఈ మొత్తం రూ. 3,433 కోట్లుగా ఉండగా, ఇప్పుడు అదనంగా రూ. 1,188 కోట్లు వసూలైంది. జీఎస్టీ వ్యవస్థ అమలులోకి వచ్చినప్పటి నుండి ఒక నెలలో ఈ స్థాయిలో ఆదాయం రావడం ఇదే మొదటిసారి. వరుస విజయాలు: గత నాలుగు నెలలుగా తెలంగాణ జీఎస్టీ ఆదాయం స్థిరంగా రూ. 4,000 కోట్లకు పైగానే నమోదవుతోంది. మొత్తం ఆదాయం: జీఎస్టీతో పాటు పెట్రోల్, మద్యంపై వ్యాట్ (ఎం), వృత్తి పన్నులను కలుపుకుని మొత్తం రూ. 7,570 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి చేరింది. దేశంలోనే రెండో స్థానం: పన్ను వసూళ్ల వృద్ధి రేటులో కర్ణాటక తర్వాత తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచి తన ఆర్థిక సత్తాను చాటింది.

## తమిళనాడులో క్యాంప్ రాజకీయాలు షురూ...

చెన్నై, మే 2, (న్యూస్ పల్స్) తమిళనాడు ఎన్నికలపై పలు సంస్థల ఎగ్జిట్ పోల్స్ డీఎంకే వైపే మొగ్గు చూపాయి. అయితే, యాక్సిస్ మై ఇండియా సంస్థ మాత్రం వాటికి భిన్నంగా జోస్యం చెప్పింది. దళపతి విజయ్ పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే)కు విజయావకాశాలు ఉన్నాయని యాక్సిస్ మై ఇండియా అంచనా వేసింది. ఆ పార్టీ 98 నుంచి 120, డీఎంకే 92 నుంచి 110, అన్నాడీఎంకే 22 నుంచి 32 స్థానాల్లో గెలిచే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. దీంతో తమిళనాట దశాబ్దాలుగా వేళ్లూనుకుపోయిన ప్రధాన రాజకీయ పార్టీల్లో గుబులు మొదలైంది. ప్రభుత్వ ఏర్పాటుకు అసరమైన సాధారణ మెజారిటీ తమకు రాకుంటే ఏం చేయాలనే దానిపై డీఎంకే, అన్నాడీఎంకే కూటమిలు దృష్టి సారించాయి. ఎన్నికల్లో గెలిచిన తమ అభ్యర్థులను కాపాడుకోవడంతో పాటు గెలిచే ఇతర చిన్న పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులను తమవైపు తిప్పుకునే ప్లాన్‌లో ఆ రెండు కూటములు ఉన్నాయి.మరోవైపు, టీవీకే అధినేత విజయ్ జోసెఫ్ సైతం అప్రమత్తమయ్యారు. యాక్సిస్ మై ఇండియా డీఎంకే కన్నా టీవీకేకు ఎక్కువ స్థానాల్లో గెలిచే అవకాశాలు ఉన్నాయని అంచనా వేయడంతో తమ అభ్యర్థుల కాపాడుకోవడానికి ఇప్పటినుంచే ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టినట్టు తెలుస్తోంది. పనైయూర్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో టీవీకే అభ్యర్థులతో ఆయన గురువారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫలితాలు వెలువడిన వెంటనే నేరుగా హెడ్ ఆఫీసుకు రావాలని, ఇక్కడి నుంచే పరిస్థితిని సమీక్షిద్దామని ఆయన సూచించినట్టు సమాచారం.ఎడప్పాడిలో అన్నాడీఎంకేకు టీవీకే అభ్యర్థి అమ్ముడుపోవడంతో అక్కడ తమ పార్టీకి పోటీ చేసే అవకాశం రాలేదని విజయ్ గట్టిగా నమ్ముతున్నారు. యాక్సిస్ మై ఇండియా ఎగ్జిట్ పోల్స్ నిజమైతే ఇతర చిన్న పార్టీలు, ఇండిపెండెంట్ల మద్దతుతో ప్రభుత్వాన్ని సులువుగా ఏర్పాటు చేయవచ్చని విజయ్ భావిస్తున్నారు. మరి ఆయన ఆశలు ఏ మేరకు ఫలిస్తాయి? ఎగ్జిట్ పోల్స్ తల్లకిందులవుతాయా? అనేది మే 4వ తేదీన తేలిపోనుందిఇదే సమయంలో అన్నాడీఎంకే నాయకత్వంలోని ఎన్డీయే కూడా డీఎంకేకు సాధారణ మెజార్టీ రాకుంటే విజయ్ మద్దతు తాము దక్కించుకోవాలని వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం. ఎంకే స్టాలిన్, డీఎంకేలపై తీవ్రస్థాయిలో విజయ్ విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఆయనను తమవైపు తిప్పుకోవడానికి ఆ కూటమి ప్రయత్నాలు ప్రారంభించినట్టు తెలుస్తోంది. సీఎం అభ్యర్థిని తానేనని, టీవీకే ప్రభుత్వం ఏర్పడాలని విజయ్ గతంలో పదే పదే ఉద్ఘాటించారు. ఈ నేపథ్యంలో ఆయన డిమాండ్లకు అంగీకరించి, డిప్యూటీ సీఎం పదవి సహా క్యాబినెట్‌లో కీలక మంత్రిత్వ శాఖలను తీసుకుని టీవీకేతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బలంగా భావిస్తోంది.

# విజన్ - 2047.. ప్రభుత్వం ముందు పలు సవాళ్లు..!

**ప్రతి విత్తనాన్ని ట్రాక్ చేసే డిజిటల్ వ్యవస్థ రావాలి..!**
**నకిలీ విత్తనాల కేసుల్లో విచారణ వేగవంతంగా జరగాలి..**
**!రైతుల అవగాహన పెరగాలి..!**
**పరిశోధన సంస్థలు, పరిశ్రమలు, రైతుల మధ్య సమన్వయం పెరగాలి..!**

వాతావరణ మార్పులకు తట్టుకునే విత్తనాభివృద్ధి అవసరం..!నాణ్యత, పారదర్శకత, నమ్మకం కీలకం..!రైతు చేతిలో నాణ్యమైన విత్తనం ఉంటేనే పంట బాగుంటుంది..!పంట బాగుంటేనే రైతు బాగుంటాడు..!రైతు బాగుంటేనే రాష్ట్ర భవిష్యత్తు బలపడుతుంది..!

విజన్ 2047 కేవలం లక్ష్యం కాదు.. రాష్ట్ర భవిష్యత్తుపై సామూహిక బాధ్యత..!

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగాలనుకుంటున్న ఈ దశలో 'విజన్ 2047' ఒక సాధారణ ప్రభుత్వ ప్రణాళిక కాదు..ఇది భవిష్యత్తు తెలంగాణకు రూపకల్పన. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ల నాటికి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టే లక్ష్యంతో రూపొందిన ఈ విజన్‌లో వ్యవసాయ రంగానికి, ముఖ్యంగా విత్తన రంగానికి కీలక స్థానం ఉంది. ఇప్పటికే సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా పేరు తెచ్చుకున్న తెలంగాణను గ్లోబల్ సీడ్ క్యాపిటల్ గా తీర్చిదిద్దాలనే సంకల్పం గొప్పదైనప్పటికీ, ఆ లక్ష్యానికి వెళ్లే మార్గం అంత సులభం కాదు. అవకాశాలు ఎంత ఉన్నాయో, అంతే స్థాయిలో సవాళ్లు కూడా ముందున్నాయి.రాష్ట్ర ఏర్పాటు తర్వాత అప్పటి టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) ప్రభుత్వం విత్తన రంగానికి బలమైన పునాది వేసింది. తెలంగాణ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, నిల్వ, పంపిణీ వ్యవస్థను క్రమబద్ధీకరించింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనల ద్వారా కొత్త విత్తన రకాల అభివృద్ధి, వాతావరణ మార్పులకు తట్టుకునే హైబ్రిడ్ల రూపకల్పనలో కీలక పాత్ర పోషించింది. రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు రైతులకు ఆర్థిక భరోసా ఇచ్చి, నాణ్యమైన విత్తనాల వినియోగాన్ని ప్రోత్సహించాయి. సబ్సిడీ విత్తనాల పంపిణీ, సీడ్ హబ్‌ల ఏర్పాటు వంటి చర్యలు రైతులను ఉత్పత్తిదారులుగా మార్చి ఆదాయం పెంచాయి. ఈ సమగ్ర చర్యల ఫలితంగా తెలంగాణ దేశంలో విత్తన ఉత్పత్తిలో ముందుకు దూసుకెళ్తోంది.

నకిలీ విత్తనాల పెను సమస్య..!

అయితే ఈ విజయ గాథకు మరో వైపు కూడా ఉంది.. నకిలీ విత్తనాల పెను సమస్య. ప్రపంచానికి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేస్తున్న రాష్ట్రంలోనే స్థానిక రైతులు నకిలీ విత్తనాల వల్ల నష్టపోవడం ఒక పెద్ద విషాదం. ప్రతి ఏడాది పంటలు విఫలమవడం, రైతులు అప్పుల పాలవడం, నమ్మకం కోల్పోవడం వంటి పరిణామాలు ఈ సమస్య తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. 2025 అక్టోబర్ వరకు వందల క్వింటాళ్ల నకిలీ విత్తనాలు సీజ్ చేయడం, 120కి పైగా కేసుల నమోదు, 150 మందికి పైగా అరెస్టులు చేయడం.. దీన్ని బట్టి సమస్య ఎంత లోతుగా ఉందో మనకు అర్థమవుతుంది.నివారణా చర్యల దిశగా..ప్రస్తుతం రాబోయే ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే ×ప్రివెంటివ్ యాక్షన్' దిశగా ప్రభుత్వం కదులుతోంది. క్షేత్రస్థాయిలో టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేసి సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచడం, విత్తన దుకాణాలు, గోదాములపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం, అనుమానాస్పద విత్తనాలను ల్యాబ్‌లకు పంపించి పరీక్షించడం వంటి చర్యలు చేపట్టేందుకు సిద్ధమైంది. ముఖ్యంగా పత్తి, మిరప, సోయాబీన్ విత్తనాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. లూజు విత్తనాల విక్రయాలపై కఠినంగా నిషేధం విధించడం కూడా ఒక కీలక చర్య.ప్రత్యేక సీడ్ బిల్లుకు కసరత్తు..దేశస్థాయిలో చట్టపరంగా కూడా కట్టుదిట్టమైన మార్పులు జరుగుతున్నాయి. కేంద్రం తీసుకొచ్చిన 'సీడ్ బిల్- 2025' ద్వారా ప్రతి విత్తనానికి తప్పనిసరి నమోదు, ఖీఖీ కోడ్ ఆధారిత ట్రేసబిలిటీ, భారీ జరిమానాలు, జైలు శిక్షలు వంటి నిబంధనలు అమల్లోకి వస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రత్యేక సీడ్ చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. లైసెన్స్ ఉన్న కంపెనీలకే అనుమతి, ఫార్మర్-కంపెనీ ఒప్పందాలు తప్పనిసరి చేయడం, దళారుల వ్యవస్థను తగ్గించడం వంటి కీలక చర్యలు తీసుకుంటోంది.అయితే చట్టాలు ఎంత కఠినంగా ఉన్నా, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులు మాత్రం ఇంకా ఆందోళనకరంగానే ఉన్నాయి. మార్కెట్‌లో లూజు విత్తనాల విక్రయాలు కొనసాగుతున్నాయి. ఎమ్మార్పీ కంటే రెట్టింపు ధరలకు విత్తనాలు అమ్మడం, బిల్లుల్లో తక్కువ ధర చూపించడం, రైతులను షరతులతో బంధించడం వంటి అక్రమాలు జరుగుతున్నాయి. సరిహద్దు ప్రాంతాల నుంచి చౌక విత్తనాలు తెచ్చి విక్రయించడం, కొన్నిచోట్ల అధికారుల తనిఖీలు లేకపోవడం సమస్యను మరింత తీవ్రమయ్యేలా చేస్తున్నాయి. అంటే సమస్య కేవలం చట్టాల లోపం కాదు.. చట్టాన్ని కఠినంగా అమలు చేయలేక పోవడం ఉంది.

చర్యలు వేగవంతం..

ఇక ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని చర్యలు వేగవంతం చేసింది. ప్రత్యేక డ్రైవ్‌లు, కంట్రోల్ రూమ్‌లు, రైతుల ఫిర్యాదులకు తక్షణమే స్పందించడం, లైసెన్స్ రద్దు, క్రిమినల్ కేసులు వంటి చర్యలు కొనసాగుతున్నాయి. అవగాహన కార్యక్రమాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలను గుర్తించే మార్గాలను తెలియజేయడం జరుగుతోంది. అయినప్పటికీ, దళారుల ప్రభావం పూర్తిగా తగ్గకపోవడం ఒక పెద్ద సవాలు.విజన్ - 2047 లక్ష్యం మాత్రమే కాదు....'గ్లోబల్ సీడ్ క్యాపిటల్' లక్ష్యం సాధించాలంటే తెలంగాణ ముందుగా తన అంతర్గత వ్యవస్థను బలోపేతం చేయాలి. నాణ్యత నియంత్రణలో రాజీ పడకూడదు. ప్రతి విత్తనాన్ని ట్రాక్ చేసే డిజిటల్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అమలు చేయాలి. నకిలీ విత్తనాల కేసుల్లో వేగవంతమైన న్యాయ ప్రక్రియ ఉండాలి. రైతుల అవగాహన పెరగాలి. పరిశోధన సంస్థలు, పరిశ్రమలు, రైతుల మధ్య సమన్వయం పెరగాలి. వాతావరణ మార్పులకు తట్టుకునే విత్తనాల అభివృద్ధి కూడా అత్యవసరం. ఏది ఏమైనప్పటికీ తెలంగాణ 'సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా'గా ఎదగడం ఒక గొప్ప విజయమే. కానీ 'గ్లోబల్ సీడ్ క్యాపిటల్'గా మారాలంటే నాణ్యత, పారదర్శకత, నమ్మకం అనే మూడు సూత్రాలను కచ్చితంగా పాటించాలి. రైతు చేతిలో నాణ్యమైన విత్తనం ఉంటేనే పంట బాగుంటుంది, పంట బాగుంటేనే రైతు బాగుంటాడు.. రైతు బాగుంటేనే రాష్ట్ర భవిష్యత్తు బలపడుతుంది. అందుకే విజన్ 2047 ఒక లక్ష్యం మాత్రమే కాదు..అది తెలంగాణ భవిష్యత్తుపై ఒక సామూహిక బాధ్యత. ప్రభుత్వం, రైతులు, పరిశోధన సంస్థలు అన్నీ కలిసి పనిచేసినప్పుడే ఈ లక్ష్యం సాకారం అవుతుంది

## తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)లోకి మాజీ మంత్రి బోడ జనార్దన్



టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో భేటీత్వరలోనే అనుచరులతో కలిసి పార్టీలో చేరనున్న మాజీ మంత్రిహైదరాబాద్ :మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు బోడ జనార్దన్ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) లో చేరనున్నారు. శుక్రవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలోనే తన అనుచరులతో కలిసి టీఆర్ఎస్ లో చేరుతానని తెలిపారు. సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో టీఆర్ఎస్ ను బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. బోడ జనార్దన్ ప్రస్తుత మంచిర్యాల జిల్లా చెన్నూరు శాసన సభ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్ టీ రామారావు ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేశారు.

# అమెరికా, ఇరాన్ యుద్ధం ముగిసినట్టేనా

వాషింగ్టన్, మే 2, (న్యూస్ పల్స్)ఇరాన్-అమెరికా యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌తో యుద్ధం ముగిసినట్టు ప్రకటించారు. ఈ మేరకు ఆయన అమెరికా చట్టసభ సభ్యులకు శుక్రవారం ఒక లేఖ ద్వారా సమాచారాన్ని పంపారు. యుద్ధాన్ని కొనసాగించడానికి కాంగ్రెస్ అనుమతి తప్పనిసరి అనే వివాదానికి స్వస్తి పలకడమే ఈ ప్రకటన వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని నివేదికలు రాసుకొచ్చాయి.అమెరికా చట్టాల ప్రకారం.. కాంగ్రెస్ ఆమోదం లేకుండా సైనిక చర్యలు చేపట్టినప్పుడు, 60 రోజుల గడువు లోపు ఆ ఆపరేషన్లను నిలిపివేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌తో యుద్ధం ప్రారంభించి 60 రోజులు ముగుస్తుండడంతో వైట్ హౌస్ ఒక వినూత్న చట్టపరమైన వాదనను తెరపైకి తెచ్చింది. ఇరాన్‌తో కాల్పుల విరమణ కుదిరినందున, యుద్ధం ముగిసినట్లేనని, కాబట్టి ఆ 60 రోజుల నిబంధన ఇక వర్తించదని ట్రంప్ ప్రభుత్వం పేర్కొంది.అమెరికా-ఇరాన్ మధ్య ఏప్రిల్ 7నే కాల్పుల విరమణ ఒప్పందాలు జరిగాయని.. అప్పటి నుంచి రెండు దేశాల మధ్య ఎలాంటి కాల్పులు జరగలేదని ట్రంప్ తెలిపారు. అందుకే ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఈ ఘర్షణలు ఇప్పుడు ముగిశాయని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. అయితే, యుద్ధం ముగిసిందని చెబుతున్నప్పటికీ స్ట్రెట్ ఆఫ్ హర్మూజ్ వద్ద అమెరికా సైనిక దిగ్బంధనం ఇంకా కొనసాగుతూనే ఉన్నట్టు తెలుస్తోంది.

# పెట్రోభారం తప్పదా

ముంబై, మే 2, మొన్ననే కదా కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శి విలేకర్ల ముందుకు వచ్చి.. ఎట్టి పరిస్థితుల్లో ఇండియాలో ధరలు పెంచేది లేదు అని చెప్పింది.. ఆమె అలా చెప్పిందో లేదో.. ఇప్పుడు జాతీయ మీడియాలో వార్తలు వచ్చేస్తున్నాయి. వాటి సారాంశం ఏంటంటే.. దేశంలో పెట్రోల్ ధరలు పెరుగుతాయట. పెట్రోల్ మీద, డీజిల్ మీద లీటర్ కు నాలుగు నుంచి ఐదు రూపాయలు పెరిగే అవకాశం ఉందని ఇండియా టుడే లో ఒక వార్త కథనం ప్రసారం అయింది. ఇవి మాత్రమే కాదు ఇంట్లో వాడే గ్యాస్ సిలిండర్ ధర ఏకంగా 50 రూపాయల వరకు పెరిగే అవకాశం ఉందట. త్వరలో దీనిపై కేంద్రం ఒక కీలకపాటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్, 5 కిలోల ఎల్పీజీ సిలిండర్లు, జెట్ ఫ్యూయల్ ధరలు విపరీతంగా పెరిగాయి. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో ధరల భారం తప్పదని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే విమర్శలు మొదలుపెట్టింది. కాంగ్రెస్ పార్టీ చెప్పినట్టుగానే కేంద్రం ధరలు పెంచుతోందని ఇండియా టుడే లో ఓ వార్త కథనం ప్రసారమైంది. ఇప్పటికే మధ్య ఆసియాలో యుద్ధం వల్ల దేశ అవసరాలకు సరిపడా క్రూడ్ ఆయిల్ రావడం లేదు. క్రూడ్ ఆయిల్ రవాణా కోసం అనేక రకాలుగా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దీంతో చమురు సరఫరా విషయంలో కంపెనీలు ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర ఏకంగా 110 డాలర్లను మించిపోయింది. ఫలితంగా దేశీయ ఆయిల్ కంపెనీలకు విపరీతంగా నష్టం వస్తోంది. అందువల్లే ధరల పెంపు అనివార్యమని ఇండియా టుడే తన కథనంలో స్పష్టం చేసింది. పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగితే ఆ ప్రభావం అన్ని వాటి మీద ఉంటుంది. ఇప్పటికీ కమర్షియల్ గ్యాస్ ధర విపరీతంగా పెరిగింది. పెట్రోల్ ఆధారిత ఉత్పత్తుల ధర కూడా విపరీతంగా పెరిగింది. దీంతో ధరల స్థాయి మరింత పెరిగింది. ఫలితంగా సామాన్యుడు బతకలేని పరిస్థితి ఏర్పడింది. ఈ ధరల స్థాయి ఇదే విధంగా ఉంటే పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉంది. ఇటీవల నాలుగు రాష్ట్రాలు, ఓ కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికలు జరిగాయి కాబట్టి కేంద్రం ధరలు పెంచలేదు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా ప్రస్తావించింది. ఎన్నికలు ముగిసిన తర్వాత.. ఫలితాలు వచ్చిన తర్వాత కచ్చితంగా ధరలు పెరుగుతాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆరోపించినట్టుగానే కేంద్రం ధరలు పెంచుతుండడం విశేషం. ఇండియా టుడే తన కథనంలో ప్రభుత్వ వర్గాలను ప్రస్తావిస్తూ స్టోరీ పబ్లిష్ చేసింది. బహుశా మరికొద్ది రోజుల్లో దేశంలో చమురు ధరలు పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

# పాన్ ఇండియా పొలిటికల్ స్టార్...

హైదరాబాద్, మే 2, ఒకప్పుడు రాజకీయాలు మెరుగ్గా ఉండేవి. నేతలు మెజారిటీ శాతం ప్రజాసేవ చేసేవారు. కొంత శాతం మాత్రమే సంపాదించుకోవడానికి తమ పదవిని ఉపయోగించుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. రాజకీయాలు అంటే పూర్తిగా కమర్షియల్ గా మారిపోయాయి. భారీగా డబ్బును ఇన్వెస్ట్ చేయడం.. ఆ తర్వాత వాటి నుంచి ప్రాఫిట్ ఆశించడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారిపోయింది. రాజకీయాలలో ఒకప్పుడు సామాన్య నేపథ్యం ఉన్న వాళ్ళు మాత్రమే ఉండేవారు. కానీ ఆ తర్వాత వ్యాపారులు కూడా ఇందులోకి ప్రవేశించడం మొదలుపెట్టారు. ఒక రకంగా రాజకీయాలు మొత్తం కార్పొరేట్ మయం కావడానికి ఇటువంటి వ్యాపారవేత్తలే కారణం. వ్యాపారవేత్తలు పార్టీలకు భారీగా ఫండ్ ఇవ్వడం.. తమ వ్యాపారాన్ని మరింత లాభసాటిగా చేసుకోవడం మొదలుపెట్టారు.. దీంతో రాజకీయ పార్టీలు వ్యాపారవేత్తలు లేకుండా కొనసాగే పరిస్థితి లేకుండా పోయింది. తెలుగులో రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్న వ్యాపారవేత్తలు రోజురోజుకు పెరిగిపోతున్నారు. ఇందులో కొంతమంది వ్యాపారవేత్తలు ఉన్నతమైన పదవులను అనుభవిస్తున్నారు. అటువంటి వారిలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ముందు వరసలో ఉంటారు. 2014 పార్లమెంటు ఎన్నికల్లో ఆయన టిడిపి నుంచి ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత గులాబీ కండువా కప్పుకున్నారు. 2018లో జరిగిన ఎన్నికల్లో మేడ్చల్ స్థానం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. వాస్తవానికి మల్లారెడ్డి కంటే సీనియర్ నాయకులు చాలామంది ఉన్నప్పటికీ కెసిఆర్ ఆయనకు మంత్రి పదవి ఇచ్చారంటే.. మల్లారెడ్డికి ఉన్న పరపతి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. సాధారణంగా మల్లారెడ్డి వ్యాపారవేత్త. ఆయనకు లెక్కకు మిక్కిలి విద్యాసంస్థలు ఉన్నాయి. అందులో కొన్ని నిర్మాణాలు అక్రమంగా చేపట్టారని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో మల్లారెడ్డి నిర్మించిన అక్రమ నిర్మాణాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొంతలో కొంత పడగొట్టగలిగింది. రేవంత్ రెడ్డి మీద గతంలో మల్లారెడ్డి అనేక విమర్శలు చేశారు. తొడకొట్టి సవాల్ కూడా చేశారు.. ఈ నేపథ్యంలో తన ఆస్తులను కాపాడుకోవడానికి మల్లారెడ్డి బిజెపి లోకి వెళ్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. ఇటీవల తన కోడలు ప్రీతి రెడ్డితో కలిసి ఆయన ప్రధానమంత్రిని కలిశారు. దీంతో తెలంగాణ రాజకీయాలలో కలకలం నెలకొంది. ఇటీవల కాలంలో గులాబీ పార్టీలోకి కాంగ్రెస్ నేతలు చేరుతున్నారు. ఆ పరిణామాన్ని గులాబీ పార్టీ గొప్పగా చెప్పుకుంటున్నది. కానీ మల్లారెడ్డి ఏగంగా బిజెపిలో చేరుతున్నారనే వస్తున్న వార్తలు గులాబీ క్యాంపులో కలకలం రేపుతున్నాయి. మల్లారెడ్డి కోడలు ఆమధ్య బండి సంజయ్ ని కలిశారు. చాలాసేపు మాట్లాడారు. దీనిపై రకరకాల ఊహాగానాలు వచ్చినప్పటికీ.. వారిద్దరూ కేవలం బోనాల పండుగ సందర్భంగా కలిసారని అందరూ అనుకున్నారు. మల్లారెడ్డి బిజెపిలో చేరుతున్నారనే విషయం తెలిసిన నేపథ్యంలో కెసిఆర్ ఇటీవల జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. గోడ మీది పిల్లి లాంటి నాయకులు వెళ్లిపోవడం మంచిదని మొహమాటం లేకుండా చెప్పారు. ఆ ప్రకారం చూసుకుంటే మల్లారెడ్డి వెళ్లిపోవడం ఖాయమని తెలుస్తోంది. మల్లారెడ్డి ఇప్పుడు పొలిటికల్ గా చాలా ఎత్తుకు ఎదిగారు.. ఇలాంటి క్రమంలో కేసీఆర్ హెచ్చరికలను మల్లారెడ్డి పట్టించుకుంటారా? అనే ప్రశ్నకు ఇప్పుడు సమాధానం లభించాల్సి ఉంది.

# టీచర్లు... మీరు సూపర్...

## సోషల్ మీడియాలో ప్రశంసలు

కరీంనగర్, మే 2 గొప్పగా సౌకర్యాలు కల్పించినప్పటికీ.. ఉచితంగానే అన్ని ఇస్తున్నప్పటికీ చాలామంది ప్రభుత్వ పాఠశాలలో చదవడానికి ఆసక్తిని చూపించడం లేదు.. వేలకు వేలు పెట్టి ప్రైవేట్ పాఠశాలల్లో చదవడానికి మాత్రమే ఇష్టపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో సక్రమంగా బోధించరని.. ఉపాధ్యాయులలో జవాబుదారితనం ఉండదని.. దీనివల్ల తమ పిల్లల భవిష్యత్తు ఆగమవుతుందని చాలామంది తల్లిదండ్రులు ఆలోచిస్తారు. అందువల్లే తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు కాకుండా.. ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తుంటారు. కొంతకాలంగా ప్రభుత్వం పాఠశాలల మీద ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఫలితాలు, డ్రాప్ అవుట్ల మీద ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నది. ఫలితాలు సరిగ్గా రాకపోతే ఉపాధ్యాయులకు నోటీసులు పంపిస్తున్నది. వారి నుంచి వివరణ కూడా కోరుతున్నది. డ్రాప్ అవుట్లు అధికంగా ఉంటే ఆ పాఠశాలలను తొలగించి.. అక్కడ విద్యార్థులను సమీప పాఠశాలల్లో చేర్పిస్తున్నది. ఇది ఒక రకంగా ఉపాధ్యాయులకు ఇబ్బందికరమైన పరిణామం.. విధులు నిర్వహిస్తున్న పాఠశాల మూసివేతకు గురైతే.. ఉపాధ్యాయులకు దూరం వెళ్లాల్సి ఉంటుంది. అది ఒక రకంగా వారికి ప్రయాస. అందువల్లే డ్రాప్ అవుట్లను తగ్గించడానికి.. ఫలితాలను పెంచడానికి ఉపాధ్యాయులు కష్టపడుతున్నారు. కాకపోతే ఈ స్టోరీలో ఉపాధ్యాయులు చూపించిన ప్రయత్నం పూర్తి విభిన్నం.. పైగా 10 ఫలితాలు విడుదలైన తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పెద్దపల్లి పరిధిలోని ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామం. ఇక్కడ ప్రభుత్వ పాఠశాల ఉంది. టెన్త్ వరకు ఉన్నప్పటికీ.. విద్యార్థులు అంతగా చేరలేదు. ఒకే ఒక విద్యార్థి ఇక్కడ టెన్త్ చదువుతున్నాడు. అతడు కూడా సక్రమంగా పాఠశాలకు రావడం లేదు. ఆ విద్యార్థి పేరు గుంటి మధు. అతడు ఎంతకీ పాఠశాలకు రాకపోవడంతో ఉపాధ్యాయుల్లో భయం పట్టుకుంది. ఒకవేళ అతడు గనక ఫెయిల్ అయితే పరిస్థితి తారు మారవుతుంది.. అందువల్లే ఉపాధ్యాయులే నడుం బిగించారు. విద్యార్థికి బదులుగా వారే పాఠశాల నుంచి అతని ఇంటికి వెళ్లారు. ప్రతిరోజు పాటలు చెప్పడం మొదలుపెట్టారు.. పట్టువదలని విక్రమార్కుల మాదిరిగా అతడిని పాస్ చేయించారు.. మధు 429 మార్కులతో పదో తరగతి పాస్ అయ్యాడు. అతడు పాస్ కావడంతో జీరో పర్సెంట్ రాలేదని ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. 10 ఫలితాలను ఈసారి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రముఖంగా తీసుకుంది..


ఫలితాల సాధనలో విఫలమైన ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అందువల్లే మల్లాపూర్ పాఠశాలలో ఉపాధ్యాయులు నేరుగా విద్యార్థికి ఇంటికి వెళ్లారు. అతనికి పాఠాలు చెప్పి పాస్ చేయించారు.. అతడు పదవ తరగతి పాస్ కావడంతో ఉపాధ్యాయులకు ఉపశమనం లభించింది. లేకుంటే పరిస్థితి మరో విధంగా ఉండేది.

# నెలకు 3 వేల ఇళ్లే అమ్మకం

## పడకేసిన అమ్మకాలు

హైదరాబాద్, మే 2, హైదరాబాద్ లో ఇళ్ల అమ్మకాలు గణనీయంగా పడిపోయాయి. నైట్ ఫ్రాంక్ ఇండియా ఈ మేరకు నివేదికలో తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే ఈ మూడు నెలల కాలంలో ఇళ్ల ధరల్లో తొమ్మిది శాతం పెరుగుదల ఉంది. ఈ మూడు నెలల్లో కేవలం 9,975 ఇళ్లను మాత్రమే విక్రయించారని నివేదికలు స్పష్టం చేశాయి. పశ్చిమాసియాలో యుద్ధం ప్రభావంతో పాటు సాఫ్ట్ వేర్ రంగంలో నెలకొన్న ఒడిదుడుకులు ఇళ్ల కొనుగోళ్లు తగ్గడానికి కారణమని ప్రధానమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గతంలో ఎక్కువగా సాఫ్ట్ వేర్ రంగం బలంగా ఉన్నప్పుడు అధికంగా ఇళ్ల విక్రయాలు జరిగేవి. కానీ ఇటీవల ఏఐ ఎఫెక్ట్ తో అనేక కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఉద్యోగంలో భద్రత లేని కారణంగా సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు అత్యధిక ధరను పెట్టి ఇళ్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపడం లేదు. బ్యాంకు లోన్ తీసుకుని ఇంటిని కొనుగోలు చేసినప్పటికీ ఒకవేళ ఉద్యోగం ప్రమాదంలో పడితే అప్పుల భారం ముప్పుగా మారుతుందని అంచనాతో ఇళ్ల కొనుగోలుకు అనాసక్తిని చూపుతున్నారు. హైదరాబాద్ లో అనేక చోట్ల యాభై లక్షల నుంచి అరవై లక్షల రూపాయలకే డబుల్ బెడ్ రూం ఫ్లాట్లు ఇస్తామంటూ పెద్దయెత్తున బిల్డర్లు సోషల్ మీడియా ద్వారానూ, వివిధ సామాజికమాధ్యమాల ద్వారా ప్రచారం చేసుకుంటున్నారు. అనేక రాయితీలు కూడా కల్పిస్తున్నారు. జీఎస్టీ మినహాయింపు కూడా ఉంటుందని, మాడ్యులర్ కిచెన్, వుడ్ వర్క్ ఫ్రీగా చేస్తామని ఆఫర్లు ఇస్తున్నారంటే హైదరాబాద్ లో ఇళ్ల అమ్మకాలు పడిపోయాయని తెలుస్తోంది. మరొకవైపు హైడ్రా దూకుడుతో అన్ని రకాలుగా బఫర్ జోన్ లో ఆ ప్రాంతం ఉందా? లేదా? అని తెలుసుకోవడం కూడా కష్టంగా మారి కొనుగోలుకు ఎవరూ ఇష్టపడటం లేదన్నది మరొక వాదన. మొత్తం మీద హైదరాబాద్ లో ఇళ్ల ధరలు తక్కువకే ఇస్తామన్నా కొనుగోలు చేసే వారు మాత్రం లేరు.

# కేసీఆర్ సర్జికల్ స్ట్రైక్....




హైదరాబాద్, మే 2, కొత్తగా చెప్పాల్సిన పనిలేదు.. కెసిఆర్ ఫామ్ హౌస్ లో ఉన్నా.. ప్రగతిభవన్ లో ఉన్నా.. ఆయన దృష్టి మొత్తం రాజకీయాలు చుట్టూ తిరుగుతుంది. ఆయన ఆలోచన మొత్తం అధికారాన్ని సాధించడం లేదా సుస్థిరం చేసుకోవడం అయిపోగానే సాగుతుంది. కెసిఆర్ గురించి తెలిసినవారు.. కెసిఆర్ గురించి ఎరుకైన వారు నిత్యం చెప్పే మాటలు ఇవే. కెసిఆర్ రాజకీయ దురంధరుడు. తెలంగాణ రాజకీయాలలో తలపండినవాడు. అనేక ఆటుపోట్లు ఎదుర్కొని నిలబడినవాడు.. అన్నిటికంటే ముఖ్యంగా హేళన చేసిన వారి ముందు తల ఎగరేసి సవాల్ చేసినవాడు.. కొన్ని సందర్భాలలో ఆయన అంచనాలు తప్పవచ్చు. కానీ మెజారిటీ సందర్భాలలో ఆయన అంచనాలు ఏమాత్రం తప్పలేదు. కెసిఆర్ ఇప్పుడు ఒక రకమైన సంధి దశను ఎదుర్కొంటున్నారు. బహుశా ఆయన రాజకీయ జీవితంలో ఏనాడు కూడా ఇలాంటి స్థితిని ఎదుర్కొని ఉండకపోవచ్చు. అంతటి తెలంగాణ ఉద్యమంలో కూడా కేసీఆర్ ఒత్తిడి ఎదుర్కొన్నప్పటికీ.. బలంగా నిలబడ్డారు. స్థిరంగా అడుగులు వేశారు. ఉద్యమాన్ని బలోపేతం చేసే దిశగా కార్యచరణ రూపొందించారు. అందువల్లే ఆయనను ఇప్పటికీ తెలంగాణ ప్రజలు నమ్ముతుంటారు. ఆయన మాటలను వింటారు కేసీఆర్ కుటుంబంలో పరిస్థితి ఏమాత్రం బాగోలేదు. ముఖ్యంగా కన్న కూతురు కేసీఆర్ వ్యవహార శైలిని ప్రశ్నిస్తున్నారు. కెసిఆర్ నాయకత్వాన్ని ఎదిరించారు. కెసిఆర్ పరిపాలన కాలంలో జరిగిన లోపాలను ఎత్తిచూపుతున్నారు. సహజంగానే ప్రశ్నించే స్వభావాన్ని కెసిఆర్ తట్టుకోలేరు. అందువల్లే తనకు వ్యతిరేకంగా మాట్లాడిన ఎవరిని కూడా పార్టీలో ఉంచుకోలేదు. చివరికి కన్న కూతురిని సైతం బయటికి పంపించారు కేసీఆర్. ఇటీవల కాలంలో కేసీఆర్ ను రేవంత్ కూడా విమర్శించని స్థాయిలో కవిత విమర్శిస్తోంది. ఏకంగా కేసీఆర్ ను ఉద్దేశించి మరమనిషి అని వ్యాఖ్యానించింది. మన మనిషి కాదని ఓపెన్ గానే చెప్పేసింది. కెసిఆర్ చుట్టూ పందికొక్కులు ఉన్నాయని.. తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. నిజంగా కేసీఆర్ గురించి ఈ స్థాయిలో మాట్లాడటం.. అది కూడా కవిత మాట్లాడటం గులాబీ పార్టీ శ్రేణులకు ఏమాత్రం రుచించడం లేదు. అటు కవిత చేస్తున్న విమర్శలు.. పార్టీకి ఎదురవుతున్న వరుస ఓటములు.. ఇవన్నీ కూడా కేసీఆర్ ను ఆలోచింపజేశాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అందువల్లే ఆయన మునుపటి స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తున్నారు. అందువల్లే ఇటీవల జరిగిన సమావేశంలో పార్టీకి సంబంధించిన రాష్ట్రస్థాయి కమిటీ మినహా.. మిగతా అన్నింటిని రద్దు చేశారు. పార్టీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చే బాధ్యతను కేటీఆర్ కు అప్పగించారు. అదే కాదు గోడమీద పిల్లి లాగా వ్యవహరిస్తున్న నాయకులను బయటకు వెళ్లిపోవాలని హెచ్చరించారు. పార్టీలో ఉంటూ.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారందరిని వెళ్లిపోవాలని మొహమాటం లేకుండా చెప్పేశారు. అంతేకాదు సోషల్ మీడియాలో మాత్రమే యాక్టివ్గా ఉంటూ.. ప్రజా క్షేత్రంలో అంతగా కనిపించని నాయకులకు ఈసారి టికెట్లు ఇచ్చేది లేదని కెసిఆర్ స్పష్టం చేశారు. "ముఖం చూసి టికెట్లు ఇచ్చేది ఉండదు. ప్రజాక్షేత్రంలో ఎవరైతే మెరుగ్గా పనిచేస్తారో వారికి మాత్రమే టికెట్లు ఇస్తాం. సిఫారసులతో వచ్చినప్పటికీ కూడా అవకాశం ఉండదు. సోషల్ మీడియాలో హంగామా చేసే వారికి పార్టీ టికెట్లు ఇచ్చేది ఉండదని" కెసిఆర్ స్పష్టం చేశారు. ఇటీవల మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిశారు. ఆ వ్యవహారం కాస్త మీడియాలో విపరీతమైన చర్చకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఆ తరహ నాయకులు పార్టీలో ఉండడం కంటే వెళ్లిపోవడం మంచిదని కెసిఆర్ నేరుగానే చెప్పేశారు.. ఈ ప్రకారం ఆ తరహా నేతలకు తన పార్టీలో చోటు లేదని.. ఒకవేళ ఉన్నా.. అటువంటి వారికి టికెట్లు ఇచ్చేది లేదని కెసిఆర్ స్పష్టం చేశారు.. అయితే సోషల్ మీడియాలో హంగామా చేస్తున్న నేతల మీద కేసీఆర్ గట్టిగానే ఫోకస్ పెట్టినట్టు తెలుస్తుంది.. ఎందుకంటే సోషల్ మీడియాలో హంగామా చేశారు నాయకులు ప్రజలకు దూరంగా ఉంటున్నారు. అటువంటి వారికి టికెట్లు ఇచ్చి ఓడిపోవడం కంటే.. ఇవ్వకపోవడమే ఉత్తమం అన్నట్టుగా కెసిఆర్ వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. కేటీఆర్ కు దగ్గరగా ఉండే నాయకులు సోషల్ మీడియాలో విపరీతమైన ప్రచారాన్ని కోరుకుంటారు. సోషల్ మీడియాలో అడ్డగోలుగా కామెంట్లు చేస్తూ ప్రచారంలో ఉంటారు. అయితే వారందరికీ చెక్ పెట్టే విధంగా కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.. ఒక రకంగా కెసిఆర్ మాట్లాడిన మాటలు గులాబీ పార్టీలో సర్జికల్ స్ట్రైక్ లాగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కెసిఆర్ తీసుకున్న ఈ నిర్ణయాలు అమల్లోకి వస్తే.. పార్టీ మునుపటి వైభవాన్ని సాధించడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# దాగుడుమూతల కవిత

హైదరాబాద్, మే 2,రాజకీయాల్లో ఒక కొత్త పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే స్పష్టమైన అజెండా, అంతకంటే స్పష్టమైన పేరు ఉండాలి. కానీ, కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ విషయంలో మొదటి అడుగులోనే అయోమయం నెలకొంది. గత కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్ర సేన పేరుతో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆవిష్కరణ కార్యక్రమాలు, సోషల్ మీడియా హంగామా చేసిన కవిత టీమ్, ఇప్పుడు అధికారికంగా తెలంగాణ రక్షణ సేన పేరును తెరపైకి తెచ్చింది. అసలు రాష్ట్ర సేన పేరు కోసం ఆమె దరఖాస్తు కూడా చేయలేదని వెల్లడికావడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది పాత టీఆర్ఎస్ సెంటిమెంట్‌ను క్యాష్ చేసుకోవాలనే ఉద్దేశంతోనే ఖీూ అనే సంక్షిప్త నామం వచ్చేలా రాష్ట్ర సేన పేరును కవిత ఎంచుకున్నారు. అయితే, బీఆర్ఎస్ నుండి వచ్చే తీవ్రమైన అభ్యంతరాలు, సాంకేతిక ఇబ్బందుల వల్ల ఆ పేరు దక్కదని ముందే గ్రహించి, సేఫ్ సైడ్‌గా రక్షణ సేన ను ప్రతిపాదించినట్లు కనిపిస్తోంది. కానీ, ప్రచారానికి ఒక పేరు, దరఖాస్తుకు మరో పేరు వాడటం ఆమె పార్టీ విశ్వసనీయతను దెబ్బతీసేలా ఉంది. పార్టీకి సంబంధించిన అన్ని సోషల్ మీడియా ఖాతాలను రాష్ట్ర సేన పేరుతోనే ప్రారంభించి, లోగోలు, జెండాలు కూడా అదే పేరుతో ఆవిష్కరించారు. ఇప్పుడు తీరా ఈసీ నుండి రక్షణ సేన పేరుతో పబ్లిక్ నోటీసు వచ్చేసరికి, కనీసం వివరణ ఇచ్చే ప్రయత్నం కూడా కవిత టీమ్ చేయలేదు. ఈ స్థాయిలో తడబాటు ఉంటే ప్రజలు పార్టీని ఎంతవరకు సీరియస్‌గా తీసుకుంటారనే చర్చ మొదలైంది. రాజకీయం అంటే కేవలం ఈవెంట్ మేనేజ్‌మెంట్ కాదని, ప్రతి అడుగులోనూ పారదర్శకత ఉండాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, కవిత పార్టీకి ఎన్నికల కమిషన్ ఇంకా అధికారిక గుర్తింపు ఇవ్వలేదు. కేవలం పేరు నమోదు కోసం అప్లికేషన్ పెట్టుకుంటే, అభ్యంతరాల స్వీకరణ కోసం ఈసీ నోటీసు ఇచ్చింది. ఇది ఒక ప్రాథమిక దశ మాత్రమే. కానీ, కవిత టీమ్ మాత్రం అప్పుడే ఈసీ ఆమోదం తెలిపేసిందని, తమదే అసలైన టీఆర్ఎస్ అని ప్రచారం చేసుకోవడం వారి అత్యుత్సాహానికి నిదర్శనం. అభ్యంతరాల స్వీకరణ తర్వాతే ఫైనల్ రిజిస్ట్రేషన్ జరుగుతుందనే కనీస అవగాహన లేకుండా ప్రకటనలు చేయడం ఆమెను రాజకీయంగా డిఫెన్స్‌లో పడేసింది. పార్టీ పేరు విషయంలో ఇంత భారీ వ్యత్యాసం ఉన్నప్పుడు, కనీసం తన అనుచరులకు లేదా ప్రజలకు క్లారిటీ ఇవ్వకుండా కవిత ఎందుకు దాగుడుమూతలు ఆడుతున్నారనేది మిస్టరీగా మారింది. అబద్ధపు ప్రచారంతో సెంటిమెంట్‌ను రగిల్చవచ్చని భావిస్తే అది వికటించే అవకాశం ఉంది. రాష్ట్ర సేన కాకపోయినా రక్షణ సేన అయినా టీఆర్ఎస్ వస్తుంది కదా అనే భావనలో ఉన్నారు. ఏదైనా కొత్త వ్యవస్థను ప్రారంభించేటప్పుడు పునాదులు బలంగా ఉండాలి. కానీ, కవిత పార్టీ ప్రారంభం నుండే అస్థిరమైన ప్రకటనలు, పేరు మార్పులు, సాంకేతిక లోపాలతో సాగుతోంది. ఈ గందరగోళం ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో ప్రజల నుండి ఆశించిన మద్దతు లభించడం కష్టమే. రాజకీయాల్లో బిగినర్స్ మిస్టేక్స్ సహజమే అయినా, పార్టీ పేరు వంటి అత్యంత ప్రాథమిక విషయంలోనే ఇన్ని తడబాట్లు రావడం కవిత రాజకీయ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తోంది.

### ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు

ఎన్టీఆర్ ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు ప్రారంభం అయింది. శనివారం ఉదయాన్నే పోలీసులు భారీగా మోహరించారు. మున్సిపల్ సిబ్బందితో ఆక్రమణల తొలగింపులు కొనసాగించారు. ప్రత్యామ్నాయం చూపకుండా తొలగించడంతో చిరు వ్యాపారులు, సీఐటీయూ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రింగ్ సెంటర్ లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

### కుక్కల రక్తంతో వ్యాపారం చేయడలేదు

మామీద కుట్ర జరిగింది. కుక్కల రక్తంతో వ్యాపారం చేయడం లేదని పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ వెంకట్ యాదవ్ వివరణ ఇచ్చారు. కుక్కల రక్తం మనుషులకు ఉపయోగపడదు. చిన్న కుటుంబం నుంచి వచ్చిన మాపై కుట్రలు చేశారు. కొంతమంది కావాలనే ఫోటోలను లీక్ చేశారు. మా దగ్గర ఉన్న డాక్టర్లే మాపై4 కుట్ర చేశారని ఆరోపించారు.

# హైదరాబాద్ శివారులో 2 భారీ బస్ టెర్మినళ్లు

హైదరాబాద్, మే 2, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు, కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు 14 కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశమైన సీఎం.. ఆర్టీసీ మనుగడను కాపాడటంతో పాటు ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పీఆర్సీ అంశాన్ని సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడమే కాకుండా.. ఇటీవల మూడు రోజుల సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని, ఆ సమయంలో నమోదైన పోలీస్ కేసులను ఎత్తివేయాలని అధికారులను ఆదేశించి కార్మికులలో భరోసా నింపారు.సంస్థ మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిన తమ ప్రభుత్వం.. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన బస్ టెర్మినళ్ల నిర్మాణం కోసం గాజులరామారంలో 100 ఎకరాలు, శంషాబాద్ విమానాశ్రయం సమీపంలోని బహదూర్‌గూడలో 150 ఎకరాలను కేటాయించిందని సీఎం వెల్లడించారు. ఎవరూ అడగకముందే భవిష్యత్తు అవసరాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. మహాలక్ష్మి పథకం అమలు ద్వారా ఆర్టీసీకి ఇప్పటివరకు రూ.8 వేల కోట్లు చెల్లించామని.. దీనివల్ల ప్రయాణికుల సంఖ్య పెరగడమే కాకుండా సంస్థకు స్థిరమైన ఆదాయం చేకూరుతోందని వివరించారు. కొత్త బస్సుల కొనుగోలు, సిబ్బంది నియామకాలు చేపడుతూ సంస్థను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని.. ఒక్క డ్రైవర్‌ను కూడా తొలగించే ప్రసక్తే లేదని ఉద్యోగ భద్రతపై స్పష్టతనిచ్చారు.ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు, సంస్థ విలీనంపై కార్మిక సంఘాలు ఒక అవగాహనకు రావాలని సీఎం సూచించారు. యూనియన్ల మధ్య ఏకాభిప్రాయం కుదిరితే సరేనని.. లేనిపక్షంలో ఎవరి ఆప్షన్లు వారు ప్రభుత్వానికి అందజేయాలన్నారు. సాధారణ అంశాలపై వెంటనే నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. పెరుగుతున్న డీజిల్ ధరల భారాన్ని తగ్గించేందుకు 1000 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేస్తున్నామని.. వీటిని మెట్రో రైలుతో అనుసంధానించడం ద్వారా రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తామని సీఎం తెలిపారు. ఆదాయం పెంచుకోవాలంటే ఖర్చులు తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని.. రాజకీయాలకు అతీతంగా సంస్థ ప్రయోజనాల కోసం కార్మికులు సహకరించాలని కోరారు.ప్రభుత్వం, కార్మికులు వేర్వేరు కాదని వ్యాఖ్యానించిన సీఎం రేవంత్ రెడ్డి.. యాజమాన్యం, సిబ్బంది మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండాలని ఆకాంక్షించారు. సంస్థకు నష్టం కలిగించే చర్యలకు దూరంగా ఉండి ప్రజా రవాణా వ్యవస్థను కాపాడాలన్నారు. ఆర్టీసీపై ఉన్న అప్పుల వడ్డీ భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం మార్గాలను అన్వేషిస్తోందని, కార్మికుల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# కవిత పార్టీలోకి వలసలు

హైదరాబాద్, మే 2, కొత్తగా కల్వకుంట్ల కవిత ప్రారంభించిన పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో పార్టీ ప్రారంభించిన కవితకు.. తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీగా కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పార్టీ ప్రారంభించడానికి ముందే బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు.. కవితకు మద్దతు తెలిపారు. ఈ క్రమంలోనే తాజాగా మరో మాజీ మంత్రి బోడ జనార్దన్.. కల్వకుంట్ల కవితతో భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలోనే తన అనుచరులతో కలిసి అతి త్వరలోనే టీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు బోడ జనార్ధన్ స్పష్టం చేశారు.హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ నేత బోడ జనార్ధన్ కీలక చర్చలు జరిపారు. త్వరలోనే తన ఫ్యాన్స్, మద్దతుదారులతో కలిసి టీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో టీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని బోడ జనార్ధన్ పేర్కొన్నారు.మంచిర్యాల జిల్లా చెన్నూరు శాసనసభ నియోజకవర్గం నుంచి బోడ జనార్దన్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా బోడ జనార్ధన్ పని చేశారు. సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో తెలంగాణ రక్షణ సేన పార్టీని బలోపేతం చేయడానికి.. టీఆర్ఎస్ పార్టీని విస్తరించేందుకు తన వంతు కృషి చేస్తానని బోడ జనార్ధన్ తెలిపారు.సీనియర్ నేత అయిన బోడ జనార్ధన్ టీఆర్ఎస్ పార్టీలో చేరడంతో ఆ పార్టీకి కొత్త ఉత్సాహం రానుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన బోడ జనార్దన్.. ప్రస్తుతం మంచిర్యాల జిల్లాలో ఉన్న చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున కీలక వ్యక్తిగా ఎదిగారు. రాజకీయాల్లో అనుభవం ఉన్న నేతగా టీఆర్ఎస్ పార్టీలో చేరుతుండటంపై ఆ పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది.

# జీవన్ రెడ్డిబాటలో కోమటిరెడ్డి..?

హైదరాబాద్, మే 2, తెలంగాణ కాంగ్రెస్ లో అసంతృప్తి త్వరలోనే బయట పడే అవకాశముంది. ఇప్పటికే కొందరు కాంగ్రెస్ పార్టీలోని కీలక నేతలు బీఆర్ఎస్ నేతలకు టచ్ లోకి వెళ్లారని చెబుతున్నారు. జీవన్ రెడ్డి బాటలోనే మరికొందరు కాంగ్రెస్ నేతలు నడుస్తారన్న ప్రచారం ఊపందుకుంది. తాజాగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారంపై కూడా అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆయన తనకు మంత్రి పదవి రాకపోవడంతో అసంతృప్తిగా ఉన్నారు. నల్లగొండ జిల్లాలో ఇప్పటికే ఇద్దరు మంత్రులు ఉండటంతో పాటు తన సోదరుడు కూడా కేబినెట్ లో ఉండటంతో తనకు మంత్రి పదవి దక్కే ఛాన్స్ లేదనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది.అందుకే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తరచూ సొంత పార్టీ పై వ్యతిరేకంగా వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వ పాలనపై విమర్శలు చేస్తున్నారు. తనకు హైకమాండ్ ఇచ్చిన హామీని అమలు పర్చాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పదే పదే కోరుతున్నారు. కానీ సామాజికవర్గంతో పాటు కుటుంబంలో ఒకరు మంత్రి పదవిలో ఉండటంతో ఆయనకు మంత్రి పదవి దక్కే ఛాన్స్ తక్కువేనన్నది అందరి అభిప్రాయం. మరొకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సఖ్యత లేదు. అదే సమయంలో ఇక తనకు మంత్రి పదవి రాదని భావించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చివరి ఏడాది పార్టీ మారే యోచన చేస్తున్నారన్న టాక్ బలంగా వినపడుతుంది.ఇటీవల ఒక వివాహ వేడుకలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సఖ్యతగా కనిపించడం అనుమానాలను మరింత బలపరుస్తుంది. మరొకవైపు తాజాగా కల్వకుంట్ల కవితపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా ఆయన చేరిక బీఆర్ఎస్ లోకి అని అర్థమవుతుందంటున్నారు. తండ్రిని గౌరవించలేని కవిత తెలంగాణ ప్రజలకు తల్లి ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఒక ఉద్యమకారుడి బిడ్డగా ఆయనను గౌరవించాల్సిందిపోయి అవమానకర రీతిలో మాట్లాడటమేంటని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిలదీశారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యమైన వ్యక్తి అని, కీలక పాత్ర పోషించారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనడంతో ఆయనపై అనుమానపు చూపులు పార్టీలో బయలుదేరాయి. మరి ఈ ప్రచారంలో నిజమెంత అన్నది తేలాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# భైంసాలో ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభం



నిర్మల్/ భైంసా ( పట్టణంలోని జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పటిల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల వల్ల కలిగే డీహైడ్రేషన్ సమస్యలను నివారించడంలో మజ్జిగ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రజలు ఈ సేవను వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాదవ్ సుభాష్, డిగ్రీ కాలేజ్ డెవలప్మెంట్ సెక్రటరీ మనోజ్ పాపిన్వార్,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వీయ జనగణన నమోదు చేసుకోవాలి
## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మే 10వ తేది వరకు జరుగనున్న స్వీయ జనగణన కార్యక్రమంపై శనివారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు స్వీయ జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి అన్ని శాఖల వారీగా లక్ష్యాలను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. నమోదుకు ష్టబిబిజూబ:// బవ.ఇవనిబబీబ.ఐనీల.తిని లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర శాఖల సిబ్బంది, ప్రజలు నమోదు చేసుకోవాలని సూచించారు. స్వీయ గణన చేయడం వల్ల జనాభా గణన సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.మే 11 తరువాత ఇంటికి వచ్చే గణన అధికారికి సెల్ఫ్ ఎన్యూమ రేషన్ ఐడి చూపిస్తే అప్రూవ్ చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సీపీఓ జవహర్, ఆర్డిఓ హరికృష్ణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కుట్టుమిషన్ల పంపిణీలో అక్రమాలు..

మెదక్, మే2, ఒక్కో నియోజకవర్గానికి వెయ్యి కుట్టుమిషన్ల పంపిణీపై అప్పుడే అనుమానాలు మొదలయ్యాయి. రూ.కోట్లు పక్కదారి పట్టించేందుకే ఇలాంటి పథకాలను తీసుకొస్తున్నారంటూ విమర్శలు వస్తున్నాయి. గతంలో పలు పథకాలను అమలు చేసే సందర్భంలో టెండర్ల నుంచి మొదలుకుని లబ్ధిదారుల ఎంపిక వరకు తీవ్ర విమర్శలు వచ్చిన సందర్భాలను వారు ఎత్తిచూపుతున్నారు. తాజాగా ప్రతి ని యోకవర్గానికి వెయ్యి కుట్టుమిషన్లను అందిస్తామంటూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొ న్నం ప్రభాకర్ ప్రకటించిన నేపథ్యంలో అం దరిలోనూ మరోసారి చర్చను రేకెత్తించింది. ఈ పథకంలోనూ అవినీతి, అక్రమాలు జరుగుతాయని కొందరు చర్చించుకుంటున్నారు.గతంలో పలు కొత్త పథకాలు అమలు చేయడంలో వచ్చిన ఆరోపణలు, లబ్ధిదారుల ఎం పిక, టెండర్ల ఎంపికలో వెల్లువెత్తిన అక్రమాలు, అవినీతి ఆరోపణలు వచ్చిన నేప థ్యంలో కుట్టుమిషన్ల పంపిణీలో ఇలాంటి వాటికి ఆస్కారం ఉండకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

ఈ సందర్భంగానే రాజకీయ విశ్లేషకులు, మేధావులు, ప్రజలు పలు సూచనలు చేస్తున్నారు. బీసీల్లోని నిరుపేదలకు కుట్టుమిషన్ల అందించాలనేది అందరూ స్వాగతిస్తున్న అంశమే.అయితే ఇలా కుట్టుమిషన్లను అందించే ప్రక్రియలో పారదర్శకత, మార్గదర్శకాల అమలు పైనే అందరూ చర్చిస్తూ అవినీతి, అక్రమాలకు ఇక్కడే శ్రీకారం చుడతారనే అనుమానా లను వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాలకుగాను ఒక్కో నియోజవర్గానికి వెయ్యి కుట్టుమిషన్లను అందించి.. బీసీ నిరుపేద కుటుంబాలకు ఉపాధిని పెం పొందించేలా చూడటానికి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కుట్టుమిషన్ల పంపిణీని చేపట్టనున్నారు. అంటే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1.20 లక్షల కుట్టుమిషన్లను పం పిణీ చేయనున్నారు.వాస్తవానికి టెండర్ల విషయంలో ఏదైనా అవినీతికి ఆస్కారం కలుగుతుంది. టెండరుదారుల అర్హతలను నిర్ణయించడమే ఈ అక్రమాలకు శ్రీకారం చుడుతుంది. గతంలోలాగా ఆంధ్రాకు చెం దిన బడా కాంట్రాక్టర్లకు ఈ టెండర్లు దక్కేలాగా అర్హతలు ఉండకుండా కనీసం ఐదారు గురికి అదీ తెలంగాణవారికి టెండర్లు వచ్చేలాగా అర్హతలను నిర్ణయిస్తే అవినీతికి ఆస్కా రం లేకుండా ఉంటుందని మేధావులు సై తం అంటున్నారు. అలాగే కుట్టుమిషన్లను సరఫరా చేసేవారిలో ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు) వారికికూ డా అవకాశం దక్కేలా చూడాలని వారంటున్నారు. దీంతోపాటు మహిళా వ్యాపారవే త్తలకు, 25 శాతం ఎస్సీ వ్యాపారవేత్తలకు టెండర్లు దక్కేలా మార్గదర్శకాలు రూపొందిస్తే స్థానికులకు వ్యాపార అవకాశాలు ఇచ్చి నట్టవుతుందని వారంటున్నారు.ఇక ఒక్కో కుట్టుమిషన్‌కు ధర ఎంత అనే ది నిర్ణయించడంలోనే అసలైన ఆరోపణలు వస్తాయని వారు సూచిస్తున్నారు. బహిరంగా మార్కెట్‌లో ఒక్కో కుట్టుమిషన్ ధర కంటే 1.20 లక్షల కుట్టుమిషన్లకు తక్కువ ధరకే వచ్చే అవకాశం ఉందని, ఇందుకోసం టెండరుదారులతో సమావేశం ఏర్పాటుచేసి ఎవరు తక్కువ ధరకు ఇస్తే వారికి టెండర్లు ఇవ్వాలని వారు సూచిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి (బీసీ సంక్షేమం) నిధులు మిగులుతాయని వారంటున్నారు.

అలా కాకుండా గతంలో అనేక పథకాల విషయంలో జరిగినట్టుగానే ధరలను రెట్టింపు చేసి ప్రజా ధనాన్ని లూటీ చేసేలా లోపాయికారీ ఒప్పందాలకు వెళ్లకుండా చూడాలని వారం టున్నారు.ఇలా జరిగితే ప్రభుత్వంపై మరోసారి అవినీతి, అక్రమాల ఆరోపణలు, విమ ర్శలు రావడం ఖాయమని, దీనివల్ల ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి తలెత్తి అంతి మంగా ప్రభుత్వానికే నష్టం వాటిల్లుతుందని మేధావులు హెచ్చరిస్తున్నారు. దీనికితోడు లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత అవసరమని ప్ర జలు అంటున్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇతర పథకాల లబ్ధిదారుల ఎంపికలో వచ్చినట్టుగా అవినీతి ఆరోపణలు రాకుండా ఉండేలా బీసీల్లో ఉన్న కిందిస్థాయి వర్గాల నుంచి ఎంపిక జరగాలని వారంటున్నారు. రాజకీయ పక్షాల ప్ర భావం ఉండకుండా.. పారదర్శకంగా ఎంపిక ఉండాలని ప్రజలు కోరుతున్నారు.రైతు బంధులాగా నేరుగా బెనిఫిట్ ట్రా న్స్‌ఫర్ (డీబీటీ) విధానం అయితే మరీ మం చిదని మేధావులు సూచిస్తున్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసి వారి బ్యాంకు ఖాతా ల్లోకి కుట్టుమిషన్‌కు నిర్ణయించిన ధర మొ త్తాన్ని బదిలీ చేస్తే ప్రభుత్వం గుర్తించిన టెండరుదారుల నుంచి వారే నేరు గా కుట్టుమిషన్లను కొనుగోలు చేసే అవకాశం ఉంటుం ది. పైగా లబ్ధిదారుల అవసరాలమేరకు సొంతంగా మరికొం త డబ్బు కలిపి కొత్త కొత్త సౌకర్యాలతో ఉన్న కుట్టుమిష న్లు కొనుగోలు చేసుకునే అవకాశం కల్పిస్తే మరింత ఉపయుక్తంగా ఉం టుందని ప్రజలు అంటున్నారు.ఇదీ కాకుం డా రాష్ట్రం మొత్తం ఒకరిద్దరు కాంట్రాక్టర్లకు అప్పజెప్పకుండా మొత్తం 33 జిల్లాలకు ఒకరిద్దరి చొప్పున కుట్టుమిషన్ల సరఫరాదారు లు ఉండేలా జాగ్రత్త వహిస్తే మరింత పారదర్శకంగా ఉంటుందని రాజకీయ విశ్లేషకు లు అభిప్రాయపడుతున్నారు. జిల్లాల వారీ గా కాంట్రాక్టర్లను ఎంపికచేస్తే స్థానికంగా ఉండే ఎంఎస్ఎంఈలకు అవకాశంగా ఉం టుందని వారంటున్నారు. ఇక ప్రభుత్వం ఏం చేస్తుందో.. ఎలా చేస్తుందో.. చూడాలి..!అంతంత మాత్రంగానే ఉన్న బీసీ సంక్షే మ శాఖ బడ్జెట్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 1.20 లక్షల కుట్టుమిషన్ల పం పిణీ కోసం సుమారు రూ.100 కోట్ల వరకు ఖర్చు పెట్టాలనే ఆలోచనతో ప్ర భుత్వం ముందుకు వెళ్తున్నట్టు సమాచారం. ఒక్కో కుట్టుమిషన్‌కు సుమారు రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు ఖర్చు పెట్టే అవకాశం ఉంది. కాస్త అధునాతన సౌకర్యాలతో ఉండే కుట్టుమిష న్లను ఎంపిక చేసుకుంటే మరింత ఎక్కు వ ధర ఉండే అవకాశం ఉంది. మొత్తం గా సుమారు రూ.100 కోట్ల వరకు ఖర్చు చేసే ఈ కుట్టుమిషన్ల పంపిణీలో అవినీతికి, అక్రమాలకు తావీయకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# జీఎన్ నాయుడు పార్థివ దేహానికి సీఎం చంద్రబాబు నివాళులు

హైదరాబాద్, మే 2 పారిశ్రామిక వేత్త, రీజెన్సీ గ్రూప్ అధినేత జీఎన్ నాయుడు పార్థివ దేహానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించారు. హైదరాబాద్‌లో వారి నివాసానికి వెళ్లి జీఎన్ నాయుడుకు నివాళులర్పించారు. తెలుగు ప్రజలు మంచి పారిశ్రామికవేత్తను కోల్పోయారని, రీజెన్సీ స్థాపనతో యువతకు ఉపాధి కల్పనలో జీఎన్ నాయుడు కృషి ఎనలేనిదని సీఎం అన్నారు. సమాజ సేవకు జీఎన్ నాయుడు తన వంతు కృషి చేశారని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన సీఎం... తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా జీఎన్ నాయుడుతో తనకు ఉన్న పరిచయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు.

## ఆధ్యాత్మికతకు అన్నదానలకు పెట్టింది పేరు మన సిద్దిపేట:
## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట రంగధాంపల్లి శ్రీ పంచవటి హనుమాన్ దేవాలయ అన్న ప్రసాద భవనం ను ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేట పట్టణం 3 వార్డ్ రంగదాంపల్లి లో శ్రీ పంచవటి హనుమాన్ దేవాలయం ప్రాంగణం లో నిర్మించిన అన్న ప్రసాద భవనంను ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్బంగా మాట్లాడుతు సిద్దిపేట అన్నదానాలకు పెట్టింది పేరన్నారు ఆధ్యాత్మికతకు అన్నదానలకు నెలవు గా మారిందన్నారు. హనుమాన్ దీక్ష బిక్ష కు బీజం వేసింది మన సిద్దిపేటనేన్నారు రావి చెట్టు హనుమాన్ దేవాలయం లో 41రోజులు, గణేష్ నగర్ హనుమాన్ దేవాలయం లో 21రోజులు, పంచముఖ హనుమాన్ దేవాలయం లో 21 రోజులు బిక్ష కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. రావి చెట్టు హనుమాన్ దేవాలయం, గణేష్ నగర్ హనుమాన్ దేవాలయం, నేడు రంగాధంపల్లి లో ప్రారంభం చేసుకున్నం సిద్దిపేట లో చేసిన అన్ని భవనాలకు నా సహకారం అందించానని చెప్పారు.

## 90 ఎమ్మెల్ ఎంత పని చేసింది?
## ముంబైలో మోగిన అలారం:
## కట్ చేస్తే హైదరాబాద్‌లో

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. మెట్రో స్టేషన్ కింద అడ్డా కూలీగా పని చేసే ఓ వ్యక్తి, మద్యానికి బానిసై ఏటీఎంను పగలగొట్టేందుకు యత్నించాడు.ఈ ఘటన రోడ్ నంబర్-5 వద్ద ఉన్న చెక్‌పోస్ట్ సమీపంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం, కొత్తపల్లి వేణునంద అనే వ్యక్తి మద్యం మత్తులో ఏటీఎం వద్దకు వెళ్లి దానిని ధ్వంసం చేయడానికి ప్రయత్నించాడు. అయితే, ఏటీఎంలో అమర్చిన ఆధునిక సెక్యూరిటీ వ్యవస్థ వెంటనే స్పందించి అలర్ట్‌ను ముంబైలోని బ్యాంక్ ప్రధాన కార్యాలయానికి పంపింది. అక్కడి నుంచి సమాచారం అందుకున్న అధికారులు తక్షణమే స్థానిక పోలీసులను అప్రమత్తం చేశారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.విచారణలో నిందితుడు చెప్పిన సమాధానం ఆశ్చర్యానికి గురిచేసింది."90 మిల్లీలీటర్ల మద్యం కోసం 90 రూపాయలు తీసుకోవాలనుకున్నాను" అని చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో, నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఏటీఎం భద్రతా వ్యవస్థలు ఎంత వేగంగా స్పందిస్తున్నాయో మరోసారి స్పష్టమైంది. చిన్న సమయంలోనే హెడ్‌క్వార్టర్స్‌కు సమాచారం చేరి, స్థానికంగా చర్యలు తీసుకోవడం టెక్నాలజీ సమర్థతకు నిదర్శనంగా నిలిచింది.

# ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యం

## ఉప్పల్‌లో 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికపై సమీక్ష -- పనుల వేగవంతానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచనలు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 2:ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంబంధిత శాఖల అధికారులతో కలిసి ప్రణాళిక అమలు పరిస్థితిని సమగ్రంగా సమీక్షించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ, ప్రజలకు చేరువగా సేవలు అందించేందుకు ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

ముఖ్యంగా మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజ్ వంటి ప్రాధాన్య సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

ప్రతి విభాగం తమకు కేటాయించిన పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు.

ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని అధికారులను కోరారు.

ఈ సమీక్ష సమావేశంలో్గ జ రాధిక గుప్త ఐజ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో ప్రజా పాలన సమీక్ష -- లబ్ధిదారులకు ఆర్థిక సహాయం



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 2:ఈ రోజు అనగా 02-05-2026, శనివారం ఉదయం 10 .00 గంటలకు ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక మేడ్చల్ నియోజక వర్గ స్థాయి సమావేశం,కె బి ఆర్ కన్వెన్షన్, కీసర, బోగారం రోడ్ లో కీసర ఆర్డీవో రాజేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరుగింది.

ఈ కార్యక్రమములో భాగంగా పట్నం మహేందర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్, చామకూర మల్లా రెడ్డి, ఎం ఎల్ ఎ, వజ్రేశ్ యాదవ్, సుధీర్ రెడ్డి, మాజీ ఎం ఎల్ ఎ, నరసింహులు యాదవ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్, జైపాల్ రెడ్డి, ఆర్ టి ఏ మెంబర్, శ్రీమతి శిరీష, అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్, ఇతర ప్రజా ప్రతినిధులు, 7 మండలాల తహసీల్దార్ లు మరియు ప్రజలు, వివిధ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో 384 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ ఢ షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. వ్యవసాయ, విద్యుత్, సివిల్ సప్లయ్, హౌసింగ్ శాఖల అధికారులు తమ శాఖల పరిధి లోని వివధ పథకాల పురోగతిని వివరించారు.

# డాక్టర్ జీఎన్ నాయుడుకి నివాళులర్పించిన మంత్రి నారా లోకేష్



హైదరాబాద్ : అనారోగ్యంతో కన్నుమూసిన ప్రముఖ పారిశ్రామికవేత్త, యానాం రీజెన్సీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత డాక్టర్ జీఎన్ నాయుడుకి ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. ఈ ఉదయం మంత్రి హైదరాబాద్‌లోని నాయుడు నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహం వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ప్రొద్దుటూరులో నూతన డిసిసి బ్యాంక్ భవనాన్ని ప్రారంభించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు

బద్వేలు ప్రొద్దుటూరు నియోజకవర్గం మైదుకూరు రోడ్డులో, కొత్త ఆటో నగర్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన కడప జిల్లా సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ (డీసీసీ బ్యాంక్) భవనాన్ని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శనివారం ప్రారంభించారు.ఇంతకుముందు మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ ఎదురుగా ఉన్న డీసీసీ బ్యాంక్ శాఖను, ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండే విధంగా కొత్త ఆటో నగర్ ఎదురుగా నూతన భవనానికి మార్చడం జరిగింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి శాలువాతో ఘనంగా సత్కారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బ్యాంక్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం, సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా నూతన భవనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు, మహిళా సంఘాలు మరియు ఖాతాదారులకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బ్యాంక్ సిబ్బంది ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్యాస్ కోసం బారులు

చింతలపూడి పట్టణంలో భారత్ గ్యాస్ గోడౌన్ వద్ద గ్యాస్ వినియోగదారులు బారులు తీరారు. టికి డెలివరీ ఇవ్వడం లేదని వినియోగదారుల ఆందోళన..గ్యాస్ బుక్ చేసుకున్న వారికి ఇంటికి డెలివరీ ఇవ్వకుండా స్థానికంగా ఉన్న వ్యాపారస్తులకు ఇస్తున్నారని వినియోగ దారులు ఆందోళన చేపట్టారు.. స్థానిక రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

# కులగణన చేస్తామని ప్రకటించాకే తెలంగాణలో ప్రధాని అడుగు పెట్టాలి

### ఈనెల 10న రాష్ట్రవ్యాప్తంగా నల్ల జెండాలతో నిరసన ర్యాలీలు చేపడతాం
### కులగణన చేస్తామని హామీ ఇచ్చి ఇచ్చి మోసగిస్తే బిజెపి నీ బీసీ ద్రోహుల పార్టీగా ప్రకటిస్తాశీ
### బిజెపిది జనాగ్రహ సభ కాదు..బీసీల దగ అగ్రహ సభ అని మార్చుకోండి
### బీసీల నిరసన ప్రధానికి సెగ తగిలేలా ఉద్యమిస్తాం
### బీసీ కులగణనను చేపట్టకుండా, బీసీ రిజర్వేషన్లు పెంచకుండా, ఓబీసీ మహిళ సబ్ కోట కల్పించకుండా బీసీ ప్రధాని బీసీలను మోసం చేస్తుండు
### రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీలు, బీసీ సంఘాల నేతల వెల్లడి



హైద్రాబాద్ మే 2 ; బిహేఆర్ ఎన్నికల ముందు దేశవ్యాప్తంగా జరిగే జనాభా లెక్కలలో బీసీ కులాల లెక్కలు చేపడతామని ఢిల్లీలో ప్రకటించిన ప్రధాని బీహార్ ఎన్నికలు ముగియగానే బీసీలకు మొండి చెయ్యి చూపించా రని, బీసీ కులగలను చేస్తామని ప్రకటించిన తర్వాతే తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోడీ అడుగు పెట్టాలని లేదంటే ఈనెల 10 న రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ నల్లజెండాలతో నిరసన కార్యక్రమాలు చేపడతామని అఖిలపక్ష పార్టీలు, బీసీ సంఘాల నేతలు వెల్లడించారు

హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జాతి జనగణలో బీసీ కులదరణ చేపట్టాలని ప్రధ డిమాండ్ తో బీసీ సంఘాలు అఖిల రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం బీసీ కులసంఘాల జేఏసీ దీచైర్మన్ కుందా గణేష్ చారి అధ్యక్షతన జరిగింది .బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నుండి వి హనుమంతరావు, బిఆర్ఎస్ నుండి మధుసూదనాచారి, వి శ్రీనివాస్ గౌడ్, టీజేఎస్ నుండి ప్రొఫెసర్ కోదండరాం, సిపిఎం నుండి జాన్ వెస్లీ కుందారం గణేష్ చారి చైర్మన్ బీసీ కుల సంఘాల జేఏసీబీసీ కుల సంఘాల జేఏసీ హాజరయ్యారు

# నడుమూరు లో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పల్లె నిద్ర



శ్రీకాకుళం నడుమూరు గ్రామంలో ముగిసిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. నడుమూరు గ్రామస్థుల ఆతిథ్యానికి ధన్యవాదాలు తెలిపారు. బట్టిగల్లూరు గ్రామంలో తాబేళ్ల పిల్లలను సముద్రానికి విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, స్థానికులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం



హుస్నాబాద్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని ఆర్డీఓ చదివి వినిపించారు. నియోజకవర్గ స్థాయి చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వినిపించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలనుద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల ఐదు నెలల పాలనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరియు రాష్ట్ర మంత్రుల సహకారంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గంలో విజయవంతంగా అమలు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. 250 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతులకు అందించామని, మరణించిన 679 మంది రైతు కుటుంబాలకు 49 కోట్ల 96 లక్షల రూపాయల రైతు బీమా అందించామని, 150 కోట్ల రూపాయలతో 3,515 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా కొన్ని ఇలా నిర్మాణాలు పూర్తిగా మరికొన్ని వివిధ నిర్మాణ దశలో ఉన్నాయని ఇప్పటివరకు 74 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు వివిధ దశలలో చెల్లించడం జరిగిందని తెలిపారు. 57,963 గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 45 వేల మందికి పింఛను అందిస్తున్నామని పది సంవత్సరాలు కొత్త పింఛన్లను మంజూరు చేయలేదని త్వరలోనే కొత్తగా మరింత మందికి పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కొత్తగా 13000 మందికి రేషన్ కార్డులను మంజూరు చేసి వాటిలో నమోదైన 38 వేలమందికి మరియు పాత కార్డులలో 23 వేల మందిని అదనంగా చేర్చి మొత్తం 61 వేల మందికి ప్రతినెల 6 కిలోల సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉపాధిని కల్పించడమే కాకుండా పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి డబుల్ వెల్ఫేర్ ఎస్సీ సభ్యులను ద్వారా రోడ్లను అభివృద్ధి చేశామని, కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని హుస్నాబాద్ నుండి అక్కన్నపేట వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి టెండర్లు పిలిచామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి నిర్మాణం తన బాధ్యత అని భూ నిర్వాసితులకు త్వరలోనే పేమెంట్ చేసి కాల్వల నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. కోహెడ మండలం తంగేళ్లపల్లిలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం వేగంగా జరుగుతుందని, హుస్నాబాద్ పట్టణంలో శాతవాహన ఇంజనీరింగ్ కాలేజీ గత ఏడాది ప్రారంభమైందని కాలేజీ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని, మెన్ కు, ఉమెన్ కు ప్రత్యేకంగా హాస్టల్ నిర్మాణం చేస్తామని తెలిపారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా ఎల్లమ్మ చెరువు, అర్బన్ పార్క్, పట్టణ సుందరికరణతో పాటు నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తున్నామని, విద్యాభివృద్ధిలో భాగంగా ఏటిసి సెంటర్ నిర్మాణం, న్యాక్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని, 250 పడకలతో ఆసుపత్రి అభివృద్ధి చెందుతుందని మెడికల్ కాలేజ్ కూడా సాంక్షన్ చేసుకొని పీజీ తో ప్రారంభిస్తామని అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం 540 హోటల్లలో మరియు 250 స్వయం సహాయక సంఘాలకు స్టీల్ బ్యాంకులను పంపిణీ చేశామని వాటిని ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక విజయవంతంగా అమలు

. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కింద సిరిసిల్లలో నియోజకవర్గ స్థాయి సభ నిర్వహణ

. హాజరైన ఎస్పీ మహేష్ బి గితే

. ఆకట్టుకున్న వివిధ శాఖల స్టాళ్లు

. లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు పంపిణీ











**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే -02 (ప్రజాబలం ప్రతినిధి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కింద సిరిసిల్లలో నియోజకవర్గస్థాయి సభ శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వీడియోపాటను ప్రదర్శించారు. జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ పనులపై ప్రత్యేకంగా రూపొందించిన వీడియోను ప్రదర్శించారు.ఐదుగురికి నేతన్నలకు భద్రత రూ. ఐదు లక్షల చొప్పున, నేతన్నకు భరోసా కింద రూ.2 లక్షలకు పైగా విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల బాధ్యులకు శానిటరీ నాప్కిన్స్ ఇన్సినేటర్స్, దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. మహిళా సంఘాల ఫుడ్ స్టాల్, వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ ఉత్పత్తులు, సన్న వరి సాగు, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి కేంద్రం, పోషణ మాసం, బాలల భద్రత.. డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల స్టాళ్లను పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..

ఇప్పటిదాకా అమలు చేసిన పథకాలు, భవిష్యత్ లో చేపట్టనున్న పనులపై ప్రణాళికలు రూపొందిస్తు న్నామని తెలిపారు. ఇప్పటికే గ్రామ, మండల సభలు నిర్వహించామని, సర్పంచులకు శిక్షణ ఇచ్చామని వెల్లడించారు.సంక్షేమ వారాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఇప్పటికే పారిశుధ్య పనులు, ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించామని, అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించామని, డ్రైవర్లకు కంటి పరీక్షలు, సీపీఆర్, ప్రాథమిక చికిత్స పై అవగాహన, శిక్షణ ఇప్పించామని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపట్టామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించాలని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించామని తెలిపారు. టీబీ ముక్త్ భారత్ కింద జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో పరీక్షలు చేయిస్తున్నామని వివరించారు.ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసీడింగ్స్, అంగన్వాడీ కేంద్రాలకు ఆక్వాగార్డ్ నీటి శుద్ధి యంత్రాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాలు, స్కూల్ విద్యార్థులకు ఇన్సినేటర్స్ పంపిణీ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తమ పరిధిలోని

మోడల్ హౌస్ ను సందర్శించాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయంలోనే ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. 1968 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయి.. రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో ఉందని తెలిపారు. మహిళా సంఘాలలోని సభ్యులకు ఇంటి నిర్మాణానికి రుణం ఇప్పిస్తామని వెల్లడించారు. రైతులు సన్న రకం వడ్లు, ఆయిల్ పామ్ సాగు చేయాలని, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సహకరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దు**

డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు, వాహనదారులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించామని తెలిపారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించామని వివరించారు. రోడ్డు ప్రమాదాలు మొత్తం తగ్గించడమే లక్ష్యమని, ఇటీవల గ్రామాల్లో ఏర్పాటు అయిన రోడ్ సేఫ్టీ కమిటీలు ..బ్లాక్ స్పాట్స్ గుర్తించి నివారించాలని తెలిపారు.

మైనర్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. డ్రగ్స్ రహిత జిల్లా లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. డ్రగ్ డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభించి.. బాధితులకు సేవలు అందిస్తున్నా మని పేర్కొన్నారు.

సిరిసిల్ల నియోజకవర్గంలో వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలు..

రైతు భరోసా పథకం ద్వారా 73,098 మంది రైతులకు రూ. 4,841.02 లక్షలు, రైతు రుణమాఫీ పథకం ద్వారా 31,359 మందికి రూ. 7,488.44 లక్షలు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 2,799 మందికి రూ. 4,883.4 లక్షలు, మహాలక్ష్మీ ఉచిత బస్సు పథకం ద్వారా 6 కోట్ల 9 లక్షల మందికి రూ. 23,436 లక్షలు, మహాలక్ష్మీ రూ.500 లకు గ్యాస్ సిలిండర్ ద్వారా 50649 మందికి 157.29 లక్షలు, గృహ జ్యోతి పథకం ద్వారా 54,958 మందికి 1675.09 లక్షలు, సన్న వడ్ల సాగుకు బోనస్ కు 3,721 మందికి రూ. 427.76 లక్షలు, చేయూత పెన్షన్లు 58,406 మందికి రూ. 11188.13 లక్షలు, వృద్ధాప్య పెన్షన్లు 11396 మందికి 2613.40 లక్షలు, వితంతు పెన్షన్లు 9792 మందికి 2079.48 లక్షలు, దివ్యాంగుల పింఛన్లు 3992 మందికి రూ. 1738.73 లక్షలు, గీత కార్మికుల పెన్షన్లు 743 మందికి 226.22 లక్షలు, చేనేత కార్మికుల పెన్షన్లు 2976 మందికి 196.56 లక్షలు, బీడీ కార్మికుల పెన్షన్లు, 23286 మందికి 27803.38 లక్షలు, ఒంటరి మహిళ పెన్షన్లు 743 మందికి 162.97 లక్షలు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ కు 2740 మందికి 508.59 లక్షలు, ఇందిరా మహిళా శక్తి 2425 మందికి 10188.87 లక్షలు, వడ్డీలేని రుణాలకు 8943 మందికి 628.13 లక్షలు 59389 మందికి ఇందిరమ్మ చీరలను, 12414 మందికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, మార్కెట్ కమిటీ చైర్మన్లు సబేరా బేగం, తలారి రాణి, రాములు, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాగేంద్రాచారి,

వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి దిశానిర్దేశక చర్యలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 2:**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతాంగానికి ఉపయోగపడేలా రైతు వారము: 04-05-2026 నుండి 09-05-2026 వరకు జరగనున్నాయని జిల్లా వ్యవసాయ అధికారి, కే. చంద్రకళ తెలిపారు. ఇందులో భాగంగా రోజు వారి కార్యక్రమాలు ఈ క్రింది విదంగా ఉంటాయని వివరించారు.

తేదీ/వారం/స్థలం కార్యక్రమ వివరాలు

04.05.2026 నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల యాజమాన్యం -- ప్రకృతి వ్యవసాయం.

(సోమవారం) పౌరసరఫరాల శాఖ - వినియోగదారులు కోరుకునే సన్న వరి రకాల సాగు.

రైతు వేదిక లోరి

05.05.2026 ఉద్యాన పంటల సాగు - ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుదల

- (మంగళవారం) ప్రత్యామ్నాయ పంటల సాగు.

కాన్స్టిట్యూఎన్సీ స్థాయిలోరి

06.05.2026 బ్యాంకుల ద్వారా దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంట రుణాలు

(బుధవారం) సహకార సంఘాలు - ఎఫ్.పి.ఓ ల ద్వారా రైతులకు సేవలు

ళిరైతు వేదిక లోరి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు

07.05.2026 వ్యవసాయ క్షేత్రాలు, సౌర విద్యుత్ కేంద్రాలు - పీఎం కుసుమ్

(గురువారం) వ్యవసాయ యంత్రీకరణ -- డ్రోన్స్

ళికాన్స్టిట్యూఎన్సీ స్థాయిలోరి

08.05.2026 పశుసంవర్ధక శాఖ మరియు పాడి పరిశ్రమ: పశుజాతి అభివృద్ధి, దూడల ప్రదర్శన, (శుక్రవారం) గడ్డి విత్తనాలు - వేసవిలో పశు సంరక్షణ

ళిమండల స్థాయిలోరి మత్స్య శాఖ: చెరువులలో కలుపు మొక్కల నివారణ, వ్యాధుల నియంత్రణ మరియు అధికోత్పత్తికి చర్యలు

నీటిపారుదల శాఖ: సమర్థ నీటి విడుదల కొరకై గేట్ల నిర్వహణ మరియు ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులు, కాలువల్లో కంపచెట్లు మరియు గుర్రపు డెక్క తొలగింపు

09.05.2026 లి నీటిపారుదల శాఖ: చెరువులలో కంపచెట్లు మరియు గుర్రపు డెక్క తొలగింపు -- (శనివారం) సమతుల్య నీటి వినియోగం, కార్యాలయాల పరిశుభ్రత.

ళిగ్రామ స్థాయిలోరి

కావున మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్ల లోని రైతులు అందరు తప్పనిసరిగా పెద్ద ఎత్తున పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నియోజకవర్గ స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం

### ఆందోల్ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా ( ఎడ్యుకేషన్ హబ్ గా ) అభివృద్ధి

### మహిళల సాధికారితకు ప్రభుత్వం ప్రాధాన్యం

### మంత్రి దామోదర్ రాజనర్సింహా వెల్లడి







**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 02 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**కార్యక్రమంలో భాగంగా శనివారం అందోల్ జోగిపేట,లోని శ్రీరామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య మరియు సమగ్ర వైద్య సేవలను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు, ప్రజలు ఆరోగ్య సమస్యల వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయిలోనే 90, శాతం వైద్య సేవలు అందించే దిశగా ఆధునిక వైద్య సదుపాయాలను విస్తరిస్తున్నామని చెప్పారు, అత్యవసరపరిస్థితుల్లోవేగవంతమైనసేవలందించేందుకు,ట్రామా,మరియు ఎమర్జెన్సీ సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారుమహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు,గతంలో పావలా వడ్డీ పథకం, అనంతరం వడ్డీ లేని రుణాల పథకాన్ని అమలు చేసినట్లు గుర్తుచేశారు,ప్రస్తుతం మహిళలకు ఇందిరమ్మ క్యాంటీన్లు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులు వంటి వనరులను కేటాయిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు అందిస్తున్నామని వివరించారు ప్రతి పాఠశాల, కళాశాలలో, ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు, పౌష్టికాహారం మరియు అవసరమైన అన్ని సౌకర్యాలను అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు,అందోల్ ప్రాంతంలో త్వరలో ఫార్మసీ కళాశాల ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు,అందోల్ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా (ఎడ్యుకేషన్ హబ్గా) అభివృద్ధి చేయడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామనితెలిపారు,

అలాగే సింగూర్,ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా, అభివృద్ధి చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని మంత్రి వెల్లడించారు, పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానికులకు ఉపాధిఅవకాశాలుపెరుగుతాయనిపేర్కొన్నారు.20 0,కోట్లరూపాయలతో, సింగూర్ లైన్ పనులు మొదలయ్యాయని మంత్రి తెలిపారు,ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ,స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికార్నిలు, ప్రజలు పాల్గొన్నారు.

# కలెక్టర్ సేవలు ప్రశంసనీయం జిల్లా అభివృద్ధి కోసం చేసిన సేవలు ఎన్నటికీ మర్చిపోలేము.




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 02 2026** ములుగు జిల్లా కలెక్టర్ గా పనిచేసి ఖమ్మం జిల్లాకు కలెక్టర్ గా బదిలీ అయిన దివాకర టీ.ఎస్ కు వీడ్కోలు సన్మాన సభ కలెక్టరేట్ సమావేశం హాల్లో అదనపు కలెక్టర్ సి.హెచ్ మహేందర్ జి అధ్యక్షతన సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ను అన్ని శాఖల అధికారులు సన్మానించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దివాకర్ టీ.ఎస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా తాను పని చేస్తున్న సమయంలో మంత్రి సీతక్క, ప్రజా ప్రతినిధులు, అధికారులు తనకు సహకరించిన విషయాన్ని ఎన్నటికీ మర్చిపోలేని, ముఖ్యంగా మేడారం మహా జాతర సందర్భంగా గద్దెల పునరుద్ధరణ పనులు, భక్తుల సౌకర్యార్థం కోసం చేపట్టిన పనులను తాను క్షేత్రస్థాయిలో పరిశీలించి విజయవంతంగా మహా జాతరను ముగించామని సంతోషం వ్యక్తం చేశారు.

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రతి వ్యక్తి సమర్పించే దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పి ఓ లెనిన్ వత్సల్ టొప్పో, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లు మాట్లాడుతూ ప్రతి విషయాన్ని కలెక్టర్ దివాకర టీఎస్ పూర్తిస్థాయిలో ఆలోచించి సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారని, ఆయన పనితీరు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ప్రజల సంక్షేమం, పారదర్శక పరిపాలన, వేగవంతమైన సేవలందించడంలో ఆయన చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచిందని, సాధారణ ప్రజల సమస్యలు తనవిగా భావించి పరిష్కరించే విధానం ఆయన సేవాభావాన్ని ప్రతిబింబస్తుందని కొనియాడారు. ములుగు జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలనే దృక్పథంతో బ్లాక్ బెర్రీ, దేవుని గుట్ట ప్రాంతాలను స్వయంగా పరిశీలించి అభివృద్ధి కోసం కృషి చేశారని, లక్నవరం ప్రాంత అభివృద్ధిలో భాగంగా మూడో




దీవి అభివృద్ధి ఆయన ఆధ్వర్యంలో కొనసాగడం జిల్లా పర్యాటక రంగానికి మరింత ఊపునిచ్చిందని అన్నారు.

రామప్ప దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన ప్రపంచ సుందరీమణుల పర్యటనను దివాకర టీఎస్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు నిచ్చిందని, ప్రపంచ సుందరీమణులు తెలంగాణ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వేషాధారణలో పాల్గొనడం సంతోషకరమని తెలిపారు.

జిల్లా అభివృద్ధికి ఆయన చేసిన కృషి, తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన పథకాలు భవిష్యత్తులో కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని హర్షం వ్యక్తం చేశారు.

అందరి సహకారంతో ములుగు

జిల్లా అభివృద్ధి:

ప్రభుత్వ కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను పకడ్బందీగా

అమలు చేస్తూ ములుగు జిల్లా మంచి పేరు సాధించడంలో

స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కృషి ఎంతగానో ఉందని కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.

రాష్ట్రంలో నిర్వహించిన ఐఎఎస్ అధికారుల బదిలీ నేపథ్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలిపై వెళ్లిన కలెక్టర్ దివాకర టి.ఎస్.కు శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.

ములుగు జిల్లా తనకు ఎప్పుడు ప్రత్యేకంగా నిలుస్తుందని, దాదాపు రెండు సంవత్సరాల సమయంలో తనకు పూర్తి స్థాయిలో సహకరించిన గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గల అధికారులు, ప్రభుత్వ సిబ్బంది సహకారం అందించారని, మంత్రి సీతక్క చాల సహకారం అందించారని కలెక్టర్ తెలిపారు.

ములుగు జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం లో వచ్చే చిన్న చిన్న పొరపాట్లు, లోటుపాట్లను చూపిస్తు సరిదిద్దుకునేందుకు సహకరించిన పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల సమస్యల పరిష్కారం మన

వద్ద లేని పక్షంలో ఎక్కడ పరిష్కారం లభిస్తుందో సలహా ఇవ్వాలని, సమాజంలో ప్రభావం చూపని వ్యక్తులకు సహాయం చేస్తే పేద ప్రజలు మనల్ని గుండెలో పెట్టుకుంటారని అన్నారు.

అనంతరం కలెక్టర్ దివాకర టి ఎస్ కు , ఐటిడిఏ పి ఓ లెనిన్ వత్సల్ టొప్పో, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లు, వివిధ సంఘాల ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు సిబ్బంది ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ములుగు ప్రజలకు మెరుగైన సేవలు.

## జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 02 2026 ములుగు**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నా 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఆర్డీవో వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి హాజరై రాష్ట్ర గేయాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.




ఈ సందర్భంగా సంబంధిత శాఖ అధికారులు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక




యాక్షన్ ప్లాన్ లో భాగంగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి వివరాలను పి పి టి ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, త్వరలో అమలు చేయబోయే మరిన్ని సంక్షేమ పథకాలకు గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో సమగ్రంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ప్రజాపాలన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జనగణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఏప్రిల్ 26వ తేదీ నుంచి,మే 10వ తేదీ వరకు జరుగుతున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు రూపొందించిన యాక్షన్ ప్లాన్ తో ముందుకు సాగాలని ప్రజలు అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి కోరారు.

ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింత నిప్పుల చంద్రకళ మాట్లాడుతూ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ఏర్పడిన అనంతరం ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని తీసుకురావడం సంతోషకరంగా ఉందని తెలిపారు.

మున్సిపాలిటీ పరిధిలో రెండు కొత్త బోర్ వేల్స్ ను వేయడం జరిగిందని, ఆరు పాత బోర్వెల్స్ ను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేశామని, వేసవికాలం దృష్ట్యా ఐదు చలివేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. 20 వార్డులలోని సమస్యలను స్థానిక కౌన్సిలర్లతో పర్యవేక్షించి పరిశీలించడం జరుగుతుందని వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రవీందర్, మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్ ఆసియా షాహిన్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెథడిస్ట్ 96వ జాతర ఉత్సవాలు జెండాఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, మే 2 ప్రజా బలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని అల్లిపూర్ గార్డెన్ నగర్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ ఆవరణలో మెథడిస్ట్ 96వ జాతర ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం రాత్రి ఉత్సవాలను స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు, సంఘ సభ్యులతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతరలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. జాతర ఉత్సవాలను క్రైస్తవ సోదరులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మూడు రోజులపాటు జరగనున్న జాతర వేడుకలకు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి క్రైస్తవులు జెండాలతో తరలివచ్చి తమ మొక్కులు చెల్లిస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,అల్లిపూర్ కౌన్సిలర్ లు దీపక్, విజయ రాజు,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, నాయకులు , పాల్గొన్నారు.

## సిరిసిల్ల వాసుల మృతదేహాలకు కేటీఆర్ నివాళులు



హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు ఘోర ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన సిరిసిల్ల వాసుల మృతదేహాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉస్మానియా ఆసుపత్రిలో నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.

# స్నేహానికి నిదర్శనం... మృత మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన 10వ తరగతి మిత్రులు

## కష్టకాలంలో తోడుగా ఉంటామని మాటిచ్చిన 2003--04 బ్యాచ్ క్లాస్‌మేట్స్...

**జహీరాబాద్, మే 02, ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం చింతలగట్టు గ్రామంలో హృదయాన్ని తాకే ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మహమ్మద్ సర్వర్ ఇటీవల హార్ట్ స్ట్రోక్‌తో ఆకస్మికంగా మృతి చెందాడు. కుటుంబానికి అతడే ప్రధాన ఆదారం కావడంతో భార్యతో పాటు నలుగురు చిన్నారులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కుటుంబం ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది.



ఈ దుర్వార్త తెలుసుకున్న సర్వర్ 10వ తరగతి స్నేహితులు వెంటనే స్పందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తమకు తోచినంతగా విరాళాలు సేకరించి శుక్రవారం రాత్రి మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సర్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి అండగా నిలిచారు.

అంతేకాకుండా భవిష్యత్తులో కూడా ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని, తమ వంతు సహాయం ఎల్లప్పుడూ కొనసాగుతుందని మిత్రులు హామీ ఇచ్చారు. కష్టకాలంలో స్నేహితులు ముందుకు రావడం నిజమైన స్నేహబంధానికి నిదర్శనమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

ఈ సహాయక కార్యక్రమంలో దిగ్వాల్ లో చదువుకున్న 2003--2004 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు, చింతలగట్టు గ్రామ సర్పంచ్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. స్నేహితుల ఈ సహాయం మృతుడి కుటుంబానికి కొంత ఊరటను కలిగించగా, సమాజంలో మానవత్వం ఇంకా నిలిచివుందని మరోసారి నిరూపించింది.

# రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ సజీవ దహనం

కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లీ జాతీయ రహదారి చెక్ పోస్టు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. టైర్ పంక్చర్ అయి ఆగి ఉన్న టీప్పర్ లారీ మరో లారీ ఢీకొట్టడంతో మంటలు చేలరేగాయి. మంటల్లో లారీ డ్రైవర్ కాలిపోయాడు. వీరవల్లి ఎస్ ఐ తన సిబ్బందితో కలిసి ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు . వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు

# శాస్త్రోక్తంగా పాలెం వెంకన్న దేవాలయంలో శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు...

## సత్యనారాయణ స్వామి వ్రతాలలో పాల్గొన్న 25 మంది దంపతులు..

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలసిన శ్రీ అలర్మేల్ మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీపరాభవ నామ సంవత్సరం శనివారం నాడు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 25 మంది కుటుంబాలు శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలలో



భక్తులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.సూక్ష్మంలో మోక్షమార్గము పొందుటకు అతి తక్కువ ఖర్చులో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించవచ్చునని భక్తులకు తెలిపారు.కోరిన భక్తులకు ప్రతిరోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.శ్రీబాలాజీ అన్నదాన సత్రంవారి ఆధ్వర్యంలో పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద పంపిణీ చేసినట్లు డాక్టర్ పి.గోపాల్,శేఖర్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ అర్చకులు జయంత్,ఆలయ సిబ్బంది బాబయ్య,ఆర్ శివ కుమార్, భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీశనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు...




శ్రీ పరాభవ నామ సంవత్సరం వైశాఖమాసం మాసం కృష్ణ పక్షం పాడ్యమి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ అర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీసులకు ఉచిత ఆరోగ్య శిబిరం..సీఐ నర్సింహా రాజు





**కూకట్పల్లి (ప్రజాబలం)మే 02:** శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమించే పోలీసుల కోసం బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నిరంతర ఒత్తిడితో కూడిన విధుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదనే ఉద్దేశంతో బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కోసం ఈ కార్యక్రమాన్నిచేపట్టారు.

ఆర్ ఎన్ సి హాస్పిటల్స్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు సిబ్బందికి పలు పరీక్షలు నిర్వహించారు. జనరల్ చెకప్, కంటి పరీక్షలు, షుగర్, బీపీతో పాటు కార్డియాలజీ, కీళ్ల నొప్పులకు సంబంధించిన పరీక్షలు చేశారు. పరీక్షల అనంతరం సిబ్బందికి ఉచితంగా మందులు అందజేసి, తగు జాగ్రత్తలు సూచించారు.

ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతుంటారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. సరైన సమయంలో భోజనం, యోగా, ధ్యానం వంటివి అలవర్చుకోవాలి అని కోరారు. వైద్య సేవలు అందించిన ఆర్ఎన్సీ హాస్పిటల్ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఎండను సైతం లెక్క చేయక శ్రీ లక్ష్మీనరసింహస్వామినీ దర్శించుకున్న భక్తులు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 02 మంగపేట** శ్రీ శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి (స్వయంభు) దేవస్థానం మల్లూరుగ్రామం: మంగపేట మండల పురాణముజిల్లా మంగపేట మండలమునకు సమీపమున గల గోదావరి నదీ దక్షిణ తీరమున మల్లూరు గ్రామమునకు 3 కిలోమీటర్ల దూరమున దట్టపైన అభయ అరణ్యంలో శాతవాహన శకం రెండో శతాబ్దమున అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన అశ్రిత జనరక్షకుడు భక్తుల కల్పతరువు శ్రీ నృసింహస్వామిదట్టమైన కికారణ్యంలో గుట్టపైన హేమాచ చల క్షేత్రం పై స్వయంభుగా (సశరీయుక్తముగా) వెలసినారు. పౌరిణిక





గాధలననుసరించి రావణుడు తన సోదరి శూర్పనకకు భరణముగా (పసుపుకుంకుమల క్రింద ఇచ్చినదే ఈ హేమాచల దండకారణ్యము. ఈ ప్రాంతములోనే పదనాల నాలుగు వేల రాక్షస సైన్యముతో ఖరదూషణాదులు శ్రీరామునిచే నేలమట్టమైనారని రామాయణ గాధ తెలుపుచున్నది. దీనినే రాక్షస గుళ్ళు అని పిలుచుచుండిరి.

శ్రీ హే హేమాచల క్షేత్రమునందు పద్మభవ ఋషి తపస్సు చేయటం చేత ఈ క్షేత్రమును శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి క్షేత్రముగా పిలువ బడుచున్నది. శాతవాహన శకం, ప్రభువు దీలీపకర్ణి మహారాజుకు సాక్ష్యాత్కరించి నేను ఫలానా ప్రదేశములో గుహాంతరభాగంలో యున్నాను. అని స్వామి వారు సెలవిచ్చినారు. ఆతరువాత ఆ మహారాజు 76000 సైనికులలోని గుహాంతరభాగంను తవ్వు చుండగా శ్రీ స్వామి వారికి గుణపము నాభిలోని గ్రుచ్చుకొనుట వలన ఆ నాభి నుండి ప్రస్తుతము వము వెలెవడుచున్నది. ఈ నాభి ద్రవము సేవించుట వలన అనేక మందికి సంతాన భాగ్యము కలుగుచున్నది. దీనినే నాభి చందనముగా పిలువబడుచున్నది. శ్రీ స్వామి వారికి ఆదిలక్ష్మీ చెంచులక్ష్మీ అని ఇద్దరు భార్యలు కలరు. క్షేత్ర పాలకునిగా పంచముఖి ఆంజనేయస్వామివారు కలరు. ఆ క్షేత్రమునకు క్షేత్ర శక్తిగా అష్టాదశ భుజశక్తి యున్నది. దీనినే గుట్ట దైతగా॥ పిలుచుదురు మరియు ఈ క్షేత్రమునకు అషాదశ దిశలలో గరుడ ఆంజనేయస్వామివార్లు గలరు. ఈ క్షేత్రములో సదా సక కల వ్యాధుల నివారణ కలిగించు రాణి రుద్రమదేవి చేత పేరు గావించిన " చింతామణి " నామకరణము చేసిన జలపాతము కలదు. ఈ క్షేత్రములో పశ్చిమ ముఖముగా శ్రీ వే వేణుగోపాల స్వామివారి ఆలయం కలదు. ఆలయంనకు తూర్పు భాగములో కొనేరు కలదు. ఈ క్షేత్రమునకు దక్షిణ నారసింహ క్షేత్రముగా మరియు ॥ నవ నారసింహ క్షేత్రము ములలో ప్రధాన క్షేత్రముగా పిలువబడుచున్నది.

ఈ హేమాచల నృసింహ క్షే క్షేత్రము పురాణ గాథలననుసరించి చుట్టు ప్రక్కల అరణ్యములు తగలబడటం చేత స్వామివారి ఉగ్రదృష్టిని తట్టుకొలేక అనేక ఋషుల ద్వారా రిని శాంతపరుచుటకు ఆదిలక్ష్మి చెంచులక్ష్మి అమ్మవార్లను ప్రతిష్టచేసి స్వామివారిని శాంత పరిచినారు. అప్పటినుండి ఇప్పటివరకు ఎలాంటి ఉపద్రవములు లేవు. ఇలాంటి మహిమాన్వితమైన ఆధారాలు ఎన్నియో కలవు. ఆ క్షేత్రము దర్శించుట చేత సకల దోషములు నివారణ కాగలవు. చింతామణి తీర్థము స్వీకరించుట వలన స్త్రీక దీర్ఘకాలవ్యాధులు నివారణ కాగలవు.

బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆరవ రోజు కావున దూర ప్రాంతాల నుంచి స్వామి వారి మహిమ తెలుసుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు అలాగే ఈరోజు పంచముఖ హనుమాన్ కు పంచామృతభిషేకాలు వేద పండితుల మధ్య జరుపబడ్డాయి

ఈ కార్యక్రమాన్ని చూడడానికి చాలామంది భక్తులు మల్లూరు చేరుకొని శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి తో పాటు హనుమాన్ స్వామిని దర్శించుకున్నారు

# విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్ జి.

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 02 ములుగు**99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే 1వ తేదీ నుండి మే 7వ తేదీ వరకు విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, టీజీఎన్పీడీసీఎల్ ఎస్ ఈ బిక్షపతి లతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి మాట్లాడుతూ వ్యవసాయ రైతులు, ప్రజలు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రమాదాల బారీ నుంచి రక్షణ పొందేందుకు తగు జాగ్రత్తలను తూ.చా తప్పకుండా పాటించాలని సూచించారు.

వ్యవసాయ రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం,పంపుసెట్లను,విద్యుత్ మోటర్లను,ఇనుప పైపులను, ఫుట్ వాల్ లను ఏమరపాటుగా తాకకూడదని,వాటిలో విద్యుత్ ప్రసారం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని స్వీయ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.వర్షాలు కురిసే సమయంలో విద్యుత్ స్తంభాలను,తెగిపడిన తీగలను,స్టార్టర్ డబ్బాలను ముట్టుకోకూడదని,తెగిపడిన తీగలు చెట్ల



కొమ్మలకు తాకి అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఇంటి ఆవరణలో జి ఐ వైర్ ను ఉపయోగించి తడి బట్టలను ఆరవేయడం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు.

ముందుగా ఎస్ ఈ బిక్షపతి మాట్లాడుతూ విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద అనధికారికంగా ఫ్యూజులు మార్చడం, కాలిన తీగలను సరి చేయడం అత్యంత ప్రమాదకరమని, వీధి దీపాలను సరి చేసేందుకు ఇతరులు విద్యుత్ స్తంభాలను ఎట్టి పరిస్థితిలో ఎక్కరాదని విద్యుత్ శాఖ సిబ్బంది కి వెంటనే తెలియజేయాలని అన్నారు.

ఎవరికైనా కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గర్లోని వ్యక్తులు వారిని రక్షించాలని ఆత్రుతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ఎట్టి పరిస్థితుల్లో ముట్టుకోకూడదని, విద్యుత్ ప్రవహించని వస్తువులతో కరెంట్ షాక్ కు గ్రీన్ వ్యక్తిని వేరు చేయడం సరైన మార్గమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, డి ఈ పి నాగేశ్వరరావు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, వైస్ చైర్ పర్సన్ ఆసియా షహీన్, డి.ఎస్.పి రవీందర్, డిపిఆర్ఓ రఫిక్, డి డబ్ల్యు ఓ ప్రేమలత,ఏటూరు నాగారం డి ఈ ఎన్ పురుషోత్తం, ములుగు ఏడిఈఎన్ వేణుగోపాల్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రీజెన్సీ సిరామిక్స్ అధినేత కుటుంబాన్ని పరామర్శించిన చంద్రబాబు

హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం హైదరాబాద్లో పర్యటించారు. ఉదయం 10 గంటలకు నందగిరి హిల్స్కు చేరుకున్న ఆయన, ఇటీవల మృతిచెందిన రీజెన్సీ సిరామిక్స్ అధినేత జీఎన్ నాయుడు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, ధైర్యం చెప్పారు.

# ఇటుక బట్టిని ఆకస్మిక తనిఖీ చేసిన న్యాయమూర్తి కవితా దేవి



**జహీరాబాద్ మే 2 ప్రజాబలం ప్రతినిధి :** జహీరాబాద్ మండలం అర్జున్నాయక్ తండా సమీపంలోని ఇటుక బట్టిని జహీరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. కవిత దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఇటుకబట్టిని సందర్శించారు.అక్కడ ఉన్న పిల్లలతో, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లలు ఇటుకలను లారిలో ఎక్కించడానికి సహాయ పడినామని తెలియజేయగా, తల్లిదండ్రులు మాత్రం స్కూళ్లకు సెలవులు ఉన్నందున ఇక్కడ మావద్దే ఉంటున్నారని తెలిపారు. పిల్లలను పనిలో పెట్టుకుంటే బాలకార్మిక నిరోధక చట్టం కింద కఠిన శిక్షలకు లోనవుతారని హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2K రన్








**రాజన్న సిరిసిల్ల జిల్లా,మే - 2 (ప్రజాబలం ప్రతినిధి)**డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పిలుపునిచ్చారు.డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల సందర్భంగా శనివారం రోజున నిర్వహించిన 2ఖ రన్‌లో విద్యార్థులు, క్రీడాకారులతో కలిసి పాల్గొన్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...

డ్రగ్స్,గంజాయి నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి పౌరుడూ బాధ్యతగలవారిగా వ్యవహరించి,డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చడంలో భాగస్వామ్యం కావాలన్నారు.విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి పక్కా ప్రణాళికతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు , కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతినడంతో పాటు,ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుందని చెప్పారు.అలాగే డ్రగ్స్ వినియోగం శారీరక నష్టాలకే పరిమితం కాకుండా మానసిక సమస్యలు, సామాజిక రుగ్మతలను కూడా పెంచుతుందని వివరించారు.ప్రతి విద్యార్థి , యువత యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. మత్తుపదార్థాలకు సంబందించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో నెంబర్ 8712671111 కి లేదా పోలీస్ వారికి సమాచారం అందించాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదన్నారు.

ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలు పాటించాలి.

అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో విద్యార్థులకు , వాహనదారులకు , ప్రజలకు ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమలపై విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తమ కోసం తమ కుటుంబ సంక్షేమం కోసం హెల్మెట్ ధరించాలన్నారు.కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని,మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ చేయవద్దన్నారు.మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులతో పాటుగా వాహన యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

అనంతరం ర్యాలీ కి వచ్చిన విద్యార్థులతో,క్రీడాకారులతో ప్రతిజ్ఞ.."నేను మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక భాగ్యస్వామి అవుతానని, డ్రగ్స్ వాడటం వలన కలిగే దుష్పరిమానాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి నాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మిన, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి,సి.ఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఎస్.ఐ లు శ్రీకాంత్, డిసిపిఓ కవిత, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు,క్రీడాకారులు,యువత, ప్రజలు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రియుడు ఫోన్ రీచార్జ్ చేయించలేదని మహిళ ఆత్మహత్య

హైదరాబాద్ సహజీవనం చేస్తున్న ప్రియుడు ఫోన్ రీచార్జ్ చేయలేదని ప్రియురాలు ఆత్మహత్య చేసుకుంది. కుత్బుల్లాపూర్ పరిధిలోని ప్రశాంత్ నగర్లో కిరణ్మి (26) 2015లో ప్రేమ వివాహం చేసుకుంది. భార్య భర్తల మధ్య గొడవలు జరిగి విడిపోగా, తన కొడుకుతో కొన్ని రోజులు తల్లి దగ్గరే ఉంటోంది. బ్యూటీషియన్ కోర్స్ నేర్చుకొని ఓ ప్రైవేట్ సంస్థలో పని చేస్తూ, వెంకటేష్ అనే వ్యక్తిని ప్రేమించి ఏడాదిగా అతనితో కిరణ్మయి సహజీవనం చేస్తోంది. రెండు రోజుల క్రితం తన ఫోన్ రీచార్జ్ అయిపోయిందని రీచార్జ్ చేయమని అడిగినా ప్రియుడు రీచార్జ్ చేయకపోవడంతో, అతనితో గొడవపడి ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుంది. తన కూతురు మృతిపై వెంకటేష్ మీద అనుమానం వ్యక్తం చేస్తూ కిరణ్మయి తల్లి చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జవహర్ నగర్‌లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 2:మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయిలో ప్రజా ప్రభుత్వం కార్యక్రమం మరియు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 02-మే-2026 రోజున జవహర్ నగర్ లో గల ఆర్మీ డెంటల్ కాలేజ్ ప్రాంగణంలో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, "మాదక ద్రవ్యాలకు 'నో' చెప్పండి -- ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు 'అవును' చెప్పండి!" పిలుపునిస్తూ, తెలంగాణలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం మరియు అక్రమ రవాణా అరికట్టేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్ బ్యూరో కీలక చర్యలు చేపడుతుంది రాష్ట్రంలో ముఖ్యంగా మేడ్చల్ మరియు పరిసర ప్రాంతాల్లో సింథటిక్ డ్రగ్స్ కేంద్రకాలు మారుతున్నాయని జాతీయ నార్కోటిక్ సంస్థలు గుర్తించాయి డ్రగ్స్ తయారీ రవాణా నిల్వ మరియు ముఠాలను తయారు చేసి టార్గెట్ చేస్తూ పోలీసులు ఈగల్ కోర్సు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తుంది గత ఏడాదిలో అనేక గుప్త డ్రగ్స్ ఫ్యాక్టరీలను మూసివేసి భారీగా ఎఫీడిన్ మేతఫైటమిన్ వంటి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు వీటివల

నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో మరియు తెలంగాణ పోలీసుల సంయుక్త ఆపరేషన్ లో అంతర్రాష్ట్ర గంజాయి రాకెట్లను బ్రష్టు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. డ్రగ్స్ తయారీలో ఉపయోగించే కెమికల్స్ ను అక్రమంగా ఉత్పత్తి చేస్తున్న ఫార్మా కంపెనీల పై కూడా చర్యలు తీసుకుంటూ కొన్ని యూనిట్లను మూసివేశారు రాష్ట్రవ్యాప్తంగా డి- అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి చికిత్సతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు డ్రగ్స్ యొక్క ముఖ్యంశాలు యువతలో అవగాహన పెంపు స్కూలు కాలేజీల్లో డ్రగ్స్ నిరోధక కార్యక్రమాలను అంతర్రాష్ట్ర డ్రగ్స్ రవాణా నియంత్రణ ప్రభుత్వం పోలీసులు కలిసి డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ లక్ష్యంతో ముందుకు సాగుతాయని అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్స్ సరిత ,చందన, మాట్లాడుతూ, అందరూ కలిస్తేనే సమాజాన్ని డ్రగ్స్ రహితంగా జిల్లాగా మార్చవచ్చని వారు సూచించారు. ఎవరైనా మాదకదవ్యాలకు పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయని, డ్రగ్స్ వినియోగం గురించి ఎవరికైనా తెలిస్తే 1903 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇస్తే మీరు ఇచ్చినటువంటి సమాచారం గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూయించి పిల్లల భవిష్యత్తుకు మంచి బాటలు వెయ్యాలని తెలిపారు, మహిళ శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ మోతి మాట్లాడుతూ, చిన్నతనంలోనే మాదకద్రవ్యాలకు గురికాకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు నిగా పెట్టి పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు, ప్రభుత్వం పిల్లల సంక్షేమానికి కట్టుబడి ఉందని వారు తెలియజేశారు. జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం సమాజానికి చాలా అవసరం. ఈ కార్యక్రమం ద్వారా యువత, విద్యార్థులు మరియు ప్రజల్లో మాదక ద్రవ్యాల ప్రమాదాలపై స్పష్టమైన అవగాహన కలిగించవచ్చు.మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను తెలియజేయడం, జిల్లాలోని జవహర్ ప్రాంతాన్ని డ్రగ్స్ రహిత జవహర్ గా తీర్చిదిద్దుదామని ఇది అందరి వల్ల సాధ్యమవుతుందని తెలియజేశారు. అదనపు డిసిపి నరసింహ రెడ్డి మాట్లాడుతూ, యువతను వ్యసనాల నుంచి దూరంగా ఉంచడం ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, యువత దేశానికి వెన్నుముక లాంటిదని వారు తెలియజేశారు. అదునపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ నార్కోటిక్ రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి డ్రగ్స్ రహిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళు తుందని యువతకు సూచించారు. అసిస్టెంట్ డైరెక్టర్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ లక్ష్మి నారాయణ ఎక్కడైనా మారకద్రవ్యాలు వినియోగించిన పుచ్చుకున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం హెచ్చరించారు డ్రగ్ వినియోగంలో యువత జాగ్రత్త వహించాలని డాక్టర్ నుండి ప్రిస్క్రిప్షన్ డ్రగ్స్ కానీ మాత్రలు కానీ ఇవ్వద్దని తెలియజేశారు. అలాంటి వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలియపరచారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, విద్యాశాఖ హేమలత, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎ సూపరిండెంట్ ముకుంద రెడ్డి, సిడబ్ల్యుసి మెంబర్స్ రామ్మోహన్ , నాగ జయశ్రీ, జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్, అల్వాల్ సిడిపిఓ స్వాతి, కాప్రా మండల ఎంఈఓ నరసింహ, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ తిరుమల దేవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం,ఐసిడిఎస్ సూపర్వైజర్స్, అంగన్వాడి టీచర్స్, తల్లులు పిల్లలు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, జవహర్ నగర్ యువత యువత, ఆర్మీ డెంటల్ కాలేజ్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్ సిస్టమ్‌ను ప్రారంభించిన కేంద్రం



న్యూ డిల్లి మే 2 ;భవిష్యత్‌లో ప్రకృతి విపత్తులు సంభవిస్తే ప్రభావిత ప్రాంతాల పౌరులను కేంద్ర ప్రభుత్వం క్షణాల వ్యవధిలోనే అప్రమత్తం చేయనుంది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా పూర్తి స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్ సిస్టమ్‌ను ప్రారంభించింది. ఈ మేరకు శనివారం పరీక్షించింది. అందులో భాగంగా ప్రజల ఫోన్లకు డమ్మీ ఎమర్జెన్సీ మెసేజ్?ను పంపించింది.

ఉదయం 11:46 నిమిషాలకు ఫోన్?లకు పెద్ద శబ్దం లేదా వైబ్రేషన్?తో అత్యవసర హెచ్చరిక నోటిఫికేషన్ వచ్చింది. డిస్‌ప్లేపై అలర్ట్ మెసేజ్ ప్రత్యక్షమైంది. అయితే ఇది పరీక్ష మాత్రమేనని, ఎవరూ భయపడొద్దని అధికారులు ఆ సందేశంలోనే వివరించారు. ఈ సందేశం ఇంగ్లీష్, హిందీతో పాటు ప్రాంతీయ భాషల్లో కూడా వచ్చింది. అలర్ట్? మెసేజ్? వచ్చిన వారు భయపడాల్సిన అవసరం లేదని భారతీయ టెలీ కమ్యూనికేషన్ శాఖ ఎక్స్?లో పోస్ట్? చేసింది. 'మీ ఫోన్స్?కు ఏదైనా అలర్ట్ మెసేజ్? వస్తే ఆందోళన చెందవద్దు. విపత్తుల సమయంలో కచ్చితమైన సమాచారం సకాలంలో తెలిపేలా చేయడం కోసం చేపట్టిన అత్యవసర హెచ్చరిక వ్యవస్థ. దానిని పరీక్షించడంలో భాగంగానే వచ్చింది' అని డోంట్ పానిక్ అని వీడియోను పోస్ట్? చేసింది. అయితే ఈ ఎమర్జెన్సీ అలర్ట్ గురించి ముందుగానే మెసేజ్?లు వచ్చాయి. మే 2న హెచ్చరికలు వస్తాయని, ఎవరూ భయాందోళలను చెందాల్సిన అవసరం లేదని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది.

## తాగునీరు రావడంలేదని రోడ్డెక్కిన మహిళలు

సూర్యాపేట జిల్లా కేంద్రంలో తాగు నీరు రావడంలేదని మహిళలు రోడ్డెక్కారు. ని 15, 19 వార్డుల్లో 30 రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని, వెంటనే సమస్య పరిష్కరించి తాగు నీరు అందించాలని డిమాండ్ చేసారు. అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా పట్టించుకోవడం లేదని, ఒక అధికారి దగ్గరికి వెళ్తే ఇంకో అధికారి దగ్గరికి వెళ్ళమని పంపుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com